RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com

# వుదయం

గుంటూరు 17-07-2026 శుక్రవారం | సంపుటి : 13 | సంచిక : 125 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Postal Regd. No. GTR/117/2025-27 | Follow us on









# క్రీడల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

## రాష్ట్రంలో క్రీడా విప్లవం.. త్వరలోనే అంతర్జాతీయ స్థాయికి గచ్చిబౌలి స్టేడియం

**హైదరాబాద్ , జూలై 16 (వుదయం) :** తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని పరుగులెత్తించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్యాష్ రివార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలను కూడా కల్పిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇటీవల అత్యంత విజయవంతంగా ముగిసిన 'టీజీ20 క్రికెట్ లీగ్ (సీజన్ 1)' విజేత 'హైదరాబాద్ ఈఛాంపియన్స్' జట్టు సభ్యులు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిశారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ భేటీలో విజేతలకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపి, వారికి నగదు బహుమతుల చెక్కులను అందజేశారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగానే తెలంగాణకు సరికొత్త, ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీని తీసుకురావడంతో పాటు 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని కూడా ఏర్పాటు చేశామని వివరించారు. గతంలో జాతీయ స్థాయి క్రీడలకు హైదరాబాద్ నగరం ప్రధాన వేదికగా నిలిచిందని గుర్తుచేసిన ఆయన.. గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందని ప్రకటించారు.గ్రామీణ ప్రాంతాల్లో దాగున్న అసాధారణ క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు 'టీజీ20 లీగ్' ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ లీగ్‌లో విజేతగా నిలిచిన హైదరాబాద్ ఈఛాంపియన్స్ జట్టు భవిష్యత్తులో దేశ కీర్తి ప్రతిష్ఠలను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేలా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.క్రీడాకారులకు దిశానిర్దేశం చేస్తూ.. ఏ రంగంలోనైనా రాణించాలంటే కచ్చితమైన లక్ష్యం (ఫోకస్) ఉండాలని, ఎంచుకున్న రంగంపై అపారమైన గౌరవం, ఆసక్తి ఉన్నప్పుడే అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.



**గోదావరి జలాలను సంపూర్ణంగా వినియోగంలోకి తీసుకురావడమే మా లక్ష్యం.**
**గోదావరి నదిపై నిర్మిస్తున్న చివరి ప్రాజెక్ట్ ఇదే కావడంతో దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాం.**
**ప్రాజెక్ట్ ప్రగతి, తదుపరి పనులపై త్వరలోనే ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తాం**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

# సీతారామను పూర్తి చేసి తీరుతాం

**అశ్వాపురం , జూలై 16 (వుదయం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతిష్టాత్మక సీతారామ సాగర్ ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అశ్వాపురం మండలంలో సాగుతున్న సీతారామ సాగర్ ప్రాజెక్టు పనులను గురువారం ఆయన మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

"గత కేసీఆర్ ప్రభుత్వం అత్యంత దుర్మార్గమైన ఆలోచనలతో బడ్జెట్‌ను అడ్డగోలుగా పెంచేసి, ఈ ప్రాజెక్టును రీడిజైన్ చేసింది. దీనివల్ల ప్రాజెక్టుపై భారీగా ఆర్థిక భారం పడింది. నాడు గోదావరి ప్రాజెక్టుల విషయంలో జరిగిన అక్రమాలను, నిధుల దుర్వినియోగాన్ని అటు శాసనసభలోనూ, ఇటు ప్రజల్లోనూ మేము గట్టిగా ఎండగట్టాం."

"ఇప్పటివరకు ఎంతవరకు పనులు పూర్తయ్యాయో వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే ఈ పర్యటన చేపట్టాం. ఎంత ఖర్చయినా సరే, ఈ ప్రాజెక్టును నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి తీరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దృఢ సంకల్పంతో ఉన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజాధనం ఒక్క పైసా కూడా వృథా కాకుండా, పారదర్శకంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తాం." అని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా రూ. 1,570 కోట్లతో ఆధునీకరించిన 75 రైల్వే స్టేషన్లను (జలంధర్ కాంట్ సహా) ప్రధాని ఏకకాలంలో ప్రారంభించనున్నారు. స్థానిక సంస్కృతి, వారసత్వం ఉట్టిపడేలా ఇవి తీర్చిదిద్దబడ్డాయి.నంగల్ డ్యామ్‌తల్వారాముకేరియన్ ప్రాజెక్టులో భాగంగా రూ. 830 కోట్లతో నిర్మించిన దౌలత్‌పూర్ చౌక్‌కర్తోలి కొత్త రైల్వే లైనును పీఎం ప్రారంభించనున్నారు. దీని ద్వారా ఆనంద్‌పూర్ సాహిబ్, మా చింతపూర్ణి ఆలయాలకు వెళ్లే భక్తులకు రవాణా సులువవుతుంది. అలాగే కర్తోలిఅంబాలా, అమృత్‌సర్‌వారణాసి నూతన రైళ్లను ఆయన జెండా ఊపి ప్రారంభించనున్నారు. వీటితో పాటు రూ. 3,070 కోట్ల జాతీయ రహదారుల ప్రాజెక్టులు, ఢిల్లీ అమృత్ కత్రా ఎక్స్‌ప్రెస్‌వే ప్యాకేజీ 6 మరియు సదరన్ లూధియానా బైపాస్‌లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి.



# దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ రైలు ప్రారంభం!

- రూ. 24,870 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- 'హైడ్రోజన్ రైలు'ను ప్రారంభించనున్న పీఎం మోదీ
- రవాణా, వైద్య రంగాల రూపురేఖల మార్పు!

**చండీగఢ్ , జూలై 16 (వుదయం) :** పర్యావరణ పరిరక్షణ, సుస్థిర రవాణా దిశగా భారత రైల్వే రంగాన సరికొత్త అధ్యాయం లిఖించబడుతోంది. స్వదేశీ సాంకేతికతతో, పూర్తి మేడ్ ఇన్ ఇండియాగా రూపొందించిన దేశపు తొలి హైడ్రోజన్ ఇంధన ఆధారిత రైలును జింద్ రైల్వే స్టేషన్‌లో ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఇది జింద్ సోనిపట్ మధ్య నడవనుంది. ఈ రైలు పూర్తిగా పర్యావరణహితమైనది, దీని ద్వారా కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. తద్వారా కార్బన్ ఉద్గారాలు శూన్యంగా మారి, డీజిల్ వినియోగం మరియు శబ్ద కాలుష్యం గణనీయంగా తగ్గుతుంది. ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు అవసరం లేకుండా, 10 కోచ్‌లు మరియు 3,200 HP సామర్థ్యంతో నడిచే ఈ రైలు ద్వారా ప్రపంచంలోనే హైడ్రోజన్ రైళ్లు కలిగిన కొద్దిపాటి దేశాల సరసన భారత్ నిలిచింది. జింద్‌లోని ఏకలవ్య స్టేడియం వేదికగా సుమారు రూ. 14,700 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు.

**ఢిల్లీ-అమృత్‌సర్-కత్రా ఎక్స్‌ప్రెస్‌వే అంకితం**

రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చేలా హర్యానాలో రూ. 12,470 కోట్ల జాతీయ రహదారుల ప్రాజెక్టులను పీఎం జాతికి అంకితం చేయనున్నారు. ఇందులో భాగంగా ఢిల్లీఅమృత్‌సర్‌కత్రా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలోని ప్యాకేజీ 1 నుండి 5 వరకు (157.92 కి.మీ) ప్రారంభం కానుంది. దీనివల్ల ఢిల్లీకత్రా ప్రయాణ సమయం 14 గంటల నుండి కేవలం 6 గంటలకు, ఢిల్లీఅమృత్‌సర్ ప్రయాణం 4 గంటలకు తగ్గిపోనుంది. వైష్ణోదేవి భక్తులకు, పారిశ్రామిక రంగానికి ఇది ఎంతో ప్రయోజనకరం. రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తూ భివానీలోని పండిట్ నేకి రామ్ శర్మ ప్రభుత్వ వైద్య కళాశాల, నార్నాల్‌లోని మహర్షి చ్యవన్ వైద్య కళాశాల మరియు రావు తులా రామ్ ఆసుపత్రిలను ప్రధాని ప్రారంభించనున్నారు. దీనివల్ల స్థానికంగానే ఎంబీబీఎస్ సీట్లు పెరగడంతో పాటు అత్యాధునిక వైద్యం ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. అలాగే కురుక్షేత్రలో సిక్కు గురువుల త్యాగాలను, చరిత్రను ప్రతిబింబించేలా అత్యాధునిక సాంకేతికతతో కూడిన 'సిక్కు మ్యూజియం'కు శంకుస్థాపన చేయనున్నారు. చండీగఢ్ పర్యటనలో భాగంగా పీఎం మోదీ రూ. 4,700 కోట్ల పైచిలుకు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ప్రముఖ వైద్య సంస్థ PGIMERలో హైరిస్క్ గర్భధారణలు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువుల కోసం 300 పడకల 'అడ్వాన్స్‌డ్ మదర్ అండ్ చైల్డ్ సెంటర్'ను మరియు నాడీ సంబంధిత వ్యాధుల సమగ్ర చికిత్స కోసం 'అడ్వాన్స్‌డ్ న్యూరోసైన్సెస్ సెంటర్'ను ఆయన ప్రారంభించనున్నారు. దీంతోపాటు పీఎంఅభియాన్ (PMABHIM) కింద 150 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌కు శంకుస్థాపన చేయనున్నారు.

విద్య, రహదారి మౌలిక వసతుల పెంపు పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్ శంకుస్థాపనతో పాటు బాయ్స్ హాస్టల్, సెక్టార్ 46 ప్రభుత్వ కళాశాల హాస్టల్ బ్లాకులను ప్రారంభించనున్నారు. రవాణా పరంగా మొహాలీలోని ఐటీ సిటీ నుండి కురాలీ వరకు 6 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవేను ప్రారంభించనున్నారు, ఇది పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల మధ్య అనుసంధానతను పెంచుతుంది.




# హర్మూజ్ జలసంధిలో

## భారతీయ నావికుల భద్రతపై ఆందోళన

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్ర స్థాయికి చేరడం, హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తోన్న వాణిజ్య నౌకలపై వరుస దాడులు జరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. ఈ దాడుల్లో భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకల్లో భారతీయ సిబ్బందిని నియమించుకోవద్దని నౌకల యజమానులకు (షిప్ ఓనర్లకు) స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మారిటైమ్ అడ్మినిస్ట్రేషన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా శనివారం ఒక అత్యవసర మార్గదర్శకాలను (అడ్వైజరీ) విడుదల చేసింది. గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న అస్థిర భద్రతా పరిస్థితుల దృష్ట్యా, తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది.

# జగన్నాథుని రథయాత్రలో తొక్కిసలాట



**ఇద్దరు భక్తులు మృతి**
**వంద మందికి పైగా ఆస్పత్రి పాలు**

**గోపాల్‌పూర్ :** ఒడిశాలోని జగత్ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరీలో సాగుతున్న జగన్నాథ రథయాత్ర లో ఘోర అపశ్రుతి చోటుచేసుకుంది. రథాల లాగే వేడుకను వీక్షించేందుకు దేశ విదేశాల నుంచి అశేష జనవాహిని పోటెత్తడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోగా.. 100 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. జగన్నాథుడి రథం కదులుతున్న వేళ భక్తులు ఒక్కసారిగా ముందుకు దూసుకురావడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఊపిరాడక, కిందపడిపోయిన వారిపై నుంచి జనం వెళ్లడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఒకరిని కటక్ ప్రాంతానికి చెందిన అనిల్ దాస్‌గా పోలీసులు గుర్తించారు. మరో మృతుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.గాయపడిన 100 మందికి పైగా భక్తులను అత్యవసర సేవల సిబ్బంది, తోటి భక్తులు కలిసి సమీపంలోని వివిధ ఆస్పత్రులకు తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఘటన జరిగిన వెంటనే అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం, ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రథయాత్ర సాఫీగా సాగేలా అదనపు బలగాలను రంగంలోకి దించి భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనతో పూరీ క్షేత్రంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి.



వుదయం





## పైడిగుమ్మల్ బీజేపీ అధ్యక్షుడు యు. శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**కోహీర్, జులై 16 (వుదయం ప్రతినిధి ):**

కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామ స్థానిక సర్పంచ్ కొత్తూర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పైడిగుమ్మల్ బి జె పి అధ్యక్షులు యు. శ్రీనివాస్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.
పైడిగుమ్మల్ స్థానిక బీజేపీ అధ్యక్షుడు యు. శ్రీనివాస్ జన్మదిన వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పైడిగుమ్మల్ గ్రామ సర్పంచ్ కొత్తూర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బీజేపీ యువనాయకుడు కె. వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు డీజే శ్రీనివాస్, కొత్తూర్ మోహన్, మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు చిమల ప్రశాంత్, చెంగోలి. రమేష్, మహేష్ పటేల్, కుడుగుంట చంద్రారెడ్డి, హారే మధు, యు. నాగేశ్, ఎం. మల్లేశ్, మహేష్ యాదవ్, రమేష్ యాదవ్, సంతు పటేల్ తదితరులు పాల్గొని శ్రీనివాస్ కి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.
అనంతరం అందరి సమక్షంలో ఆయన చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొత్తూర్ శ్రీకాంత్ మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ.. యు. శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ముందుకెళ్లి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

## హీటర్ వేడి.. బతుకు బూడిద!

- **విద్యుదాఘాతానికి 26 ఏళ్ల వివాహిత మంజుల భాయి బలి**
- **బాత్రూంలోనే కుప్పకూలిన వైనం.. ఆసుపత్రికి తరలించేలోపే అనంతలోకాలకు..**
- **కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు.. మానవపాడులో విషాదఛాయలు**

**మానవపాడు జులై 16 (వుదయం కరస్పాండెంట్)**



కాలం ఎంత కఠినమైనదో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. నిన్నటివరకు ఇంట్లో కలకలలాడిన ఆ నవ్వులు..ఒక్క క్షణంలో మూగబోయాయి. వాటర్ హీటర్‌లో ఏర్పడిన కరెంట్ లీకేజీ ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో బుధవారం రాత్రి ఓ వివాహిత విద్యుత్ షాక్‌తో మృతి చెందడం స్థానికంగా పెను విషాదాన్ని నింపింది.పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మంజుల భాయి (26) బుధవారం రాత్రి 7 గంటల సమయంలో స్నానం చేయడానికి బాత్రూంలోకి వెళ్లింది. కాగా, బకెట్‌లో నీటిని వేడి చేసేందుకు ఉంచిన వాటర్ హీటర్ రాడ్ నుంచి ఒక్కసారిగా విద్యుత్ లీకైంది. ఈ ప్రమాదాన్ని ఊహించని మంజుల భాయి.. బకెట్‌లోని నీటిని తాకగానే తీవ్రమైన కరెంట్ షాక్‌కు గురైంది. విద్యుత్ ధాటికి విలవిలలాడుతూ అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఎంతసేపటికీ ఆమె బయటకు రాకపోవడంతో ఆందోళన చెందిన భర్త, కుటుంబ సభ్యులు బాత్రూం తలుపులు తెరిచి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉంది. హుటాహుటిన ఆమెను మానవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్‌లో కర్నూలు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూసింది. 26 ఏళ్లకే నూరేళ్లు నిండటంతో కుటుంబ సభ్యుల ఆక్రందనలు అరణ్యరోదనగా మారాయి



## పి ఎం శ్రీ స్కూల్లో విద్యార్థులకు కూచిపూడి నృత్య మోటివేషన్

- **ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం.....**

**వుదయం న్యూస్, శివ్వంపేట జులై 16:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో పీఎం శ్రీ స్కూల్లో విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం లో భాగంగా నేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా. ఇందులో కూచిపూడి నృత్య కళాకారుని కుమారి లక్ష్మీ రఘునాథన్ అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన ఇవ్వడమే కాకుండా విద్యార్థులతో ఇంట్రక్షన్ కూడా నిర్వహించారు. విద్యార్థులందరికీ నాట్య విధానాలు తెలుపుతూ పిల్లలందరికీ కొన్ని నాట్య ముద్రలు కూడా తెలిపారు. అందులో పాఠశాలల విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు పాల్గొన్నారు.



## జగన్నాథుని రథయాత్రలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్

**(వుదయం,హైదరాబాద్):**

నేడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని షేక్‌పేట్ ప్రాంతంలో అత్యంత వైభవంగా నిర్వహించిన గారు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రథయాత్ర నిర్వాహకులు భరత్ గౌడ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారు మాట్లాడుతూ, మహాప్రభు జగన్నాథుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ప్రార్థించారు.రథయాత్రలో చిన్నారుల కోలాటాలు, భక్తి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను అలరించాయి. మహిళలు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొని జగన్నాథుని నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాబార్డ్ కీలక పాత్ర పోషిస్తూ దేశ అభివృద్ధికి అండగా నిలుస్తోంది

- **జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక**

**నారాయణపేట టౌన్, జూలై 16(వుదయం ప్రతినిధి):**



గ్రామీణాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి సమగ్ర సామాజికఆర్థిక అభివృద్ధిలో నాబార్డ్ ఎల్లప్పుడూ కీలక పాత్ర పోషిస్తూ దేశ అభివృద్ధికి అండగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రీఫైనాన్సింగ్, రైతులకు ఆర్థిక సహాయం, మహిళా సంఘాలకు ఫైనాన్షియల్ సపోర్ట్, నేచురల్ ఫార్మింగ్ ప్రోత్సాహం వంటి అనేక రంగాల్లో నాబార్డ్ ఎంతో విశేషమైన సేవలు అందిస్తోందన్నారు. నా బార్డ్ డే సందర్భంగా గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో కూడా నాబార్డ్ ఇటీవల తన కార్యకలాపాలను మరింత విస్తరించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మనలాంటి గ్రామీణ జిల్లా అభివృద్ధికి నాబార్డ్ వంటి సంస్థలు చేరువ కావడం ఎంతో అవసరం అని తెలిపారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు నాబార్డ్ అందిస్తున్న అభివృద్ధి అవకాశాలు, పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధిని మరింత మెరుగుపరచుకోవాలని ఆమె సూచించారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్థలు ఉన్నప్పటికీ, గత 45 సంవత్సరాలుగా గ్రామీణ ప్రజలకు నమ్మకమైన భాగస్వామిగా నాబార్డ్ సేవలందిస్తోందన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఏ సమావేశం జరిగినా, జిల్లా కలెక్టర్ పిలుపు వచ్చిన వెంటనే స్పందిస్తూ, మేము సిద్ధంగా ఉన్నాం అవసరమైతే డీపీఆర్‌లు తయారు చేస్తాం మా వద్ద నిధులు ఉన్నాయి జిల్లాకు అవసరమైన సహకారం అందిస్తాం అనే సానుకూల దృక్పథంతో నాబార్డ్ అధికారులు ఎప్పుడూ ముందుంటున్నారని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సహకారం మరింత బలపడాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యంగా మన జిల్లా మహిళలకు నాబార్డ్ సంస్థలు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, మనం కూడా ముందుకు రావాలని, మనం ఏం చేయగలం? మన గ్రామాల్లో ఏ అవకాశాలు ఉన్నాయి? ఏ వ్యాపారాలు ప్రారంభించవచ్చు? అనే విషయాల్లో ధైర్యంగా ముందుకు రావాలని మహిళా సంఘాల సభ్యులకు ఆమె సూచించారు. సంఘాలతో నిరంతరం అనుసంధానంగా ఉండాలని, రుణం తీసుకోవడమే కాకుండా ఆ రుణాన్ని సరైన విధంగా ఉపయోగించి మరింత ఆదాయం వచ్చేలా వ్యాపారాన్ని విస్తరించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, ఇతర అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. నా బార్డ్ అందించబోయే ప్రెజెంటేషన్‌లో కూడా ఈ అంశాల గురించి వివరంగా తెలియజేస్తారనీ, అందరూ శ్రద్ధగా విని, ఎలాంటి సహాయం అవసరమైనా నాబార్డ్ సంస్థ ద్వారా, అలాగే సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా తాము ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలి అనే లక్ష్యంతో పనిచేస్తోందనీ, అలాగే నారాయణపేటను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని, ఆ మహత్తర లక్ష్య సాధనలో నాబార్డ్ తన సహకారం, మార్గదర్శకత్వాన్ని మరింతగా అందించాలని, ఆ లక్ష్య సాధనలో మనమందరం భాగస్వాములు కావాలని రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో, చురుకుదనంతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం స్వయం సహాయక సంఘాల బలోపేతం మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధి విజయ గాథల గురించి ట్రైనీ శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్డీవో వెంకట్ రాములు, నాబార్డు డీ డీ మహేందర్ బాబు, ఎల్ డి ఎం విజయ్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సాయిబాబా, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కార్యదర్శి పద్మమ్మ, కోశాధికారి అంజమ్మ, మున్సిపల్ కమిషనర్ శంకర్, డీ పీ ఎం లు, ఏ పీ ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

**నారాయణపేట టౌన్, జూలై 16(వుదయం ప్రతినిధి):**

నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన టాపర్లకు, ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకొని టీటీసీ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ హక్ హాజరుకాగా కళాశాల ప్రిన్సిపాల్ జిల్లా అధికారి హెచ్ .సుదర్శన్ రావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.విద్యార్థులకు ప్రోత్సాహం బహుమతుల ప్రదానంకార్యక్రమంలో భాగంగా డాక్టర్ రవీందర్ లకావత్ విద్యార్థులకు మెమెంటోలు, ప్రత్యేక బహుమతులను అందజేసి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో స్థిరపడాలనే ఉద్దేశంతో ఈ ప్రోత్సాహక బహుమతులను అందించడం జరిగిందని వారు తెలిపారు.సన్మానం పొందిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకుని తోటి విద్యార్థులు కూడా రాబోయే ఇంటర్మీడియట్ పరీక్షల్లో పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకుంటే వారి భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని వక్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు హాజరు అయ్యారు.



## తాండూరులో కృష్ణవేణి కాన్సెప్ట్ ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు

- **తల్లిదండ్రులకు ఇంగ్లీష్ రాకపోతే సీటు ఇవ్వరా?**
- **మా పాఠశాలలో సీటు కావాలంటే మేం పెట్టే పరీక్షల్లో పాస్ కావాల్సిందే... అంతేకాదు, విద్యార్థి తల్లిదండ్రులు కూడా కచ్చితంగా ఇంగ్లీష్ మీడియం చదివి ఉండాలి!" అంటూ తాండూరులోని ప్రముఖ 'కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్' ప్రిన్సిపల్ సి. ప్రశాంత్ కుమార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు స్థానికంగా తీవ్ర దుమారం**

**తాండూరు జులై ,16 వుదయం ప్రతినిధి :**

విద్యా హక్కు చట్టాన్ని, ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఈ పాఠశాల యజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారం రోజులుగా తిప్పించుకుని... చివరికి ఇదేం సమాధానం?
బాధిత తల్లిదండ్రుల కథనం ప్రకారం... తమ పిల్లలను కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో చేర్పించేందుకు వారు వారం రోజులుగా స్కూల్ చుట్టూ తిరుగుతున్నారు. అడ్మిషన్ల పేరుతో రోజులు గడుపుతూ వచ్చిన యాజమాన్యం, చివరకు తల్లిదండ్రుల విద్యార్హతలను ప్రశ్నించింది. తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోలేదనే నెపంతో సీటు ఇవ్వడానికి నిరాకరించింది. సామాన్యులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన విద్యాసంస్థే ఇలా వివక్ష చూపడంపై తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."ప్రభుత్వ నిబంధనలు మాకు వర్తించవు అన్నట్లుగా కృష్ణవేణి స్కూల్ యాజమాన్యం వ్యవహరిస్తోంది. పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు ఇంగ్లీష్ చదవకపోతే వారి పిల్లలకు మంచి స్కూళ్లలో చదివే హక్కు లేదా?"
**— ఆవేదన చెందుతున్న స్థానిక తల్లిదండ్రులు**

**నిబంధనలను తుంగలో తొక్కిన యాజమాన్యం!**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ల ప్రక్రియలో విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టులు పెట్టడం గానీ, తల్లిదండ్రుల చదువును ప్రాతిపదికగా తీసుకోవడం గానీ చట్టవిరుద్ధం. కానీ, తాండూరు కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమార్ మాత్రం ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ సొంత రూల్స్ అమలు చేస్తున్నారు.




**విద్యాశాఖ అధికారులు స్పందించాలి**

ఈ ఘటనపై తాండూరు పట్టణ ప్రజలు, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయాలని, తల్లిదండ్రులను వేధింపులకు గురిచేసి, వివక్ష చూపిన కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం మరియు ప్రిన్సిపల్‌పై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తాండూరులో ఇలాంటి ధోరణి కొనసాగితే సామాన్య వర్గాల పిల్లలు నాణ్యమైన విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాండూరు మండల విద్యాశాఖ అధికారిణి ఇందుప్రియ వివరణతీవ్రంగా స్పందించారు. "మొదటి తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించే హక్కు ఏ ప్రైవేటు పాఠశాలకూ లేదు" అని ఆమె స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి చిన్న పిల్లలపై ఒత్తిడి తెచ్చే విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చట్టం అమలు విఫలమైన ప్రభుత్వం

- **న్యాయవాది రఘువీర్ యాదవ్**

**నారాయణపేట, జూలై 16 (వుదయం ప్రతినిధి):**

న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకువచ్చి అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు.దానికి తాజా ఉదాహరణ ఉండేకొడ్ నీరజ్ పై దాడికి జరగడమే నని అన్నారు.నిరసనగా రెండో రోజులు నారాయణపేట జిల్లా కోర్టులో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించిన నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే అన్నారు.ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే నిధులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, ఈ విషయంలో బాధితునికి సహకరించక నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులుసంబంధిత ఎస్సై సీఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



## ఆఫీసా? అరాచక నిలయమా?

- **ధరూర్ తహసీల్దార్ ఆఫీసులో బలిపీఠంపై జనం ప్రాథమిక హక్కులు!**
- **దాహంతో అల్లాడుతున్నా గుక్కెడు నీళ్లివ్వని 'కటిక' యంత్రాంగం!**
- **మరుగుదొడ్లకు తాళాలు.. మహిళల ఆత్మగౌరవాన్ని నడిరోడ్డుపై పడేస్తారా?**
- **ఏసీ గదుల్లో అధికారులు.. ఎండలో అర్జీదారుల అరణ్య రోదన!**
- **సామాన్యుడిపై ఇంత కక్షా? గద్వాల కలెక్టర్ .. గారూ ఈ దారుణం మీకు కనిపించడం లేదా?**

**ధరూర్, జూలై 16 (వుదయం బ్యూరో):**

అధికార గర్వం నెరపడంలో ఉన్న శ్రద్ధ.. సామాన్య ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడంలో ఏకోశానా లేదని నిరూపిస్తోంది ధరూర్ తహసీల్దార్ కార్యాలయం! ఇక్కడ రెవెన్యూ రాజ్యం నడుస్తోందో..లేక నిరంకుశత్వం రాజ్యమేలుతోందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. తమ భూముల సమస్యలు, ధరణి తగాదాల పరిష్కారం కోసం మైళ్ల దూరం నుంచి నమ్ముకుని వచ్చే సామాన్యులకు ఈ కార్యాలయం ఒక నరకకూపాన్ని తలపిస్తోంది. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలకు కనీస మర్యాద దేవుడెరుగు.. కనీసం మనుషులుగానైనా చూసే సంస్కారం ఇక్కడి అధికారులకు కరువైంది.

**నీటి చుక్క లేదు.. నాలుకలు ఎండుతున్నా కనికరించరు!**

గాలిలో తేమ ఆవిరైపోయే ఎండ తీవ్రతకు జనం విలవిల్లాడుతుంటే, ఈ కార్యాల యంలో మాత్రం పాడుబడ్డ నీళ్ల కుండ వెక్కిరిస్తోంది. దాహంతో గొంతు ఎండిపోయి అల్లాడే అర్జీదారులు ఆ కుండ వైపు ఆశగా వెళ్తే.. అక్కడ ఖాళీ కుండ మాత్రమే దర్శనమిస్తోంది. నిత్యం వందలాది మంది వచ్చే చోట గుక్కెడు మంచి నీళ్లు కూడా పెట్టలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ఆఫీస్ ఉందంటే.. ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. తమ సొంత గదుల్లో ఏసీలు, మినరల్ వాటర్ బాటిళ్లు సిద్ధంగా ఉంచుకునే సాహెబులకు.. బయట ఎండలో నిలుచున్న పేదవాడి గొంతు తడపాలని ఎందుకు అనిపించడం లేదు?

**తాళాల వెనుక రాక్షసానందం..**



**మహిళల పట్ల ఇదేనా మీ గౌరవం?**

అన్నింటికంటే దారుణమైన అంశం.. మహిళల పట్ల చూపుతున్న అమానుష వైఖరి! కార్యాలయంలో ఉన్న మరుగుదొడ్లకు భారీ తాళాలు వేసి బంధించారు. వివిధ గ్రామాల నుంచి గంటల తరబడి పడిగాపులు కాసే మహిళలు, వృద్ధులు అత్యవసరమైతే ఎక్కడికి పోవాలి? లోపల ఉన్న ఏ ఒక్క అధికారిని అడిగినా.. తాళం తీసేందుకు చేతులు రావు సరికదా, కనీస సమాధానం కూడా చెప్పరు. నిస్సహాయ స్థితిలో మహిళలు నడిరోడ్డుపై, పొదల చాటున ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టాల్సి వస్తోంది. 'స్వచ్ఛ భారత్' అంటూ వేదికలపై లెక్చర్లు దంచే ఈ అధికారులకు.. కార్యాల యం ముందే మహిళలు పడుతున్న నరకయాతన కనిపించడం లేదా? ఇది మహిళా లోకాన్ని ఘోరంగా అవమానిం చడమే!

**గద్వాల కలెక్టర్ గారూ.. తక్షణమే స్పందించండి!**

ఈ దారుణాలపై స్థానిక తహసీల్దార్‌కు అసలు బాధ్యత ఉందా? లేదా? అని మండల ప్రజలు ముక్తకంఠంతో ప్రశ్నిస్తున్నారు. కార్యాలయాన్ని కేవలం ఒక వసూళ్ల అడ్డాగా మార్చారే తప్ప, ప్రజల అవసరాలు వీరికి పట్టడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి, ధరూర్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు.. వెంటనే మరుగుదొడ్ల తాళాలు పగలగొట్టించి, నిరంతర నీటి సౌకర్యం కల్పించాలి. లేనిపక్షంలో కార్యాలయాన్ని ముట్టడించి ప్రజాగ్రహం రుచి చూపిస్తామని జనం హెచ్చరిస్తున్నారు!



## సాయిబాబాకు గురువారం పూజ మహా ప్రీతి

- **శ్రీ గురు పీఠం ప్రధాన అర్చకులు.......**

**వుదయం న్యూస్, శివ్వంపేట జులై 16:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గురు పీఠంలో నేడు గురువారం కావడంతో శిరిడి సాయిబాబాకు శ్రీ గురు పీఠం ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం. భక్తులతో ఆయన సాయిబాబా గురించి ఇలా వివరించారు.సాయిబాబాను ప్రతిరోజూ పూజించగలిగినప్పటికీ, ఆయనను పూజించడానికి గురువారం అత్యంత పవిత్రమైన రోజుగా పరిగణించబడుతుంది. దీని వెనుక ఉన్న మతపరమైన నమ్మకం ఏమిటంటే, గురువారం దేవతల గురువైన బృహస్పతితో ముడిపడి ఉంది. గురువారం జ్ఞానం, శ్రేయస్సు, సానుకూల శక్తితో ముడిపడి ఉంటుంది.సాయిబాబా ప్రజలకు ప్రేమ, కరుణ సేవ సందేశాన్ని వ్యాప్తి చేసినందున, ఆయనను ఆధ్యాత్మిక గురువుగా కూడా పరిగణిస్తారు. అందువల్ల, గురువారం ఆయనను పూజించడం ఉత్తమమైన రోజుగా భావిస్తారు అని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం గౌరవ సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్. గొల్ల ఆంజనేయులు యాదవ్. సత్యనారాయణ గౌడ్. ధనావత్ కిషన్. మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## న్యూ స్ట్రీట్ లైట్ ఏర్పాటు

- **గ్రామ సర్పంచ్ పుష్ప నర్సింలు.....**

**వుదయం, న్యూస్ శివ్వంపేట జులై 16:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని పోతుల బొగుడ గ్రామపంచాయతీలో నేడు గ్రామ సర్పంచ్ పుష్ప నర్సింలు ఆధ్వర్యంలో కొత్తగా స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుష్ప నర్సింలు మాట్లాడుతూ పోతుల బొగుడ గ్రామ ప్రజలు నాపై నమ్మకం ఉంచి నన్ను సర్పంచిగా ఎన్నుకోవడం జరిగిందని. గ్రామ ప్రజలే నా కుటుంబ సభ్యులుగా గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల సహకరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గృహాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితం. ఇందిరమ్మ ఇండ్లు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందని. వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంద ప్రవీణ్. పాలకవర్గం. కుమ్మరి నర్సింలు. సిహెచ్ బిక్షపతి. శరభయ్య. మైసయ్య. నాగమయ్య. గ్రామస్తులు బాలకృష్ణ. రమేష్. అశోక్. తిరుపతి. యాదగిరి. నర్సింలు. శేఖర్. తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఉద్యోగులకు పిఆర్సి వెంటనే అమలు చేయాలి

**మరికల్ జూలై 16 ( వుదయం ప్రతినిధి):**

మరికల్ మండల కేంద్రం లోని గురువారం తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సాయిబాబా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంటనే విద్యుత్ ఉద్యోగులకు పిఆర్సి వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎలక్ట్రిసిటీ ప్రభుత్వ ఉద్యోగులు ప్రమాద పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్నారని సిబ్బంది వేతన పెన్షన్ సర్దుబాటు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు మరియు రాత్రి అనకా పగులు అనక ఉద్యోగులు కష్టపడతాడని మరియు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పిఆర్సి వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు లేదంటే ఉద్యమాలు చేస్తామని అయినా చూయించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఉచిత మెగా వైద్య శిబిరం

**మెదక్ జిల్లా, వుదయం:**

నిజాంపేట మండల కేంద్రంలో గురువారం మెడిప్లస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా షుగర్, బీపీ, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాలు అందించారు. ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి మందులు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నసీరుద్దీన్,వై.వెంకటేశం, బి .శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యుడు బండారి ఎల్లం, గ్రామస్తులు బి.తిరుమలగౌడ్, పంపరి శివకుమార్, మెడిప్లస్ రాజ్ కుమార్,పాల్గొన్నారు.



## బిఎల్ ఓను సన్మానించిన తాహ సిల్దార్ శ్రీనివాస్

**మెదక్ జిల్లా, వుదయం:**

నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో S.I.R. ప్రక్రియ మొదటగా పూర్తిచేసిన BLO అంతం జ్యోతి ని తాహసిల్దార్ శ్రీనివాస్ సన్మానం చేసి బహుమతి అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతూరి భానుప్రకాష్, ఉప సర్పంచ్ మ్యాదరి కుమార్, సెక్రటరీ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు నర్సింలు, GPO లు పాల్గొన్నారు

# మహిళా సాధికారతకు "స్త్రీ మేళ" వేదిక



**- స్వయంఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి – మాజీ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్**

**ముషీరాబాద్, జూలై 16(వుదయం)**

మహిళలు స్వయంఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు విద్య, వ్యాపారం, ఉద్యోగం, నాయకత్వం వంటి అన్ని రంగాల్లో అగ్రస్థానాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ఎ. పావని వినయ్ కుమార్ పిలుపునిచ్చారు.గాంధీనగర్ డివిజన్‌లోని బాలాజీ ఇంద్రప్రస్థ అపార్ట్మెంట్ మహిళల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన "స్త్రీ మేళ" షాపింగ్ ఎగ్జిబిషన్ను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ. వినయ్ కుమార్‌తో కలిసి దీప ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్ స్టాళ్లను సందర్శించారు.ఈ సందర్భంగా ఎ. పావని వినయ్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు తమ ప్రతిభ, నైపుణ్యాలతో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ కుటుంబ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నారని అన్నారు. ఇలాంటి "స్త్రీ మేళ" వంటి కార్యక్రమాలు మహిళల్లో వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటూ సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నిర్వాహకులు సరిత, పద్మ, సెల్వి, పావని, శకుంతతో పాటు అపార్ట్మెంట్ మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణకు సర్వేష్ బోనాల శుభాకాంక్షలు!

**గండిపేట్, జూలై 16 (వుదయం)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు ప్రారంభం కావడం పట్ల తెలంగాణ రక్షణ సేన పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకుడు నీరుడు సర్వేష్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల విశ్వాసానికి, భక్తి సంప్రదాయాలకు ప్రతిబింబమైన ఈ మహోత్సవాలు ప్రతి ఇంటికి ఆధ్యాత్మిక ఆనందాన్ని తీసుకువస్తాయని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తి శ్రద్ధలతో ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలసిన జగదాంబికా అమ్మవారికి సమర్పించే తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కావడం తెలంగాణ సంస్కృతికి చిరస్మరణీయ ఘట్టమని నీరుడు సర్వేష్ ముదిరాజ్ అన్నారు.లంబాడీ నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, ఘటాల ఊరేగింపులు, సాంప్రదాయ కళారూపాలు ఈ పండుగకు మరింత వైభవాన్ని తీసుకువస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పే మహోత్సవంగా బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపు పొందిందని ఆయన వివరించారు.జగదాంబికా అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో జీవించాలని నీరుడు సర్వేష్ ముదిరాజ్



ఆకాంక్షించారు.రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభించాలని, ప్రతి కుటుంబం ఆనందం, శాంతి, సౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రార్థించారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ యువత తెలంగాణ గొప్ప వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఆషాఢ మాస బోనాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ నీరుడు సర్వేష్ ముదిరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జగదాంబికా అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఇంటిపై నిలిచి, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు.భక్తి, ఐక్యత, సంస్కృతి కలిసిన బోనాల పండుగ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాలని కోరుతూ, "జై బోనమెత్తిన భాగ్యనగరం! జై తెలంగాణ!" అని పిలుపునిచ్చారు.

## బచ్చురాజుపల్లి ఎస్సీల నిరీక్షణ ఫలించింది



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలో బచ్చురాజుపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు గ్రామ సర్పంచ్ చిమ్మనమైన శైలజ శ్రీనివాస్, ల ఆధ్వర్యంలో గురు వారం స్లాబ్ వేయడం జరిగింది, ఈ సందర్భంగా సర్పంచ్ శైలజ శ్రీనివాస్ మాట్లాడుతూ మా మీద నమ్మకంతో అడగగానే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది దానికి స్లాబ్ వేయడం జరిగిందన్నారు అనంతరం ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి గ్రామ ప్రజల అందరి తరపున ఎంపీ రఘునందన్ రావు కి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్,నిజాంపేట సర్పంచ్ నరేందర్, ఉప సర్పంచ్ బాబు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం ప్రశాంత్ గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం

**-ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**
**-మంత్రిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**హైదరాబాద్ వుదయం ప్రతినిధి జూలై 16:**

రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంత్రి శ్రీధర్ బాబు ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి "టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీ" ని అందజేసింది.ఈ సందర్భంగా ఫెడరేషన్



రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సంక్షేమ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని, ముఖ్యమంత్రితో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కుంచెం శ్రీనివాస్, వి. రవికుమార్, పర్కాల సమ్మయ్య గౌడ్, చొల్లేటి బ్రహ్మచారి, ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్, ఎస్ఆర్ డిఎస్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

**- క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**సిద్దిపేట అర్బన్, జూలై 16 (వుదయం బ్యూరో)**

నిరంతరం క్షేత్రస్థాయిలో తిరుగుతూ పని ఒత్తిడికి గురయ్యే గ్రామీణాభివృద్ధి శాఖ (సెర్ప్), ఎస్ఆర్ డిఎస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులోని జిల్లా మహిళా సమాఖ్య భవనంలో గురువారం సెర్ప్, ఎస్ఆర్ డిఎస్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 'ఎరిక్సన్ ఇన్సూరెన్స్ టిపిఏ ప్రైవేట్ లిమిటెడ్' సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సిబ్బంది వరి కొనుగోళ్లు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ,



ఉపాధి హామీ (ఈజీఎస్) వంటి విధుల్లో భాగంగా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంటారని పేర్కొన్నారు. విరామం లేని పనుల వల్ల తీవ్ర పని ఒత్తిడికి లోనై అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సిబ్బంది అంతా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ప్రాథమిక పరీక్షలు చేయించుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా డాక్టర్లు సూచించిన తదుపరి పరీక్షలు కూడా ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం గంట సేపు వ్యాయామం లేదా ఉదయం వాకింగ్ చేయాలి.నిత్యం పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, శరీరానికి సరిపడా నీటిని ఎక్కువగా తాగాలి. డాక్టర్లు అందించే మందులను వాడుతూ, వారు చెప్పే సూచనలు పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని పిలుపునిచ్చారు.ఈ వైద్య శిబిరంలో సిబ్బందికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, ఎరిక్సన్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు, వైద్యులు మరియు సెర్ప్, ఎస్ఆర్ డిఎస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిన్నారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



**జిన్నారం జులై 16(వుదయం ప్రతినిధి)**

వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ జిన్నారం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషను గురువారం ఉదయం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు పరిశుభ్రత, రికార్డులు, సిబ్బంది కిట్లు, కేసుల నిర్వహణను పరిశీలించి అధికారులు సిబ్బందికి సూచనలు చేశారు. నాణ్యమైన దర్యాప్తు, సీసీ కెమెరాల విస్తరణ, మైగ్రెంట్ లేబర్పై నిఘా, సీసీటీఎన్ఎస్2.0లో రికార్డుల నవీకరణపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. సర్కిల్ పరిధిలో జిన్నారం పోలీసుల పనితీరును ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో సిఐ రమణారెడ్డి, ఎస్సై హనుమంతు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ రికార్డుల ప్రక్షాళనకు సర్కారు సమరశంఖం!



*** మల్దకల్‌లో 'రీ-సర్వే' యజ్ఞం: ఏడు గ్రామాల్లో తొలి అడుగు**
*** హద్దుల పంచాయితీలకు శాశ్వత పరిష్కారం.. నేతివానిపల్లెలో అవగాహన సదస్సు**
*** భూ పత్రాలతో సిద్ధంగా ఉండండి.. రైతాంగానికి తహసీల్దార్ ఝాన్సీరాణి పిలుపు**

**మల్దకల్, జూలై 16 (వుదయం బ్యూరో)**

దశాబ్దాల నాటి భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, ప్రతి అంగుళానికి పక్కా రక్షణ కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే మహాయజ్ఞం మండలంలో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ బృహత్తర కార్యక్రమం దిగ్విజయంగా సాగాలంటే రైతాంగం సంపూర్ణ భాగస్వామ్యం వహించాలని మల్దకల్ తహసీల్దార్ ఝాన్సీరాణి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని నేతివానిపల్లె గ్రామంలో భూముల రీసర్వేపై రైతులకు విస్తృత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా ప్రథమ దశ కింద మల్దకల్ మండలంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఏడు గ్రామాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. సాంకేతిక రంగానికి సరికొత్త హంగులు జోడించి, క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ఈ సర్వే ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

అంగుళం పొల్లుపోకుండా పక్కా కొలతలు! గ్రామకంఠాలు, రైతుల పట్టా భూములు, ప్రభుత్వ యంత్రాంగం అధీనంలో ఉన్న స్థలాలు, రహదారులు, సరిహద్దులను సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో క్షేత్రస్థాయిలో అంగుళం పొల్లుపోకుండా పరిశీలిస్తామని తహసీల్దార్ తెలిపారు. సర్వే అనంతరం పక్కా ఆధారాలతో కూడిన సమగ్ర నివేదికను ఈ చారిత్రాత్మక రీసర్వేతో దశాబ్దాల వ్యక్తం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ భూ పత్రాలతో సిద్ధంగా ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. 21వ తేదీ హన సదస్సుల పరంపర నేటి నుంచి ఈ నెల 21వ తేదీ వరకు మండల వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో ముమ్మరంగా సాగనుంది. ఎద్దులగూడెం, ఉల్లిగపల్లి, శేషంపల్లి తదితర గ్రామాల్లోనూ వరుసగా సదస్సులు నిర్వహించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. ఈ సదస్సులో మండల సర్వేయర్ బీచుపల్లి, సీనియర్ అసిస్టెంట్ కరీం, జీపీఓ, సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్, ప్రజాప్రతినిధులు, గ్రామానికి చెందిన రైతులోకం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలకులారా... గుండె మీద చెయ్యి వేసుకుని ఆలోచించండి...?

**- అక్షరం అమ్మకానికి... నలిగిపోతున్న నవతరం..!**

**వికారాబాద్ జూలై 16 (వుదయం బ్యూరో)**

భారతదేశ విద్యావ్యవస్థ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా ఒక చీకటి అధ్యాయం లిఖించబడుతోంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల కలలను, రాత్రింబవళ్లు పడిన శ్రమను కాసుల కక్కుర్తికి, అవినీతికి బలిపెడుతున్న తీరు హృదయవిదారకం. మే 3న జరిగిన నీట్ (NEETUG 2026) పరీక్షాపత్రాలు లీకైపోవడం, ఆ వివాదం ముదిరి 22 లక్షల మందికి పైగా విద్యార్థులు రాసిన ఈ దేశంలోనే అతిపెద్ద ప్రవేశ పరీక్షను జాతీయ పరీక్షల సంస్థ (NTA) రద్దు చేసి, మళ్లీ 'రీఎగ్జామ్' నిర్వహించాల్సి రావడం మన వ్యవస్థల దిగజారుడుతనానికి పరాకాష్ట. ఒక పరీక్షను పారదర్శకంగా నిర్వహించలేని చేతకానితనం పాలకులదే.. అయితే.. దానికి మూల్యం చెల్లిస్తూ, మానసిక క్షోభను భరించలేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటం ఈ దేశ సామూహిక మనస్సాక్షికి తగిలిన పెద్ద గాయం.



ఇంతటి ఘోరకలి దేశంలో జరుగుతుంటే, కేంద్రలో అధికార పీఠంలో ఉన్న నాయకులు, వారి అనుకూల వర్గాలు దీనిని కేవలం "ప్రతిపక్షాల రాజకీయ స్టంట్" అని కొట్టిపారేయడం వారి అహంకారానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. పాలకులారా, ఒక్కసారి గుండె మీద చేయి వేసుకుని ఆలోచింలు తమ రక్తాన్ని కూడబెట్టిన సొమ్మును కోచింగ్ సెంటర్లకు ధారపోసి చదివిన సగటు విద్యార్థి ఆవేదన మీకు 'స్టంట్' లా కనిపిస్తోందా? కన్నీరు మున్నీరవుతూ జంతర్ మంతర్ వీధుల్లో న్యాయం కోసం పోరాడుతున్న నవతరం నిరసన మీకు రాజకీయ క్రీడలా తోస్తోందా? ఇది ఏ ఒక్క పార్టీకో, సిద్ధాంతానికో సంబంధించిన అంశం కాదు; ఈ దేశ భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత తీవ్రమైన సంక్షోభం. ఈ అణచివేత, అవహేళనల నుంచే దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని ఒక అపూర్వ డిజిటల్ విప్లవం పుట్టుకొచ్చింది. హక్కుల కోసం పోరాడే గొంతుకలను చీకటి గదుల్లో అహంకార పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఒక సమాంతర సామాజిక శక్తి. కేవలం వారం రోజుల్లోనే రెండు వందల మిలియన్లు (22 కోట్లు ) పైగా యువత ఈ వేదికపై ఏకమై, అధికార పీఠాల పునాదులను కదిలిస్తోంది. సోషల్ మీడియా ఖాతాలను, గొంతుకలను దేశవ్యాప్తంగా నిషేధిస్తూ ఉక్కుపాదం మోపింది. అయితే, సాంకేతికతను బంధించినంత మాత్రాన అక్షరాల్లోని ఆవేదనను, ఆకలిని ఆపగలరా? సోషల్ మీడియాపై నిషేధాలు ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి నేరుగా ఢిల్లీ వీధుల్లోకి చేరింది.

## జగన్నాథుడి నామస్మరణతో దద్దరిల్లిన బొల్లారం



**-భక్తజన సమక్షంలో వైభవంగా జగన్నాథుడి రథయాత్ర**

**జిన్నారం జులై 16(వుదయం ప్రతినిధి)**

జిహెచ్ఎంసి పరిధిలోని బొల్లారం డివిజన్లో వైయస్సార్ కాలనీకి చెందిన పూరి జగన్నాథ్ ఆలయ రథోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పూరి జగన్నాథుడు బాలబద్రుడు సుభద్ర దేవి లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథాలపై ప్రతిష్టించి భక్తజన సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాత్రను ప్రారంభించారు. సర్వీస్ రోడ్డు మీదుగా దేవతల గుట్ట వరకు రథయాత్రను నిర్వహించారు. తిరిగి జగన్నాథుడిని 24వ తేదీన ఆలయానికి తీసుకువస్తారు. రథయాత్రలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిఐ రవీందర్ రెడ్డి బందోబస్తు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు అడుగడుగునా పహారా చేపట్టారు. రథయాత్రలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి స్థానిక నాయకులు ఆనంద్ కృష్ణారెడ్డి యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి కమిటీ సభ్యులు మహిళా భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిన్నిస్ విజేత రహీమ్‌కు అభినందనలు

**శంకర్‌పల్లి, జూలై 16 (వుదయం):**

శంకర్‌పల్లి మండలం రావులపల్లి కలాన్ గ్రామానికి చెందిన యువ కరాటే క్రీడాకారుడు మహమ్మద్ రహీమ్ షాటోఖాన్ కరాటేలో విశేష ప్రతిభ కనబర్చి గిన్నిస్ బుక్ రికార్డు సాధించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆయనను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం సాధారణ విషయం కాదని, అది ఎన్నో ఏళ్ల కఠోర శ్రమ, క్రమశిక్షణ, అంకితభావం ఫలితమని కొనియాడారు.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిగత విజయాలకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్రానికి, దేశానికి గౌరవాన్ని తీసుకొస్తాయని అన్నారు. రావులపల్లి కలాన్ వంటి మారుమూల



గ్రామంలో జన్మించిన స్తారని, వారి విజయాలు మరెందరో యువతను క్రీడల వైపు ఆకర్షిస్తాయని చెప్పారు. జపాన్ షాటోఖాన్ అభిప్రాయపడ్డారు .ఈ సందర్భంగా మహమ్మద్ రహీమ్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, గురువులు, శిక్షకులు, సహచర క్రీడాకారులు మరియు తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని భారతదేశానికి, తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు.గిన్నిస్ రికార్డు సాధించడం తన జీవితంలో మరపురాని ఘట్టమని, ఇది తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు.రావులపల్లి కలాన్ గ్రామ ప్రజలు కూడా మహమ్మద్ రహీమ్ విజయంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన యువకుడు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం తమకు గర్వకారణమని పేర్కొంటూ ఆయనకు ఘన స్వాగతం పలికారు.స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, యువకులు రహీమ్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రపంచ స్థాయి క్రీడాకారులు తయారవుతారని మహమ్మద్ రహీమ్ మరోసారి నిరూపించారని వారు కొనియాడారు.


**IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
**G.W.O.P.No.17 of 2026**

***Between:***
Smt. Aekka Srilatha .... **Plaintiffs**
**AND**
ALL CONCERNED .... **Defendants**

**To,**
**ALL CONCERNED**

Please take notice that the petitioner herein filed the above **G.W.O.P.No.17 of 2026** on the file of Chief Judge, city civil court at Hyderabad, the said case is posted before Chief Judge, city civil court at Hyderabad for your appearance in **G.W.O.P.No. 17 of 2026** on **17-08-2026,** you are hereby directed to appear before the said court on **17-08-2026** either in person or through an advocate, or else the matter will be decided ex-parte.

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
***A.MANIK PRABHU GOUD***
***ADVOCATE***
***HNo: 18-6-686 NEAR MAHANNKALi TempLE LALDARIWAZA, HYd-53***
***m-9391350841***

**IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD DISTRICT AT: HYDERABAD**
**O.S.No. 1753 OF 2026**

***Between:***
1) Tarun Kumar Sanakkayala,
2) Kiran Sanakkayala
3) Preethi Kappaganthu, .... **Plaintiffs**
**AND**
**THE TAHSILDAR,**
SAIDABAD & All Concerned .... **Defendants**

**To,**
**ALL CONCERNED**
**NOTICE**

Please take notice that the Plaintiffs herein had filed the above Suit seeking declaration to declare the Plaintiffs as the Legal Heirs of Late Ramachandra Kumar Sanakkayala who died on 08-08-2021. Upon hearing the Hon'ble Court had posted the matter to 30.07.2026 by the Hon'ble Court to receive the objections of persons opposing. If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble Court on 30.07.2026 at 10:30 A.M. either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.

***Hence, this NOTICE.***
***[BY ORDER OF THE COURT]***
***sd/-***
***M/S. K. MAHENDER (TS/1522/2015)***
***SRINIVAS BUDIGE***
***#16-2-754, A.P.A.U Colony, Gaddiannaram, Dilkshuknagar, Hyderabad, T.S – 500060.***
***Ph. No. 8977239052***

**IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD DISTRICT AT: HYDERABAD**
**O.S.No. 1754 OF 2026**

***Between:***
1) MUSAPATI SHIVA KUMAR
2) MUSAPATI SARVIK
3) MUSAPATI SREETHIJ,
Rep.by Natural Gurdian father .... **Plaintiffs**
**AND**
**THE TAHSILDAR,**
SAIDABAD & All Concerned .... **Defendants**

**To,**
**ALL CONCERNED**
**NOTICE**

Please take notice that the Plaintiffs herein had filed the above Suit seeking declaration to declare the Plaintiffs as the Legal Heirs of Late.Smt.Musapati Lakshmi, W/o. Musapati Shiva Kumar who died on 17-12- 2022. Upon hearing the Hon'ble Court had posted the matter to 30.07.2026 by the Hon'ble Court to receive the objections of persons opposing. If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble Court on 30.07.2026 at 10:30 A.M. either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.

***Hence, this NOTICE.***
***[BY ORDER OF THE COURT]***
***M/S. K. MAHENDER (TS/1522/2015)***
***SRINIVAS BUDIGE***
***#16-2-754, A.P.A.U Colony, Gaddiannaram, Dilkshuknagar, Hyderabad, T.S – 500060.***
***Ph. No. 8977239052***




## మీ భవిష్యత్తుకు హామీ నాదే

"తరగతి గదిలోనే నిజమైన తెలంగాణ నిర్మాణం జరుగుతుంది. అక్షరమే అభివృద్ధికి తొలిమెట్టు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందలేదు. అందుకే విద్యాశాఖను నా దగ్గర పెట్టుకున్నా. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేశాం. రాష్ట్రాన్ని చదువులో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం.. ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరాలి. విద్యార్థులు మైదానాల్లోనూ పోటీ పడాలి. మీ భవిష్యత్‌కు నాదీ హామీ."

**- ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి**

## వే'మన'పద్యం

**పెట్టిపోయలేని వట్టి నరులు**
**భూమిఁబుట్టనేమి వారు గిట్టనేమి**
**పుట్టలోనఁ జెదలు పుట్టవా గిట్టవా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**



## సంపాదకీయం

# నీటికి కటకట

ప్రకృతి మనిషికి అందించిన అత్యంత విలువైన వనరుల్లో నీరు మొదటిది. అలాంటి నీటి వనరులే నేడు క్రమంగా క్షీణిస్తున్నాయి. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో జలాశయాలతో పాటు భూగర్భ జలాలు భారీగా పడిపోయాయి. ఇటీవల భూగర్భ జలవనరుల శాఖ విడుదల చేసిన నివేదికలో భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపోయిందని చూపిన లెక్కలు భయపెడుతున్నాయి. వ్యవసాయంతో పాటు తాగునీటి అవసరాలకు కూడా భరోసాగా నిలిచిన జలాలు నేడు ప్రమాదకర స్థాయికి చేరుకోవడం రాబోయే నీటి సంక్షోభానికి స్పష్టమైన సంకేతం. భూగర్భజలాలు తగ్గిపోవడం అంటే పట్టణాలతో పాటు గ్రామాలకూ ప్రమాదమే. జులై రెండోవారం దాటినా వానల జాడలేదు. ఎగువ ప్రాంతాల్లోనూ వర్షాలు ఆశించినంతగా లేవు. ఆకాశం వైపు కండ్లు కాయలు కాచేలా జనం ఎదురుచూస్తున్నారు.

అడపాదడపా చినుకులు తప్ప పెద్ద వర్షాలు లేవు. రాష్ట్రంలో ఇరవై జిల్లాలు తీవ్ర వర్షపాత లోటును ఎదుర్కొంటున్నాయి. మేడ్చల్ – మల్కాజిగిరిలో అత్యధికంగా 48 శాతం, హైదరా బాద్‌లో 25 శాతం లోటు ఉంది. 17 జిల్లాల్లో భూగర్భ జలమట్టాలు గతేడాదితో పోలిస్తే భారీగా పడిపోయాయి. రాజధానిలో 9.96 మీటర్ల నుంచి 12.48 మీటర్లకు పడిపోయింది. నాగార్జునసాగర్, శ్రీరాం సాగర్, జూరాల వంటి ఎనిమిది ప్రధాన రిజర్వాయర్లలో 12.92 శాతం నీరు మాత్రమే నిల్వ ఉంది. ఇది దేశంలోని అత్యంత అట్టడుగు స్థాయి. తీవ్రత ఎంత ప్రమాదకరంగా ఉందో అంకెలే ఉదాహరణ. ఇదే పరిస్థితి మరి కొద్దిరోజులుంటే వేసిన పంటలపైనా ఆశలు వదులుకోవాల్సిందే.తాగునీటికీ ఇబ్బందులు తప్పవు.తెలంగాణలో తాగునీటి సరఫరా, వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణ జీవన విధానం భూగర్భ జలాలపైనే ఎక్కువ ఆధారపడి ఉన్నాయి. వరుసగా వర్షాలు తగ్గడం, పట్టణ ప్రాంతాల్లో భూగర్భ జలాల రీఛార్జ్ లేకపోవడం, చెరువులు ఆక్ర మణలకు గురికావడం వల్ల భూగర్భ జలాలు ప్రతి ఏడాది మరింత లోతుకు వెళ్లుతున్నా యని నిపుణుల అభిప్రాయం. ఒకప్పుడు 100 నుంచి 200 అడుగుల్లో లభించిన నీరు ఇప్పుడు 800 నుంచి వెయ్యి అడుగుల లోతులోనూ దొరకని పరిస్థితి. జలాశయాల్లో నిల్వలు తగ్గిపోతే మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు బోర్లపై ఆధారపడాల్సి వస్తుంది. అవి కూడా ఎండిపోతే ట్యాంకర్లే దిక్కు. ఇలాంటి పరిసితులకు ప్రకృతి వైపరీత్యాలే ఒక్కటే కారణం కాదు, కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరించిన విధానాలూ నష్టాన్ని తెచ్చాయి. ప్రకృతిని చెరబట్టేలా అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ అధిపతులకు అనుకూల నిర్ణయాలు తీసుకోవడం వల్లే ప్రస్తుత పర్యావరణం సంక్షోభంలోకి చిక్కుకుంది. అడవులను, కొండలను, జలశ యాలను పూర్తిగా ధ్వంసం చేయడం వల్లే ఈ పరిస్థితి దాపురిచింది. రాబోవు కాలంలోనూ వర్షాలు ఆశించి నంతగా ఉండబోవనేది భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా. జూన్‌లో మొదలైన ఈ పరిస్థితులు జులై, సెప్టెంబర్ మధ్య తీవ్రరూపం దాల్చి శీతాకాలం వరకు కొనసాగుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరిక. గోదావరితో పాటు కృష్ణా బేసిన్‌లోనూ ఇలానే ఉంటుందని నిపుణుల వాదన.వాతా వరణంలో జరుగుతున్న పరిణామాలను ముందస్తు అంచనా వేసినట్టు చెబుతున్నా.. ఆ దిశగా కేంద్రం అడుగులు పడుతున్నట్టు లేవు. సమస్య తీవ్రతను సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలంటున్న కేంద్రం నిధులు ఇవ్వకుంటే రాష్ట్రాలు ఎక్కడికి పోవాలి? కరోనా సమయంలోనూ రాష్ట్రాల మీదకు తోసేసి ఎంతోమంది ప్రాణాలు పోవడానికి కారణమైంది. ఇప్పుడు కూడా కార్పొరేట్ల మెప్పుకోసం ఉపాధి, జలయుద్దాలు చేసుకోవడానికి వెనుకాడటం లేదు. సమీప భవిష్యత్తులో వానలు పడకపోతాయా సమస్య నుంచి తప్పించుకోకపోతామా అన్న ఆశతో ఆకాశం వంక ఎదురు చూస్తూ రైతులు కూడా అదే పని చేయాలని ప్రభుత్వాలు అనుకుంటే అంతకంటే బాధ్యతారాహిత్యం మరొకటి ఉండదు. నిపుణులు హెచ్చరించినట్టు ప్రత్యామ్నాయ మార్గాలవైపు దృష్టి సారించాలి. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా సహాయ చర్యలకు ఉపక్రమించాలి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా పాలక, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. సమస్య వచ్చినప్పుడు రాష్ట్రాలకు సంబంధించిన అంశమంటూ వాదించేవారు మోడీ సర్కార్ నుంచి నిధులు రాబట్టాలి. దానికోసం రాష్ట్రప్రభుత్వం అఖిల పక్షాన్ని సమావేశపరచాలి. కేంద్రం వద్దకు తీసుకెళ్లాలి. ఉపాధి హామీ చట్టం కింద రాష్ట్రానికి అధికంగా నిధులు విడుదల చేయించాలి. మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలి. యుద్ధప్రాతిపదికన చిత్తశుద్ధితో ఈ చర్యలు చేపడితేనే సమస్య నుంచి బయటపడగలం.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad – 500020

# గోదావరి గర్భంలో నరసింహుని కృష్ణశిల

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి రూపంగా, నిరంతర ఆధ్యాత్మిక ప్రవాహానికి నిలయంగా భాసిల్లుతోంది జగిత్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రం ధర్మపురి. దక్షిణ వాహినిగా ప్రవహించే పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసిన ఈ పరమ పావన క్షేత్రం సనాతన హిందూ ధర్మంలోని వైష్ణవ, శైవ, శాక్త సాంప్రదాయాల త్రివేణీ సంగమంగా విరాజిల్లుతోంది. అనాది కాలం నుంచి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆరాధనకు పట్టుకొమ్మగా నిలిచిన ఈ చారిత్రక నగరం, తాజాగా గోదావరి నదీ గర్భం నుంచి వెలుగుచూసిన అపురూప శిల్ప సంపదతో దేశ వ్యాప్తంగా ఉన్న చరిత్ర పరిశోధకులు, పురావస్తు నిపుణులు మరియు భక్తుల దృష్టిని ఆకర్షించింది. ధర్మపురి పట్టణ పరిధిలోని గోదావరి నదిలో ఇటీవల సోమవారం నాడు సుమారు మూడు అడుగుల ఎత్తు కలిగిన అద్భుతమైన శ్రీనరసింహస్వామి రాతి విగ్రహం లభించడం స్థానికులను, చరిత్రకారులను ఆనందాశ్చర్యాలలో ముంచెత్తింది. శిల్పకళా వైభవానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఈ విగ్రహంలో స్వామివారికి కుడివైపున సకల శాస్త్ర పారంగతుడు వాయు సుతుడు హనుమంతుడు, ఎడమ వైపున శ్రీమహావిష్ణువు వాహనం, పక్షిరాజైన గరుత్మంతుడు కొలువై ఉండగా, ఇరువైపులా వైకుంఠ ద్వారపాలకులైన జయ, విజయుల ప్రతిరూపాలు అత్యంత నైపుణ్యంతో చెక్కబడి ఉన్నాయి. ఈ అపురూప శిల్పాన్ని స్థానికులు , భక్తులు నది నుంచి సురక్షితంగా వెలికితీసి, సాంప్రదాయబద్ధంగా జలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంఘటన కేవలం ఒక విగ్రహం దొరికిన సాధారణ ఉదంతం కాదు, ఇది శతాబ్దాల కాల గర్భంలో కలిసిపోయిన ధర్మపురి సాంస్కృతిక వైభవానికి, ఆధ్యాత్మిక వారసత్వానికి లభించిన సజీవ చారిత్రక ఆధారంగా నిలుస్తుంది.ధర్మపురి క్షేత్ర పూర్వాపరాలను నిశితంగా పరిశీలిస్తే, గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఈ పరిసరాల నాగరికతకు ప్రాణధారగా నిలిచిన విషయం స్పష్టమవుతుంది. సుమారు 1,465 కిలోమీటర్ల పొడవునా ప్రవహిస్తూ, మూడు లక్షల చదరపు కిలోమీటర్లకు పైగా విస్తీర్ణంలో ఉన్న గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎన్నో సామ్రాజ్యాలు వర్ధిల్లాయి. ఈ క్రమంలోనే ధర్మపురి క్షేత్రం శాతవాహనులు, బాదామి మరియు కళ్యాణి చాళుక్యులు, రాష్ట్రకూటులు, కాకతీయులతో పాటు విజయనగర సామ్రాజ్య చక్రవర్తుల కాలంలో అత్యంత ప్రముఖ ఆధ్యాత్మిక, విద్యా కేంద్రంగా వికసించింది. చరిత్రకారుల పరిశోధనల ప్రకారం, ఈ ప్రాంతంలో వందల సంవత్సరాలకు పైగా నరసింహారాధన నిరంతరాయంగా, అవిచ్ఛిన్నంగా కొనసాగుతోంది. ఇక్కడి ఆలయాల నిర్మాణాలు, శిల్పాల శైలి, శాసనాలు, శతాబ్దాలుగా సాగుతున్న వైశాఖ మాస బ్రహ్మోత్సవాలు, నరసింహ నవరాత్రులు, జయంతి వేడుకలు, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు, మరియు ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరిగే గోదావరి పుష్కరాలు ఈ క్షేత్ర విశిష్టతను



వైష్ణవ సాంప్రదాయంలో నరసింహస్వామి విగ్రహంతో పాటు ఒకే శిలపై హనుమంతుడు మరియు గరుత్మంతుడు ఇద్దరూ చెక్కబడి ఉండటం అత్యంత అరుదైన ప్రక్రియగా భావిస్తారు. సాధారణంగా గరుడుడు వైష్ణవ శిల్పాలలో అంతర్భాగంగా ఉంటే, హనుమంతుడు రామావతారానికి ప్రతీకగా ఉంటాడు. అయితే ఈ విగ్రహంలో హరిహరనాథ తత్వాన్ని స్మరిస్తూ, భక్తాంజలి ఘటిస్తున్న హనుమ, గరుడులను ఇరుపక్కలా మలిచి, వారి కింద భాగంలో శంఖు చక్రాలు చేతబూనిన జయవిజయులను ద్వార పాలకులుగా ప్రతిష్ఠించడం ఆనాటి శిల్పుల అసమాన మేధస్సుకు, సమన్వయ శైలికి మచ్చుతునక. ఈ శిల్పంలోని కనుముక్కు తీరు, శిరస్సుపై ఉన్న కిరీటధారణ, వక్షస్థలంలోని ఆభరణాల అమరిక, చేతుల భంగిమలు మధ్యయుగ కాలానికి చెందిన, ముఖ్యంగా చాళుక్య లేదా కాకతీయ కాలపు శిల్పకళా సంప్రదాయాన్ని (క్రీ.శ. 11-13 శతాబ్దాలు) పోలి ఉన్నాయి. అయినప్పటికీ, దీని ఖచ్చితమైన పురాతనత్వాన్ని తేల్చడానికి శాస్త్రీయ కార్బన్ డేటింగ్ మరియు పురావస్తు శాఖ వారి క్షేత్రస్థాయి పరిశీలనలు అత్యంత ఆవశ్యకం.ధర్మపురి తీరంలో ఇటువంటి చారిత్రక విగ్రహాలు వెలుగు చూడటం ఇదే మొదటిసారి కాదు. హిరణ్య కశ్యపుడిని తన తొడలపై పడుకోబెట్టుకుని, వాడి వజ్ర నఖాలతో ఉదరాన్ని చీలుస్తున్న ఆ భీకర రూపం, రౌద్ర రసాన్ని శిల్పంలో ఎలా పండించవచ్చో చూపిన అద్భుత సృష్టి. భారతీయ శిల్ప శాస్త్రంలోనే అత్యంత శక్తివంతమైన రూపంగా పండితులు అభివర్ణించిన ఆ ఉగ్రనరసింహ విగ్రహాన్ని ప్రస్తుతం ధర్మపురిలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భద్రపరిచి, భక్తుల సందర్శనార్థం ఉంచారు.

నది తన ప్రవాహ మార్గాన్ని మార్చుకోవడం వంటి సహజ కారణాలతో పాటు, మధ్యయుగంలో దక్షిణ భారతదేశంపై జరిగిన ముస్లిం దండయాత్రలు, ముఖ్యంగా బహమనీ సుల్తానులు మరియు ఔరంగజేబు కాలంలో దేవాలయాలపై జరిగిన దాడులు ప్రధాన కారణాలుగా కనిపిస్తాయి. ఆయా కాలాల్లో పరమత స్థుల దండయాత్రల నుండి, విగ్రహాల ధ్వంసం నుండి తమ ఆరాధ్య దైవాలను కాపాడుకోవడానికి స్థానిక పూజారులు, రాజులు, పరమ భక్తులు గర్భగుడిలోని మూలవిరాట్లను రాత్రికి రాత్రే తరలించి సురక్షితంగా గోదావరి నది అడుగున లేదా బ్రహ్మగుండం నీటిలో దాచిపెట్టేవారని, లేదా బి విగ్రహాలను గోదావరి నదిలో ఉంచే సాంప్రదాయం పాటించారని జన శ్రుతులు, చారిత్రక కథనాలు చెబుతున్నాయి. తరతరాలుగా ప్రచారంలో ఉన్న ఈ ఐతిహ్యాలకు, ఇప్పుడు వరుసగా లభిస్తున్న విగ్రహాలు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తూ చరిత్రను పునర్లిఖించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి.ప్రస్తుతం ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి (నవనారసింహ రూపాలలో ఒకటైన యోగ నరసింహ రూపం), . ఇందుకోసం భారత పురావస్తు సర్వే, తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ మరియు వివిధ విశ్వవిద్యాలయాల చరిత్ర పరిశోధక విభాగాలు సంయుక్తంగా ధర్మపురి పరివాహక ప్రాంతంలో ఒక సమగ్ర శాస్త్రీయ సర్వేను ప్రారంభించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన సబ్-బాటమ్ ప్రొఫైలింగ్ (జలాంతర్గామి స్కానింగ్), గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (GPR) టెక్నాలజీ, సోనార్ వ్యవస్థలను ఉపయోగించి నది అడుగు భాగాన్ని శోధిస్తే, కాలగర్భంలో కలిసిపోయిన ఎన్నో శతాబ్దాల నాటి కట్టడాలు, నాణేలు, తామ్ర శాసనాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.ఇలా నది నుంచి వెలికితీసిన పురాతన విగ్రహాల సంరక్షణ విషయంలో అత్యంత జాగ్రత్తలు వహించాల్సి ఉంది. సాధారణంగా భక్తులు భక్తి శ్రద్ధలతో వాటికి రసాయన రంగులు వేయడం లేదా సిమెంట్ అరుగులపై ప్రతిష్ఠించడం చేస్తుంటారు. కానీ శిల్పకళా విలువలు దెబ్బతినకుండా ఉండాలంటే, విగ్రహాలపై శతాబ్దాలుగా పేరుకుపోయిన కాల్షియం కార్బోనేట్ పొరలను, మట్టి గుర్తులను పురావస్తు రసాయన శాస్త్రవేత్తల పర్యవేక్షణలో మృదువైన రసాయనాలతో మాత్రమే శుభ్రం చేయాలి. విగ్రహం లభించిన గోదావరి తీర ప్రాంతాన్ని పురావస్తు సంరక్షిత ప్రాంతంగా ప్రకటించి, అక్కడ తవ్వకాలు జరపాలి. ధర్మపురి వైభవాన్ని భావితరాలకు సగర్వంగా చాటిచెప్పడానికి ఒక అంతర్జాతీయ స్థాయి పురావస్తు మ్యూజియం ఏర్పాటు చేయడం అత్యంత సమయోచితమైన చర్య అవుతుంది. ఇప్పటివరకు లభించిన విగ్రహాలు, పూర్వపు రాజులు ఇచ్చిన దానశాసనాల ప్రతిరూపాలు, ప్రాచీన తాళపత్ర గ్రంథాలను ఒకే చోట చేర్చి ప్రదర్శిస్తే, అది అటు ఆధ్యాత్మిక పర్యాటకాన్ని, ఇటు చారిత్రక పరిశోధనలను సమాంతరంగా ప్రోత్సహిస్తుంది. ఇది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచడమే కాకుండా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊతాన్ని ఇస్తుంది.



రామ కిష్టయ్య
సంగనభట్ల

# ప్రపంచ శాంతి అందని ద్రాక్షేనా

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో అశాంతి, అసహనాలు అసాధారణంగా పెరుగుతున్నాయి. యుద్ధాల్లో చిన్నారులు సహితం సమిధలు అవుతున్నారు. మారణహోమాలు యధేచ్చగా రెక్కలు విచ్చుకుంటున్నాయి. మానవత్వాలు మంటగలుస్తున్నాయి. ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. మానవ హక్కుల హననాలు నిత్యకృత్యం అవుతున్నాయి. రాజకీయ కీచులాటలు రక్తం చిందుస్తున్నాయి. యుద్ధ నేరాలు పెచ్చరిల్లుతున్నాయి. అంతర్జాతీయంగా న్యాయ దేవత ఒంటరి పోతున్నది. అంతర్జాతీయ న్యాయం దూరపు కొండ వలె కనిపిస్తున్నది. అంతర్జాతీయ న్యాయం అనగా మారణహోమం, మానవాళికా వ్యతిరేకంగా నేరాలు, యుద్ధ నేరాలు, హింస, బలవంతపు కిడ్నాపులు లాంటి



తీవ్రమైన నేరాలకు జవాబుదారీతనం పొందడం అని అర్థం చేసుకోవాలి. పలు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు, పలు జాతుల మధ్య కొనసాగుతున్న సంఘర్షణలు ప్రపంచ శాంతికి విఘాతంగా నిలుస్తున్నాయి. యుద్ధాలు నేరాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాయి. యుద్ధాల్లో జరుగుతున్న అఘాయిత్యాలకు అంతర్జాతీయ పౌర సమాజమే బాధ్యత వహించాలి. న్యాయం కోసం ప్రపంచ మానవాళి గళం విప్పాలి. "ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసిసి)" తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మానవ హక్కులను పునర్ ప్రతిష్టించాలి.

**ప్రపంచ శాంతి స్థాపనకు తీవ్ర విఘాతాలు:**

ఉక్రెయిన్, గాజా, ఇరాన్, ఆఫ్రికాల్లో సాధారణ పౌర సమాజం ఆక్రందనాలు హద్దులు దాటుతున్నాయి. ప్రపంచ స్థాయిలో మానవాళి ఎదుర్కొంటున్న ఇలాంటి వేదనలకు అంతర్జాతీయ స్థాయిలో న్యాయం కల్పించడానికి 1998 నుంచి ప్రతి ఏట 17 జూలై రోజున "ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం" లేదా "వరల్డ్ డే ఫర్ ఇంటర్నేషనల్ జస్టిస్"ను పాటించడం జరుగుతున్నది. 17 జూలై 1998న "అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు" స్థాపించబడడంతో దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. 2026 ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం ఇతివృత్తంగా "సామాజిక అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం పునరంకితం అవుదాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. నేటి డిజిటల్ ప్రపంచంలో బహు పాక్షికవాదం, న్యాయ సూత్రాలు పలు సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ ప్రపంచ శాంతి, జవాబుదారీతనం, బాధితులకు హక్కులను కల్పించడం మరో సవాళుగా నిలుస్తున్నది. దేశాల సరిహద్దులు దాటి రాజకీయ ప్రాధాన్యాలను మరిచి సమ న్యాయ కల్పనకు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నం అయ్యింది. నేడు సాధారణ పౌరులకు న్యాయం, జవాబుదారీతనం, మానవ హక్కుల పరిరక్షణలు పొందే కనీస హక్కులను వారికి కల్పించాలి. మారణహోమం, ఊచకోతల్ని మనందరం నిర్భయంగా వ్యతిరేకించాలి. ఐసిసికి పూర్తి స్వేచ్ఛను కల్పించి సత్వర న్యాయాన్ని సుసాధ్యం చేయాలి. తీవ్రమైన నేరాలను అంతర్జాతీయ న్యాయ స్థానం తీవ్రమైనవిగా భావించాలి.

*ఉక్రెయిన్, గాజా, ఇరాన్, ఆఫ్రికాల్లో సాధారణ పౌర సమాజం ఆక్రందనాలు హద్దులు దాటుతున్నాయి. ప్రపంచ స్థాయిలో మానవాళి ఎదుర్కొంటున్న ఇలాంటి వేదనలకు అంతర్జాతీయ స్థాయిలో న్యాయం కల్పించడానికి 1998 నుంచి ప్రతి ఏట 17 జూలై రోజున "ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం" లేదా "వరల్డ్ డే ఫర్ ఇంటర్నేషనల్ జస్టిస్"ను పాటించడం జరుగుతున్నది. 17 జూలై 1998న "అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు" స్థాపించబడడంతో దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. 2026 ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం ఇతివృత్తంగా "సామాజిక అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం పునరంకితం అవుదాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది.*

**ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ కార్యక్రమాలు:**

చట్ట పాలన, మానవ హక్కుల రక్షణ, తీవ్రమైన నేరాలకు జవాబుదారీతనం, దురాక్రమణ చర్యలను నివారించడం, మారణహోమాలకు ఐసిసి నిబద్ధతను పునరుద్ఘాటించాలి. అంతర్జాతీయ నేరాలకు పాల్పడిన వ్యక్తులకు తగు శిక్షలు విధించాలి. ప్రపంచ స్థాయిలో శాంతి భద్రతలను కాపాడడం, భవిష్యత్తు దురాగతాలను నివారించడానికి ఐసిసి మెరుగైన పాత్రను నిర్వహించాలి. ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేదికగా అవగాహనలు పెంచడం, మానవ హక్కుల పరిరక్షణ సంస్థలకు మద్దతు ఇవ్వడం, సెమినార్లు/కార్యశాలలు నిర్వహించడం, ఐసిసిని బలోపేతం చేయడం, ప్రపంచ న్యాయం కోసం పరితపించడం లాంటివి విధిగా నిర్వహించాలి. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం, అమాయక బాధితులకు సత్వర న్యాయం కల్పించడంమారణహోమాలకు అడ్డుకట్ట వేయడం, మానవీతకు పట్టం కట్టడం, మానవాళి శ్రేయస్సుకు గొడుగులు పట్టడం లాంటివి నిరంతరం కొనసాగితేనే ప్రపంచ శాంతి పావురం స్వేచ్ఛగా తిరుగుతుంది.



మధుసూదన్ రెడ్డి
9949700037



# మణిపూర్‌లో మారణహోమం

*దేశం మొత్తం యుద్ధం కారణంగా మొదలైన ప్రభావాలతో కొట్టుమిట్టాడుతుంటే... అందులోని ఓ రాష్ట్రం మాత్రం తమ సొంత భూమిలో మొదలైన యుద్ధానికి ప్రాణాలు గుప్పిట పట్టుకుని, రక్షించమని... సొంత దేశంలోనే శరణార్థుల్లా బతుకుతున్నారు. అది ఏ రాష్ట్రమో ఎవరికీ తెలియకపోయినా ఆశ్చర్యమేమీ లేదు ఎందుకంటే... సమస్యను గుర్తించి, పరిష్కరించుకోవడం కంటే... కప్పేసి, లేదని చెప్తూ సంబరాలు చేసుకోవడమే మనకు అలవాటయి పోయింది. అలా మనం పట్టించు కోకుండా, పరామర్శించకుండా, రాష్ట్రమే..*

దేశం మొత్తం యుద్ధం కారణంగా మొదలైన ప్రభావాలతో కొట్టుమిట్టాడుతుంటే... అందులోని ఓ రాష్ట్రం మాత్రం తమ సొంత భూమిలో మొదలైన యుద్ధానికి ప్రాణాలు గుప్పిట పట్టుకుని, రక్షించమని... సొంత దేశంలోనే శరణార్థుల్లా బతుకుతున్నారు. అది ఏ రాష్ట్రమో ఎవరికీ తెలియకపోయినా ఆశ్చర్యమేమీ లేదు ఎందుకంటే... సమస్యను గుర్తించి, పరిష్కరించుకోవడం కంటే... కప్పేసి, లేదని చెప్తూ సంబరాలు చేసుకోవడమే మనకు అలవాటయి పోయింది. అలా మనం పట్టించు కోకుండా, పరామర్శించకుండా, స్వదేశంలోనే పరాయి అయిన రాష్ట్రమే..మణిపూర్. అక్కడ రేగిన 'రాజకీయ చిచ్చు' ఏండ్లు గడుస్తున్నా చల్లారడం లేదు. పూటకో ఇల్లు తగలబడుతూనే ఉంది. రోజుకో మనిషి చంపబడుతూనే ఉన్నాడు. అయినా ఎవరికీ పట్టింపు లేదు! అక్కడే పుట్టి పెరిగిన మేరీకోమ్ ప్రపంచ బాక్సర్ ఛాంపియన్ అయి, ఒలంపిక్‌లో పథకం సాధించినప్పుడు చప్పట్లు కొట్టి అభినందించాం. అక్కడి మీరాబాయి చాను కామన్వెల్త్‌లో బంగారు పథకం సాధించి, ఒలంపిక్స్‌లో సిల్వర్ మెడల్ కైవసం చేసుకుంటే 'మా దేశపు రత్నం' అంటూ చంకలు గుద్దుకున్నాం. కానీ, ఇప్పుడు ఆ రాష్ట్రంలో ప్రజలు అనుభవిస్తున్న కష్టాల సంగతి మచ్చుకైనా మనకు తెలియడం లేదు. అక్కడి అల్లర్లలో తప్పుడు సమాచారం లోకానికి తెలీయకుండా మీడియాని నియంత్రించే ప్రయత్నంలో... అక్కడి అసలు నిజాలు కూడా ఎవరికీ తెలీయకుండా సమాధి కాబడుతున్నాయి. ఎక్కడో జరుగుతున్న యుద్ధం గురించి, దాని ప్రభావాల గురించి మాట్లాడుకుంటున్ మనం మన దేశ పరిస్థితులు, మానవాళి ఎలాంటి సమస్యలను తెలుసుకోవడం కూడా చాలా అవసరం.మణిపూర్‌లో మారణహోమం రెండు ముఖ్యమైన జాతుల చుట్టూ పరిభ్రమించింది. అవే మైతేయి, కుకీ, నాగజాతి ప్రజలు. అక్కడ జనాభా సంఖ్యలో ఎక్కువగా ఉన్న మైతేయిలు ఎంతోకాలంగా రాజకీయంగా బలంగా, అధికారంతో ఉన్నారు. ఎక్కువగా మణిపూర్ లోయ ప్రాంతాలలో వీరి నివాసాలు ఉన్నాయి. అయితే కుకీ, నాగజాతి ప్రజలు అల్ప సంఖ్యాకులు , వారికి ఆర్థిక, రాజకీయ బలాలు తక్కువ. వీరి నివాసం కొండ ప్రాంతాల్లో ఉంటుంది. వీరి మధ్య మొదలైన ఘర్షణ ఈనాటిది కాదు, కొన్ని దశాబ్దాలుగా వైరం కొనసాగుతూనే ఉంది. కొన్ని మతానికి సంబంధించినవి, మరికొన్ని అధికారానికి సంబంధించినవి. ఇలా చిన్న చిన్న గొడవలు రక్తం చిందేలా మారడానికి ముఖ్య కారణం మైతేయిలు తమకు కూడా ఎస్టీ హోదా ఇచ్చి, కొండ ప్రాంతాల మీద హక్కు ఇవ్వాలని అడగడమే. అప్పటికే రాజకీయంగా, ఆర్థికంగా బలంగా ఉన్న మైతేయిలకు ఎస్టీ హోదా గనుక వస్తే... గిరిజన భూముల మీద, ఉద్యోగాల మీద కూడా ఆ ప్రభావం పడి, వాళ్ల ఉనికే ప్రమాదంలో పడుతుందని కుకీల భయం. కుకీ, నాగ జాతీయులు వేరే మతస్తులు మాత్రమే కాక, ఎక్కువగా వలసదారులని, వాళ్లకు కొండ ప్రాంతాల మీద హక్కు ఉన్నట్లుగానే మా క్కూడా వాటి మీద హక్కు, అధికారం కావాలని మైతేయిల వాదన. ఈ క్రమంలోనే పోలీసు స్టేషన్‌ల మీద దాడులు జరిపి, ఇరు వర్గాలు ఆయుధాల సేకరణ చేసి, ఒకరినొకరు మట్టి కరిపించుకున్నారు కానీ, ఎంతో మంది సామాన్య ప్రజలు వాళ్ల కుటుంబాలను కోల్పోయి రోడ్డున పడ్డారన్న సంగతి మాత్రం గుర్తించలేక పోయారు.ఇది కేవలం రెండు వర్గాల మధ్య సమస్య కాదు, ఇది భూమి కోసం, మనుగడ కోసం రెండు ప్రాంతాల మధ్య జరుగుతున్న యుద్ధం. ఇందులో మతాధిపత్య రాజకీయాలు, వర్గ ద్వేషం, వలసదారుల మీద ఏహ్యం బయటపడడం మాత్రం చాలా బాధాకరం. ఒకప్పుడు పచ్చని కొండల మధ్య ప్రశాంతంగా ఉన్న మణిపూర్ ఇప్పుడు బాంబుల శబ్దాలతో దహించుకుపోగా ప్రజల జ్ఞాపకాలు మాత్రం ఆ పగిలిన గోడల వెనుక మిగిలిపోయాయి. ప్రతీసారి ఓ యుద్ధం మొదలవుతుంది. అందులో చివరికి ఎవరు గెలిచినా, ఎవరు ఓడిపోయినా ఆ ఫలితాల కంటే అక్కడ మరణించిన వారి అస్థికలే మనకు ఎక్కువగా కనబడతాయి. అక్కడి వారి ఆర్తనాదాలు విని, వినిపించనట్లు మనం ఎంతలా నటించినా... ఏదో ఒక పుస్తకంలో చీకటి చరిత్రలా మనం దాన్ని చదివినప్పుడు మనసు అడిగే ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేరు. సమస్యను గుర్తించడం లో ప్రభుత్వం కాస్త ఆలస్యం చేసిందనే నిజం అందరికీ తెలిసినా, అధికార పక్షం రాజకీయ బలం ఉన్న వర్గం వైపు మొగ్గు చూపి, తమను నిర్లక్ష్యం చేసిందనే అల్పసంఖ్యాకుల ఆవేదన ఎంత వరకూ నిజమో మనకు తెలియకపోయినా, ప్రజలకు నమ్మకం ఇవ్వాల్సిన బాధ్యత మాత్రం ప్రభుత్వానిదే.

## కొత్త చెప్పులు

కొత్త చెప్పుల్లాకొత్త
చుట్టాలతో...పెద్ద పెద్ద అంగల
తోపొడవైన మాటలతోవాళ్ల
ఇళ్ల చుట్టూరోజూ హుషారే.కా
ళ్ళసలు కాలవనిమెత్తగా,
ఎత్తుగా ఉంటాననేవడివడి
నడకను చూసినులక
మంచంలోతాత బోసినవ్వు
హెచ్చరిక"కొత్త చెప్పులు
కరుస్తాయి జాగ్రత్తగా"ఎం
దుకైనా మంచిదిపాత చెప్పుల
జతనుదాచి ఉంచుకొమ్మని



# జాతీయం-అంతర్జాతీయం



## ఇథనాల్‌పై రాయ్‌పూర్ కోర్టు కీలక తీర్పు

- వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించిన బాధితుడు
- కొత్త కారును అందజేయాలంటూ ఆదేశాలు




**రాయ్‌పూర్, జులై 16(ఎ.ఎం.ఎస్):** ఈ20 ఇథనాల్ పెట్రోల్ వాడకంపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఈ పెట్రోల్ వాడకంతో వాహనాల ఇంజన్లు, మైలేజ్ తగ్గుతుందని ఆరోపణలు వెలువెతుత్తున్నాయి. ఈక్రమంలోనే ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ జిల్లా వినియోగదారుల కోర్టు ఒక కీలక తీర్పును వెలువరించింది. రాయ్‌పూర్‌కు చెందిన నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ప్రేమ్‌రాజ్ దేవతా 2023లో 'మారుతి గ్రాండ్ విటారా స్ట్రాంగ్ హైబ్రిడ్ జెటా ప్లస్' మోడల్‌ను కొనుగోలు చేశారు. అయితే, కారులో ఈ20పెట్రోల్ వినియోగించినప్పటి నుంచి ఇంజిన్ తరచూ నిలిచిపోవడంతో పాటు పనితీరులో లోపాలు తలెత్తుతున్నాయని ఆయన వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించారు. ఈ కేసును విచారించిన కోర్టు, జూలై 14న 23 పేజీల సమగ్ర తీర్పును వెలువరించింది. సదరు వాహనం ఈ20ఇంధనానికి అనుకూలమైనది కాదని, విక్రయ సమయంలో ఈ విషయాన్ని వినియోగదారుడికి వెల్లడించకపోవడం 'సేవా లోపం' మరియు అనుచిత వ్యాపార విధానం కిందకు వస్తుందని కోర్టు స్పష్టం చేసింది .ఈ20 ఇంధన వినియోగం కారణంగా దెబ్బతిన్న మారుతీ గ్రాండ్ విటారా కారు స్థానంలో ఈ20ఇంధనంతో పనిచేసే కొత్త వాహనాన్ని అందించాలని, లేదా కొనుగోలు మొత్తాన్ని పూర్తిగా వాపసు చేయాలని మారుతీ సుజుకీ సంస్థను, సదరు డీలర్‌ను ఆదేశించింది.తీర్పు వెలువడిన 45 రోజుల్లోగా ఫిర్యాదుదారుకు కొత్త కారును అందజేయాలని, లేనిపక్షంలో వాహనం ఎక్స్‌షోరూమ్ ధర రూ. 18.29 లక్షలు, ఆర్‌టీఓ ఛార్జీలు రూ. 1.86 లక్షలు, ఇన్సూరెన్స్ ప్రీమియం రూ. 34,644 కలుపుకుని మొత్తం రూ. 20.50 లక్షలను వాపసు చేయాలని ఆదేశించింది. ఈ తరహా వివాదంలో దేశంలోనే వెలువడిన తొలి తీర్పు ఇదే కావడం విశేషం.

## మయన్మార్ తీరంలో ఘోర ప్రమాదం

- రెండు పడవలు బోల్తా 500 మందికిపైగా దుర్మరణం



**రఖైన్, జులై 16:** మయన్మార్ తీరంలోని బంగాళాఖాతంలో రోహింగ్యా శరణార్థులతో వెళ్తున్న రెండు పడవలు బోల్తా పడి 500 మందికి పైగా మరణించినట్లు ఐక్యరాజ్యసమితి గురువారం ప్రకటించింది. మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం నుంచి బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాలకు ప్రయాణిస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్టు తెలిపింది. ఇటీవలి కాలంలో జరిగిన అత్యంత ఘోరమైన పడవ ప్రమాదాల్లో ఇది ఒకటని ఐరాస పేర్కొంది. భారీ ప్రాణనష్టం పట్ల అంతర్జాతీయ వలసదారుల సంస్థ (ఐఓఎం), ఐక్యరాజ్యసమితి శరణార్థుల హై కమిషనర్ (యూఎన్‌హెచ్‌సీఆర్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. జులై మొదటి వారంలో జరిగిన ఈ ఘటనలో బాధితుల గురించి కచ్చితమైన వివరాలు అందుబాటులో లేవని ఐరాస వివరించింది.

రుతుపవన వర్షాలు, ప్రతికూల వాతావరణం కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలిపింది. ప్రాథమిక నివేదికల ప్రకారం.. శరణార్థులతో మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం నుంచి జూన్ చివరి వారం ఈ పడవలు బయలుదేరాయి. ఇందులోని ప్రయాణికులు బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాలకు చెందినవారని భావిస్తున్నారు. దాదాపు 250 మందితో వెళ్తున్న పడవల్లో ఒకటి.. తీరం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే సంబంధాలు కోల్పోయింది.అలాగే, జులై 8న మయన్మార్ అయేయార్వాడి నది తీరంలో 280 మందితో ప్రయాణిస్తున్న మరో పడవ బోల్తా పడినట్లు సమాచారం. రుతుపవనాలు, తుఫాన్ల కారణంగా బంగాళాఖాతంలో ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో రోహింగ్యాలు అరుదుగా ప్రయాణిస్తుంటారు. ఇలాంటి సమయంలో ఈ ఘోరమైన విపత్తు సంభవించింది. రుతుపవనాల కారణంగా ఆ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు, విస్తృతమైన వరదలతో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారి ఉండొచ్చని ఐక్యరాజ్యసమితి సంస్థలు పేర్కొన్నాయి.

మయన్మార్ రఖైనా రాష్ట్రంలో తీవ్ర హింస, పేదరికం నుంచి తప్పించుకునే ప్రయత్నాల్లో భాగంగా రోహింగ్యా శరణార్థులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సైనిక అణచివేతతో ఆ దేశం నుంచి పారిపోయి వచ్చిన సుమారు 12 లక్షల మంది బంగ్లాదేశ్‌లోని కిక్కిరిసిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. మయన్మార్‌లో ఉన్నవారు తీవ్రమైన ఆంక్షలతో నిర్బంధ శిబిరాల్లో నే జీవించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. బంగాళాఖాతం , అండమాన్ సముద్రంలోని ఈ మార్గం ఇటీవలి సంవత్సరాలలో చిన్నారులు, గర్భిణీలు సహా వేలాది మంది రోహింగ్యాల ప్రాణాలను బలితీసుకుంది. ఐరాస శరణార్థుల సంస్థ ప్రకారం.. గతేడాది ఈ ప్రమాదకర ప్రయాణానికి ప్రయత్నించిన 6,500 మందికి పైగా రోహింగ్యాల్లో దాదాపు 900 మంది మరణించారు లేదా గల్లంతయ్యారు. ఇలాంటి ప్రయాణాల చరిత్రలో ఇదే అత్యంత ఘోరమైన ఏడాది. ప్రపంచం ప్రధాన శరణార్థుల సముద్రయానాల్లో ఈ మార్గంలోనే ప్రస్తుతం అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని యూఎన్‌హెచ్‌ఆర్సీ ఆందోళన వ్యక్తం చేసింది.

## అయోధ్య విరాళాలపై గళమెత్తుతాం

- పార్లమెంటు వేదికగా కేంద్రాన్ని నిలదీస్తాం
- కాంగ్రెస్ సీనియర్ ఎంపీ జైరాం రమేశ్



**న్యూఢిల్లీ, జులై 16 (ఎ.ఎం.ఎస్):** శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో అయోధ్య విరాళాల స్కాంపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత ఎంపీ జైరాం రమేష్ అన్నారు. అయోధ్యలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు సృష్టించిన కుంభకోణం అంశాన్ని తాము ఖచ్చితంగా లేవనెత్తుతాము, నీట్ యూజీ2026 పేపర్ లీక్ వ్యవహారం, విద్యా విధానానికి సంబంధించిన ఆందోళనలను కూడా కాంగ్రెస్ లేవనెత్తుతుందని ఆయన తెలియజేశారు. ఈ20 ఇథనాల్ వ్యవహారంపై ఖచ్చితంగా చర్చను కోరతామన్నారు. అదే విధంగా చైనా, అమెరికాలతో సంబంధాలు, పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో సహా భారతదేశ విదేశాంగ విధానంపై కూడా సభలో చర్చ జరగాలని డిమాండ్ చేస్తామన్నారు. 'చైనా, అమెరికా, పశ్చిమాసియాతో ఇండియా సంబంధాలపై చర్చించాల్సిన అవసరం ఉందని, గత ఒకటి రెండు నెలలుగా పశ్చిమాసియాలో పరిస్థితులు క్షీణిస్తున్నాయి. అమెరికా సహకారంతో పాకిస్థాన్ పోషిస్తున్న కొత్త పాత్ర మన విదేశాంగ విధానానికి ఖచ్చితంగా ఒక పెద్ద షాక్ లాంటిది, దీనిపై పార్లమెంటులో చర్చ జరగాలి," అని ఆయన అన్నారు. "ప్రతిపక్షం లేవనెత్తిన అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం చెబుతుంది, కానీ సమావేశాల్లో కేవలం బిల్లులు మాత్రమే ఆమోదించబడతాయి - ప్రతిపక్షం లేవనెత్తిన అంశాలపై చర్చ మాత్రం ఎప్పుడూ జరగదు అనేది మా అనుభవం," అని ఢిల్లీ మీడియా సమావేశంలో చెప్పారు. కాగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై 20 నుండి ఆగస్టు 13 వరకు జరగనున్నాయి.

అంతకుముందు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ అధ్యక్షతన గురువారం ఒక వ్యూహాత్మక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఇతర పార్టీ నాయకులు హాజరయ్యారు. శీతకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదిసే అంశాలపై సుదీర్ఘ చర్చలు సాగించారు. ఈ మేరకు మల్లికార్జున ఖర్గే ఎక్స్ వేదికగా వెల్లడించారు.



## టీఎంసీ ఎంపీ రుక్మిణి మల్లిక్ రాజీనామా

- రాజ్యసభ చైర్మెన్‌కు అందజేత

**కలకత్తా, జులై 16 (ఎ.ఎం.ఎస్):** టీఎంసీ అధినేత మమతా బెనర్జీకి మరో రాజ్యసభ ఎంపీ రుక్మిణి మల్లిక్ (కోయెల్ మల్లిక్) షాక్ ఇచ్చారు. టీఎంసీకి, రాజ్యసభ సభ్యత్వానికి రుక్మిణి మల్లిక్ గురువారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆమె సమర్పించారు. దీంతో రాజ్యసభ నుంచి వైదొలిగిన నాలుగో టీఎంసీ ఎంపీగా రుక్మిణి నిలిచారు. ఇప్పటికే ఆ పార్టీ నుంచి సుఖేందు శేఖర్ రాయ్, ప్రకాశ్ చిక్ బరైక్, సుష్మితా దేబ్ తమతమ రాజ్యసభ ఎంపీ పదవులకు రాజీనామా చేశారు.బెంగాల్ ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఓ కొత్త ప్రయాణానికి ఆరంభమని, ఉత్తమంగా పని చేసేందుకు ప్రయత్నిస్తానని రుక్మిణి చెప్పుకొచ్చారు. రుక్మిణి మల్లిక్.. కోయెల్ మల్లిక్ పేరుతో బెంగాలీ చిత్ర పరిశ్రమలో అగ్రశ్రేణి నటి. టాలీక్వీన్‌గా ప్రసిద్ధి చెందిన రుక్మిణి రెండు దశాబ్దాలకు పైగా నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. 2023లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆమెకు మహానాయక్ సమ్మాన్‌ను కూడా ప్రదానం చేసింది. అనంతరం టీఎంసీ పార్టీ ఆమెను రాజ్యసభకు నామినేట్ చేసింది.

## ఏసీబీకి చిక్కిన జీఎస్టీ ఆఫీసర్



**లక్నో, జులై 16(ఎ.ఎం.ఎస్):** యూపీలోని వారణాసిలో జీఎస్టీ అధికారిణి అంబికా సింగ్, ఓ వ్యాపారవేత్త నుంచి రూ.50వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జీఎస్టీ ఫైల్స్ క్లియర్ చేసేందుకు ఆమె లంచం అడిగినట్లు సమాచారం. పట్టుబడిన సమయంలో ఆమె పారిపోయేందుకు ప్రయత్నించగా, నలుగురు మహిళా కానిస్టేబుళ్లు ఆమెను అడ్డుకున్నారు. 'నన్ను ఇరికించారు. నేను తప్పు చేయలేదు. కాపాడండి' అని ఆమె ప్రాధేయపడినప్పటికీ, స్థానికులు పట్టించుకోలేదు. ఈ వీడియో వైరల్ అవుతోంది.

## షేక్ హసీనా ప్రకటనను స్వాగతించిన బంగ్లాదేశ్

- అయితే విచారణను ఎదుర్కోవాల్సిందే
- ఏడాది చివరి నాటికి స్వదేశానికి



**ఢాకా, జులై 16:** స్వదేశానికి తిరిగి రావాలనుకుంటున్నట్టు మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా చేసిన ప్రకటనను బంగ్లాదేశ్ ప్రభుత్వం స్వాగతించింది. అయితే, మరణశిక్ష పడిన ఖైదీగా ఆమె న్యాయవిచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఆగస్టు 2024లో విద్యార్థుల ఉద్యమంతో షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కూలిపోగా.. ఆమె దేశం విడిచి పారిపోయి భారత్‌కు వచ్చి తలదాచుకున్న సంగతి తెలిసిందే. తన పార్టీని తిరిగి బలోపేతం చేసుకునేందుకు ఈ ఏడాది చివరి నాటికి స్వచ్ఛందంగా హసీనా బంగ్లాదేశ్‌కు వచ్చేందుకు సిద్ధమైనట్టు ఆమె సన్నిహిత వర్గాలు గతవారం వెల్లడించాయి.

ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రెహమాన్ ప్రధాన సలహాదారు జహీద్ ఉర్ రెహమాన్ స్పందించారు. మీడియా బ్రీఫింగ్‌లో మాట్లాడుతూ... విద్యార్థులపై ఆమె ప్రభుత్వం క్రూరమైన అణచివేత, మానవాళికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలపై విచారణను ఎదుర్కోవాలని షేక్ హసీనాకు ఆయన సవాల్ విసిరారు. ''బంగ్లాదేశ్‌కు తిరిగి రావాలనే ఆమె నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాం.. ఎందుకంటే ఆమె చేసిన నేరాలకు గాను మరణశిక్ష అమలు కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారు'' అని పేర్కొన్నారు. 'ఆమె తనను తాను రక్షించుకోడానికి ప్రపంచంలోనే అత్యుత్తమ లాయర్లను ఢాకాకు రప్పించుకోవచ్చు' అని అన్నారు. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్‌లో జరిగే విచారణ పారదర్శకంగానే ఉంటుందని, దానిని పరిశీలకులు పర్యవేక్షించవచ్చని, వీడియో కవరేజ్ ద్వారా ప్రసారం చేయవచ్చని రెహమాన్ అన్నారు. హసీనాకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును కోర్టు సవరించడం లేదా ఆమెను నిర్దోషిగా విడుదల చేసినా తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆమె తిరిగి రావాలనే ప్రణాళికపై ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి లేదని కూడా ఆయన తెలిపారు.

బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజిబుర్ రెహమాన్ కుమార్తె అయిన హసీనా.. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా యువత చేపట్టిన వీధి పోరాటంతో పదవీచ్యుతురాలయ్యారు. 2010లో అవామీ లీగ్ ప్రభుత్వ హయాంలో ఏర్పడిన ట్రైబ్యునల్ తీర్పులపై గతంలో కూడా స్టేలు విధించడం లేదా వాటిని రద్దు చేయడం జరిగిందని రెహమాన్ పేర్కొన్నారు. 'ఆమె తిరిగి రావడానికి విధానపరమైన సమస్యలు అడ్డంకి కావు.. ఈ విషయంపై ఢాకాతో సంప్రదించిన తర్వాత ఢిల్లీ ప్రభుత్వం ఏర్పాట్లు చేసుకోవచ్చు'' రెహమాన్ అన్నారు.

2024లో జరిగిన నిరసనలపై ఆమె ప్రభుత్వం జరిపిన క్రూరమైన అణచివేతకు సంబంధించి, 'మానవత్వానికి వ్యతిరేక నేరాల' ఆరోపణలపై గత ఏడాది నవంబర్‌లో ఢాకాలోని ఒక ప్రత్యేక ట్రిబ్యునల్ హసీనాకు మరణశిక్ష విధించింది. అయితే, మరణశిక్ష, క్రిమినల్ చర్యలు, ఆరోపణలను 'రాజకీయ ప్రేరేపితమైనవి'గా హసీనా కొట్టిపారేశారు. ఈ తీర్పు తర్వాత ఆమెను అప్పగించాలని భారత్ ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ కోరుతోంది.

మరోవైపు, హసీనా స్వదేశానికి వెళ్లాలనే ప్రణాళికలపై భారతదేశం జాగ్రత్తగా స్పందిస్తూ, ఈ విషయంలో తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని పేర్కొంది. ''ఈ విషయంలో మా వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. అప్పగింతకు సంబంధించిన ఏ విషయమైనా చట్టపరమైన అంశమే దానికి అనుగుణంగానే వ్యవహరిస్తాం'' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు.

షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాల్లో అనిశ్చితి ఏర్పడింది. మొహమ్మద్ యూనస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హయాంలో క్షీణించిన సంబంధాలను తిరిగి పునరుద్ధరించే ప్రయత్నాలు ఇరు దేశాలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ కొత్త ప్రధాని ప్రమాణస్వీకారానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా భారత్ ప్రభుత్వం తరఫున హాజరయ్యారు.

## అటూ ఇటూ దాడులే దాడులు

- పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం
- చమురు ధరలు మరింత పైపైకి

**టెహ్రాన్, జులై 16:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇప్పుడప్పుడే చల్లారేలా కన్పించడం లేదు. అమెరికా సైన్యం మంగళవారం వరుసగా నాలుగో రోజు రాత్రి కూడా ఇరాన్‌పై దాడులు చేసింది. ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనాన్ని విధిస్తున్నట్లు దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తర్వాత అమెరికా సేనలు దాడులను ఉధృతం చేశాయి. మరోవైపు ఇరాన్ కూడా ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. సముద్రయాన కారిడార్లపై పెత్తనం కోసం అమెరికా ప్రయత్నిస్తే మరిన్ని ఇంధన మార్గాలను మూసివేస్తానని హెచ్చరించింది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ దళాలు బుధవారం జోర్డాన్, కువైట్, బహ్రైన్‌పై విరుచుకుపడ్డాయి. జోర్డాన్‌లోని అజ్రక్ వైమానిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. గల్ఫ్‌లోని అమెరికా సైనిక ఆస్తులపై ప్రతీకారం తీర్చుకుంటానని ఇరాన్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఇరాన్ కనుక చర్చలకు రాకపోతే వచ్చే వారం దాని విద్యుత్ ప్లాంట్లను, బ్రిడ్జిలను ధ్వంసం చేస్తానని ట్రంప్ బెదిరించారు. 'చివరి వరకూ ఇంధన లక్ష్యాల జోలికిపోను. అమెరికా దాడుల్లో ఇప్పటి వరకూ 30 మంది పౌరులు చనిపోయారని ఇరాన్ ప్రభుత్వం సమాచారం అందించగా ఓ సైనిక స్థావరంపై జరిగిన దాడిలో ఏడుగురు సిబ్బంది మరణించారని, అనేక మంది గాయపడ్డారని టెహ్రాన్ మీడియా సంస్థ తస్నిమ్ తెలిపింది. బంపర్‌లోని సైనిక స్థావరంలోని అతిథి గృహం, గార్డు పోస్ట్‌లు, నివాస ప్రాంగణాలపై మంగళవారం రాత్రి అమెరికా దళాలు 13 క్షిపణులను ప్రయోగించాయని వివరించింది. ఇరాన్ క్షిపణి - డ్రోన్ కేంద్రాలు సహా హార్ముజ్ సమీపంలోని అనేక సైనిక లక్ష్యాలపై అమెరికా దాడులు చేసింది. హోవేజెహ్ నగరంలో ఉన్న గోధుమ నిల్వ కేంద్రాన్ని కూడా అమెరికా వదలలేదు.

.బిల్లుకు అనుకూలంగా 50 ఓట్లు, వ్యతిరేకంగా 46 ఓట్లు వచ్చినప్పటికీ వంద మంది సభ్యులున్న సెనెట్ నుంచి బిల్లు ముందుకు పోవాలంటే 60 ఓట్లు అవసరమవుతాయి. బిల్లును రిపబ్లికన్ సభ్యులందరూ బలపరిచారు. పెంటగాన్ భారీ బడ్జెట్‌కు ఆమోదం తెలిపితే ఇరాన్ యుద్ధాన్ని సమర్థించినట్లు అవుతుందని డెమొక్రాట్లు అభిప్రాయపడ్డారు. అమెరికా ప్రజల కోసం ఉద్దేశించిన సామాజిక కార్యక్రమాలకు కోత పెడుతూ సైనిక బడ్జెట్‌ను ఒకటిన్నర ట్రిలియన్ డాలర్లకు పెంచాలన్న ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాలను కూడా వారు వ్యతిరేకించారు. ఈ మొత్తానికి అదనంగా బడ్జెట్ రీకన్సిలియేషన్ ప్రక్రియ కింద మరో 350 బిలియన్ డాలర్లు ఇవ్వాలని కాంగ్రెస్‌ను ట్రంప్ కోరారు. దీనికి కాంగ్రెస్ ఓకే చెబితే డెమొక్రాట్ల మద్దతు అవసరం లేకుండానే నిధులు మంజూరు అవుతాయి.

పశ్చిమాసియాలో చమురు ఎగుమతులు చేస్తే అన్ని దేశాలు కలిసే చేయాలని.. లేదంటే ఎవరూ చేయకూడదని ఇరాన్ స్పష్టం చేసింది. బహ్రెయిన్ లోని యూఎస్ నేవీ స్థావరంపై ఐఆర్‌జీసీ దాడులు చేసిన అనంతరం ఈ ప్రకటన వెలువడింది. తమను కాదని ముందుకు వెళ్తే.. అమెరికా మిత్రదేశాల చమురు, గ్యాస్ ఎగుమతి మార్గాలను కూడా లక్ష్యంగా చేసుకుంటా మని.. పశ్చిమాసియా నుంచి చమురు, గ్యాస్ ఎగుమతుల మొత్తాన్ని ఆపుతామని హెచ్చరించింది.

'హార్ముజ్ జలసంధిపై నియంత్రణ సాధించామని చెబుతూ.. అమెరికా నిన్న రాత్రి హిందూ మహా సముద్రంలో సముద్రపు దొంగలను మోహరించింది. నౌకల రాకపోకలకు మార్గాలను మూసివేసి.. చమురు, గ్యాస్‌లను ప్రపంచానికి అందకుండా చేసింది. దీనివల్ల ఆ దేశ ఆర్థిక ప్రత్యర్థుల ప్రయోజనాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. వారి దుర్మార్గాలకు తగిన బుద్ధి చెప్పడానికి మా దళాలు బహ్రెయిన్‌లోని 5వ ఫ్లీట్ బేస్‌పై విజయవంతంగా దాడి చేశాయి. ఈ దాడుల్లో ఎన్ఎస్ఐ మేనేజ్‌మెంట్ సెంటర్, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు ధ్వంసమయ్యాయి. పశ్చి మాసియాలో వ్యాపారం చేస్తే అందరూ కలిసే చేయాలి. లేదంటే ఎవరూ చేయకూడదు' అని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. ఓ వైపు అమెరికాఇరాన్‌లు పరస్పర దాడులు చేసుకుంటుంటే.. మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో గాజాలోని ఓ కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

ఇతర దేశాలపై దాడులు చేయడానికి ఇరాన్‌కు పలు చైనా కంపెనీలు సహకరిస్తున్నాయని ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి మైక్ వాల్ట్జ్ ఆరోపించారు. ఈ విషయంలో చైనా ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదన్నారు. హూతీలపై ఆయుధాల నిషేధాన్ని విధించిన ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని కూడా పలు చైనా కంపెనీలు, ఇతర సంస్థలు ఉల్లంఘించాయని పేర్కొన్నారు.అమెరికా, దాని మిత్రదేశాలకు ఉపయోగపడుతున్న అన్ని ఎగుమతి కారిడార్లను మూసేస్తానని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) హెచ్చరికలు జారీ చేసింది. ఐఆర్‌జీసీ దళాలు ఇప్పటికే హార్ముజ్ జలసంధిని మూసేశాయి. తాను నిర్దేశించిన మార్గాలలో కాకుండా ఇతర కారిడార్లలో ప్రయాణం సాగిస్తున్న నౌకలపై దాడులు చేస్తున్నాయి. గత వారం రోజులలో ఇరాన్ ఏడు నౌకలపై దాడులు చేసిందని, ఈ దాడులలో 12 మంది సిబ్బంది చనిపోవడమో లేదా గాయపడడమో జరిగిందని అమెరికా ఆరోపించింది. ఇదిలావుండగా హౌతీలతో బాబ్ ఎల్ మందెబ్ జలసంధిని మూసివేయించాలని ఇరాన్ యోచిస్తోంది. అదే జరిగితే ఇంధన సరఫరాలకు తీవ్ర విఘాతం కలుగుతుంది.

## త్రిభాషా సూత్రంపై భిన్నాభిప్రాయాలు

- దీనిపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెరుతుందంటూ ఆందోళన



**న్యూఢిల్లీ, జులై 16 (ఎ.ఎం.ఎస్):** నూతన జాతీయ విద్యావిధానం 2020లో భాగంగా త్రిభాషా సూత్రం అమలుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) కరిక్యులమ్‌లో భాగంగా తొమ్మిదో తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు గురువారం కీలక వ్యాఖ్యలు చేసింది. 9వ తరగతి స్థాయిలో మూడో భాషను ప్రవేశపెట్టడం వల్ల బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులపై అనవసరమైన ఒత్తిడిని పెరుగుతుందని సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. దీనికి బదులుగా ఐదో లేదా ఆరో తరగతిలో ఏదైనా కొత్త భాషను ప్రవేశపెట్టాలని సూచించింది. ప్రతి జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాల (జేఎన్‌వీ) ఏర్పాటుకు వీలు కల్పించాలని మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై విచారణ సందర్భంగా జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన దిసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ పాఠశాలల్లో తిభాషా సూత్రం అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు.. జేఎన్‌వీల ఏర్పాటుకు నిరాకరిస్తోంది.

ఈ కేసులో త్రిభాషా విధానం చెల్లుబాటును ప్రత్యక్షంగా పరిగణనలోకి తీసుకోనప్పటికీ, మూడో భాషను ప్రవేశపెట్టే సమయంపై జస్టిస్ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. త్రిభాషా విధానంపై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు వేర్వేరు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు విచారణలో ఉండటం గమనించదగ్గ అంశం. ఈ విధానం అమలుపై స్టే ఇవ్వడానికి నిరాకరించిన ధర్మాసనం.. వచ్చే వారం విచారణకు జాబితా చేసింది.విచారణ సందర్భంగా, తమిళనాడు ప్రభుత్వ న్యాయవాది.. తమ అభ్యంతరం ప్రధానంగా త్రిభాషా విధానానికి సంబంధించినదని వివరించారు. అయితే, ఈ విధానం హిందీని మూడో భాషగా తప్పనిసరి చేయదని జస్టిస్ నాగరత్న స్పష్టం చేశారు. 'స్థానిక భాషను బోధించాలి, ఆంగ్లాన్ని బోధించాలి, ఏదైనా మూడో భాషను బోధించాలి. అందులో హిందీ అని చెప్పలేదు'' అని ఆమె వ్యాఖ్యానించారు. ప్రతివాది తరపున హాజరైన లాయర్ జి. ప్రియదర్శిని.. ఏ రాష్ట్రంపైనా ఏ భాషనూ రుద్దకూడదని జాతీయ విద్యా విధానం స్పష్టంగా చెబుతోందని ఎత్తి చూపారు. దీనికి జస్టిస్ నాగరత్న స్పందిస్తూ... 'మీకు హిందీ వద్దు, కానీ సంస్కృతం అయితే సమస్య ఏమిటి?' అని ప్రశ్నించారు. ఈ క్రమంలో మూడో భాష తొమ్మిదో తరగతిలోనే తప్పనిసరి చేశారని తమిళనాడు ప్రభుత్వ తరఫున న్యాయవాది సమాధానం ఇచ్చారు. దీంతో న్యాయమూర్తి ''అది చాలా తప్పు.. తొమ్మిదో తరగతి చాలా ఒత్తిడితో కూడుకున్నది. ఆ తరగతిలో కొత్త భాషను ఎందుకు పరిచయం చేస్తున్నారు? ఆరో తరగతిలోనే పరిచయం చేయాలి కదా?'' అని అన్నారు. ''అలాంటి సన్నద్ధత మాకే ఉన్నప్పుడు, మరి నేటి విద్యార్థుల సంగతేంటి? 9వ తరగతిలో కొత్త భాషను ప్రారంభించొద్దు. 6వ తరగతిలోనే ప్రారంభించండి... నేను నా అనుభవాన్ని గుర్తుచేసుకుంటున్నాను'' అని సూచించారు. ఇదే సమయంలో తమిళనాడు ప్రభుత్వానికి సైతం కేవలం కేంద్రం నుంచి వచ్చాయన్న కారణంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను తిరస్కరించవద్దని సలహా ఇచ్చారు.

## పాక్‌లో ఆత్మాహుతి దాడి

* 14 మంది పోలీసులు మృతి



**ఇస్లామాబాద్, జులై 16:** పాకిస్థాన్‌లోని బన్ను జిల్లా మిర్‌యాన్ పోలీస్ స్టేషన్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 14 మంది పోలీసులు మృతి చెందినట్లు స్థానిక మీడియా తెలిపింది. దాడి అనంతరం భద్రతా బలగాలు, దుండగుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో పలువురు పోలీసులు గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన అనంతరం భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు 'ఇత్తెహాద్ ఉల్ ముజాహిదీన్' అనే ఉగ్రవాద సంస్థ ప్రకటించినట్లు సమాచారం.

## న్యూజిలాండ్‌లో భూకంపం

- ప్రజలకు హెచ్చరికలు

**వెల్లింగ్టన్, జులై 16:** న్యూజిలాండ్‌లోని దక్షిణ ద్వీపంలో టె అనౌ పట్టణ సమీపంలో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. భూకంప కేంద్రం టె అనౌకు ఉత్తరాన సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. యూఎస్‌జీఎస్, జీఎఫ్‌జడ్ సంస్థలు భూకంప తీవ్రతను 5.9గా వెల్లడించాయి. భూమికి 50 కిలోమీటర్లకు పైగా లోతులో భూకంపం సంభవించింది. ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ప్రాణ, ఆస్తి నష్ట వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. సునామీ హెచ్చరికల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరించింది.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**హనుమకొండ, జూలై 16 (వుదయం జిల్లా ప్రతినిధి):**



ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, అధ్యాపకులు నాణ్యమైన బోధన అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. గురువారం ఆమె వడ్డేపల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించడంతో పాటు, సుబేదారిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఇన్-సర్వీస్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు.కళాశాల సందర్శనలో భాగంగా విద్యార్థినులకు అందిస్తున్న బ్రేక్‌ఫాస్ట్ (మైసూర్ బోండా) నాణ్యతను పరిశీలించి, వారితో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం తరగతి గదులను సందర్శించి ఎంపీసీ విద్యార్థినులకు బోర్డుపై ఫిజిక్స్ ప్రశ్నలు రాసి వారి అవగాహనను పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధించాలని, ఆన్‌లైన్ 'ఫిజిక్స్ వాలా' తరగతులను సద్వినియోగం చేసుకుంటూ నీట్, జేఈఈ వంటి జాతీయ పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా విద్యార్థినులను తీర్చిదిద్దాలని ఆదేశించారు.అనంతరం సుబేదారి హైస్కూల్‌లో ఉపాధ్యాయుల శిక్షణను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల భావి జీవితానికి పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయులు బలమైన పునాది వేయాలన్నారు. తరగతి గదిలోకి వెళ్లే ముందే ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని, విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలతో పాటు ప్రస్తుత ఆధునిక సాంకేతికత అయిన కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ – AI) వినియోగంపై అవగాహన పెంపొందించాలని సూచించారు.

ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను, కిచెన్ షెడ్ పరిశుభ్రతను తనిఖీ చేసి, విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అజ్మీర గోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ మన్మోహన్, ప్రిన్సిపాల్ కవిత, ఎంఈఓ నెహ్రూ నాయక్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేడారం, మల్లూరు క్షేత్రాలను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయాలి: మంత్రి సీతక్క

**రహదారుల విస్తరణకు, మౌలిక వసతులకు ప్రాధాన్యం**

**'ఒక మొక్కతో ములుగులోకి అడుగుపెట్టండి' - మంత్రి పిలుపు**

**కలెక్టర్, ఎస్పీలతో కలిసి అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలన**

**ములుగు/తాడ్వాయి/మంగపేట, జూలై 16 (వుదయం ప్రతినిధి):**



మేడారం మహా జాతరకు విచ్చేసే కోట్లాది మంది భక్తులకు మరియు మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని దర్శించుకునే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను, మల్లూరు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మేడారం వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా మేడారం—తాడ్వాయి, పస్రా—మేడారం, చిన్నబోయినపల్లి—కొండాయి—ఊరట్టం రహదారుల విస్తరణకు త్వరితగతిన అనుమతులు సాధించి పనులు ప్రారంభించాలన్నారు. జంపన్న వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, దీనివల్ల ఏడాది పొడవునా పుణ్యస్నానాలకు నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో డ్రైనేజీ పనులు వేగవంతం చేయాలని, పారిశుధ్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇక్కడి చారిత్రక వైభవం, చింతామణి జలధార విశిష్టతను ప్రతిబింబించేలా మాస్టర్ ప్లాన్ డిజైన్లు రూపొందించాలని సూచించారు. ఇప్పటికే రూ. 50 కోట్లతో రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం లభించిందని, రాబోయే పుష్కరాల నాటికి ఉపాలయాల అభివృద్ధిని పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఆయన ఇక్కడ పర్యటించే అవకాశం ఉందన్నారు.వనమహోత్సవంలో భాగంగా మేడారం, మల్లూరుల్లో మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఒక మొక్కతో ములుగులోకి అడుగుపెట్టండి... ఒక మొక్కతో దేవుణ్ణి దర్శనం చేసుకోండి... ఒక మొక్కతో మీ కోరికలను కోరుకోండి..." అనే నినాదంతో ప్రతి భక్తుడు జిల్లాకు వచ్చేటప్పుడు ఒక మొక్కను తెచ్చి నాటాలని పిలుపునిచ్చారు. అడవుల్లో జామ, మామిడి వంటి పండ్ల మొక్కలు నాటడం ద్వారా వన్యప్రాణులకు ఆహారం లభిస్తుందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సమ్మక్క-సారలమ్మ దర్శనం, జిల్లా అభివృద్ధి పైలాన్, నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో, డీఎఫ్‌వో వికాస్ మీనా, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ప్రజాప్రతినిధులు, ఆలయ పూజారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3లోపు ఓటరు జాబితా సవరణకు శతశాతం పూర్తి లక్ష్యం: కలెక్టర్

**నల్గొండ, జూలై 16:**



జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆగస్టు 3లోపు శతశాతం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సర్ ప్రక్రియ పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో ఓటర్లకు శతశాతం ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 78 శాతం మ్యాపింగ్, డిజిటలైజేషన్ పూర్తైందని, రానున్న నాలుగు నుంచి ఐదు రోజుల్లో దీనిని 92 శాతానికి చేర్చాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఎన్నికల సంఘం సర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో, ఈలోగా శతశాతం మ్యాపింగ్, డిజిటలైజేషన్ పూర్తయ్యేలా అన్ని రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ప్రతినిధుల ద్వారా సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను పంపిణీ చేయడంతో పాటు వాటిని పూరించడంలో ప్రజలకు సహాయం చేస్తున్నారని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసి, వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈఆర్‌వోలు క్షేత్ర స్థాయి ప్రక్రియను పూర్తి చేశారని, గుర్తింపు కేంద్రాలతో పాటు మండల స్థాయిలోని ఎంఆర్వో కార్యాలయాల్లో కూడా బీఎల్‌వోలకు అవసరమైన సహకారం అందిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో ఇప్పటి వరకు 10 లక్షల మ్యాపింగ్‌లు పూర్తయ్యాయని, మరో 54 వేల మ్యాపింగ్‌లు పూర్తి చేయాల్సి ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఇంకా 344 ఓట్ల గుర్తింపు పెండింగ్‌లో ఉందని తెలిపారు. పెండింగ్ మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియ పూర్తైతే డబుల్ ఓటింగ్‌కు అవకాశం తగ్గుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల ఓట్లను కూడా ఇంటింటికీ వెళ్లి నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి క్వాలిటీ అధికారులను నియమించి వెరిఫికేషన్ నిర్వహిస్తున్నామని, మరో ఐదు రోజుల్లో జిల్లాలో 92శాతం మ్యాపింగ్ పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు సర్ ప్రక్రియలో బీఎల్‌వోలు సమర్థవంతంగా పనిచేస్తూ మ్యాపింగ్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారని అభినందించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముంతాజ్ అలీ, బీఆర్ఎస్ నాయకుడు బక్క పిచ్చయ్య, బీజేపీకి చెందిన లింగస్వామి, ఆప్ ఆద్మీ పార్టీకి చెందిన అన్సారి, సీపీఎం నాయకుడు నర్సిరెడ్డి, టీడీపీ నాయకుడు అన్నా రవి, ఎన్సీపీకి చెందిన రఫీ, బీఎస్పీ నాయకుడు రవిశంకర్‌తో పాటు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. అవసరమైతే ఇదే ఫార్మాట్‌లో ఇక నుంచి ప్రతి ప్రెస్ నోట్‌ను నేరుగా పత్రికా శైలిలో సిద్ధం చేస్తాను.

## గోదావరి జలాలపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక

**చివరి ఆయకట్టు వరకు నీరందించడమే లక్ష్యం**

**ప్రజా ప్రభుత్వంలో పైసా వృథా కాకుండా 'సీతారామ' పూర్తి**

**సీతారామ ప్రాజెక్టుపై క్షేత్రస్థాయి సమీక్ష**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ఖమ్మం వుదయం బ్యూరో జూలై 16**



గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని గ్రావిటీ, లిఫ్ట్ ద్వారా గరిష్టంగా వినియోగంలోకి తీసుకురావాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించి ముందుకు వెళుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంగా చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, సీతమ్మ సాగర్ మల్టీపర్పస్ ప్రాజెక్టుని మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయంగా వస్తున్న వాతావరణ మార్పులు, విపత్కర పరిస్థితులను తట్టుకునేలా ముందే ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. మూడు రోజుల క్రితం దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సమ్మక్క బారేజ్ బ్యాక్ వాటర్ నుంచి నీటిని పూర్తి స్థాయిలో లిఫ్ట్ చేయడం కోసం అన్ని పంపులను ఆన్ చేయడమే కాకుండా, అక్కడ ఉన్న దాదాపు 12 జిల్లాల్లో, 17 నియోజకవర్గాలు, 22 రిజర్వాయర్లను నింపే కార్యక్రమానికి స్వయంగా అక్కడే ఉండి రివ్యూ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇవాళ సీతారామ ప్రాజెక్ట్ వద్దకు కూడా వచ్చి రివ్యూ నిర్వహించి, ఎక్కడికక్కడే ఆదేశాలు ఇస్తూ పనులు వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా ఇక్కడికి రావడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో గోదావరి నదిపై ఉన్న ఈ ప్రాజెక్ట్‌ను త్వరితగతిన పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఆనాడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోదావరి జలాలను జిల్లా రైతులకు అందించాలనే ఉద్దేశంతో లోతుగా అధ్యయనం చేసి రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులకు రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. అప్పుడు ఇదే స్థానం నుంచి పనులు ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆనాడు రాజీవ్ సాగర్ దుమ్ముగూడెం ప్రాజెక్ట్‌ను ₹1,681 కోట్లతో 2 లక్షల ఎకరాలకు నీరందించేలా ప్లాన్ చేశారని అన్నారు. గోదావరి – శబరి నదులు కలిసే ప్రాంతం రుద్రంకోట వద్ద ఇందిరా సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ₹1,824 కోట్లతో మరో 2 లక్షల ఎకరాలకు నీరందించేలా పనులు ప్రారంభించారని ఆయన చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా 4 లక్షల ఎకరాలకు ₹3,505 కోట్లతో నీరందించేలా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. రాష్ట్ర విభజనకు ముందే ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు ₹2,000 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కేవలం ₹1,505 కోట్లు ఖర్చు చేస్తే 4 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చే ఈ ప్రాజెక్టులను కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనతో రీడిజైనింగ్ చేసిందన్నారు. ఈ రీడిజైనింగ్ వల్ల సీతమ్మ సాగర్ బారేజ్‌తో కలుపుకుని దాదాపు ₹24,000 కోట్లకు ప్రాజెక్ట్ వ్యయాన్ని పెంచడం జాతిగిందని అన్నారు. అందులో దాదాపు ₹7,500 నుంచి ₹8,000 కోట్లు అదనంగా ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చిందని అన్నారు. పిసిసి అధ్యక్షుడుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ గా నేను సభలోనూ, బయట వివరాలతో సహా ఈ దోపిడీని ఎండగట్టామని అన్నారు. ఆనాడు రెండు ప్రాజెక్టులను కంప్లీట్ చేయమని చెప్పినా వినకుండా కేసీఆర్ ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ దాష్టీకాలను గమనించి ప్రజలుకాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేబినెట్ మొత్తం కలిసి ఈ ప్రాజెక్టులపై దీనిపై సుదీర్ఘంగా సమీక్ష చేసినట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే చాలా డబ్బు ఖర్చు పెట్టారు కాబట్టి ప్రాజెక్ట్‌ను ఆపడం సరికాదని, పూర్తి చేయాలని కేబినెట్ నిర్ణయించిందని అన్నారు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ లేకపోవడం, రిజర్వాయర్ల కెపాసిటీ సమస్యలను సరిదిద్దుతూ, సాగర్ కెనాల్‌తో లింక్ చేస్తూ రాజీవ్ కెనాల్‌ను యాడ్ చేయడం, వైరా రిజర్వాయర్, పాలేరు రిజర్వాయర్‌లను లింక్ కెనాల్స్, టన్నెల్స్ ద్వారా నింపే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉపముఖ్యమంత్రి చెప్పారు. సత్తుపల్లి వరకు నీళ్లు తీసుకెళ్లేలా పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ పనులను పూర్తి చేసేందుకు నెలవారి క్యాలెండర్‌ను ఏర్పాటు చేసుకొని సమీక్షలు నిర్వహిస్తూ పూర్తిచేసే దిశగా ముందుకు వెళుతున్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఇది ప్రజల ప్రభుత్వం. ఏ ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా, జరిగిన పనులను ముందుకు తీసుకు వెళుతూ.. ప్రయారిటైజ్ కింద తీసుకుని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం స్పష్టంగా ప్రకటించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలతో పాటు రోగులకు మంచి వాతావరణాన్ని కల్పించాలి: కలెక్టర్

**యాదాద్రి భువనగిరి జిల్లా.తేది:16.07.2026**



గురువారం మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్..ఆసుపత్రిలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, వైద్య సేవలు, పరిశుభ్రత, రోగులకు అందుతున్న సేవలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఇన్‌పేషెంట్ వార్డులను పరిశీలించిగా, వార్డుల్లోని బెడ్‌షీట్లు సరిగ్గా లేకపోవడం గమనించి సంబంధిత సూపర్‌వైజర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేసారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, బెడ్‌షీట్లను ఎప్పటికప్పుడు మార్చి శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. "బెడ్‌షీట్లు అపరిశుభ్రంగా ఉంటే రోగులు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు ఎలా వస్తారు" అంటూ వైద్యులు, సిబ్బందిని ప్రశ్నించారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఎంత మంది ఓపీ రోగులు వస్తున్నారు, వారికి ఏయే మందులు అందిస్తున్నారు, అవసరమైన రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రోగుల వివరాలు, చికిత్స, పరీక్షల సమాచారం అంతా ఈ-ఆరోగ్యం (e-Arogya) యాప్‌లో సకాలంలో నమోదు చేస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వివరాన్ని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నవీకరించాలని ఆదేశించారు.ఈ నెలలో ఎన్ని ప్రసవాలు (EDDలు) ఉన్నాయో, గర్భిణీ స్త్రీలను ఏ విధంగా ట్రాక్ చేస్తున్నారని ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్ని ప్రసవాలు జరిగాయి, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎన్ని ప్రసవాలు జరిగాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లిన గర్భిణీలు ఏ కారణాలతో వెళ్లారో కూడా ఆరా తీశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు, అత్యవసర వైద్య సేవలు, అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సిబ్బంది తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీలు, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం వైద్య సిబ్బంది బాధ్యత అని అన్నారు .ఆసుపత్రి పరిసరాలలో ఉన్న మంచి నీటి ట్యాంక్ వృధాగా నీరు నిలిచి ఉండటంతో వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చెసి ట్యాంక్ ని, ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయుంచాలని, వాటర్ ట్యాంక్ క్లీన్ చేసి వాడకంలోకి తీసుకవచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమాన్ని 100% పూర్తి చేసిన 5 పీఎస్ ల బిఎల్వోలకు సన్మానం..

**తాహసిల్దార్ నంగునూరి రమేష్**

**ఖానాపురం జూలై 16 (వుదయం ప్రతినిధి):**



జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ నమోదు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా ఉన్న 30 పిఎస్ కేంద్రాల్లోని 5 పిఎస్ కేంద్రాలలోని వందకు వందశాతం పూర్తి చేసిన బిఎల్వోలను తాహసిల్దార్ నంగునూరి రమేష్ తమ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మన మండలంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ నమోదు ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమాన్ని వందకు వందశాతం పారదర్శకంగా పూర్తి చేసిన పిఎస్ కేంద్రాలు 96 మనుబోతులగడ్డ బిఎల్వో బోడ సంతోష్, 101 రంగాపురం బిఎల్వో కత్తి కుమారస్వామి, 94 ఖానాపురం బిఎల్వో సూడి సునీత, 113 కొత్తూరు బిఎల్వో కాసు యాకయ్య, 116 ధర్మరావుపేట బిఎల్వో పల్లెపాటి రాణిలు వందకు వంద శాతం పూర్తి చేసిన బిఎల్వోలను అభినందిస్తూ మిగిలిన బిఎల్వోలు ఆయా గ్రామాలలోని సర్వేను పారదర్శకంగా త్వరగా గడువులోపు పూర్తి చేయాలని ఆయా పీఎస్ ల బిఎల్వోలకు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రాజారేణుక, ఏఎస్ఓ సుగుణ, సీనియర్ అసిస్టెంట్ వంశి చౌహన్, ఎమ్మార్ఐ గాయత్రి, ఏఆర్ఐ చేనుమల్ల స్వామి, జిపిఓలు అల్లే అనిల్, పుట్టపాక రమేష్, భువనగిరి నాగరాజ్, బక్కి వెంకటేశ్వర్లు, కొమ్ముక స్వప్న, హైమావతి, చింతకింది మహేందర్, ఆపరేటర్ చల్ల శివసాయి, సబార్డినేటర్స్ వీరయ్య, రవికుమార్, వీఆర్ఏ సంఘపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మెచ్చా హౌస్ అరెస్ట్

**దమ్మపేట/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజూలై 16 (వుదయం ప్రతినిధి ):**



రైతుల సమస్యలపై నిలదీస్తారన్న భయంతో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి,ఆర్, ఎస్,అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపుమేరకు నిరసనకు సిద్ధమైన అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించగా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ను దమ్మపేట (మండలం), తాటిసుబ్బన్న గూడెం (గ్రామం)లోని వారి నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్యేనని.ఉప ముఖ్యమంత్రితో సహా మంత్రుల దండు మణుగూరు వస్తుంటే, రైతుల సమస్యలపై ప్రశ్నిస్తారనే వణుకు ఎందుకు పట్టుకుందని.అధికారంలోకి రాకముందు ఆకాశం నుంచి అమృతం తెస్తామన్న కాంగ్రెస్ నాయకులు, తీరా గద్దెనెక్కాక రైతుల కష్టాలు అడిగితే పోలీసులతో అరెస్టులు చేయిస్తారా? అంటూ విరుచుకుపడ్డారు. ఓట్లు వేసిన పాపానికి ప్రజలకు మీరు ఇస్తున్న బహుమతి జైలు శిక్షలా?ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజ్యాంగంపై కంటే లాఠీలపైనే నమ్మకం ఎక్కువైనట్లుందని.పోలీసులను అడ్డుపెట్టుకుని పాలించడానికి నువ్వు ముఖ్యమంత్రివా? లేక నియంతవా రేవంత్ రెడ్డి? అంటూ ప్రశ్నించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయమని అడగడం తప్పైతే.. ఆ తప్పును బీఆర్ఎస్ పార్టీ చేస్తూనే ఉంటుందని .కేసులు పెట్టి, అక్రమ అరెస్టులు చేసి తెలంగాణ ఉద్యమకారుల గొంతు నొక్కొచ్చు అనుకోవడం రేవంత్ రెడ్డి మూర్ఖత్వమని.మీ చేతకాని పాలనను కప్పిపుచ్చుకోవడానికే ఈ దిక్కుమాల్ని చర్యలకు పాల్పడుతున్నారని.ఎన్ని అరెస్టులు చేసిన ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని.2సం.లో మళ్ళీ తిరిగి అధికారంలోకి వచ్చాక ప్రతి ఒకరికి సమాధానం కూడా ఇస్తామని.ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మునగాల ఎస్ఐ మల్లు సంజీవ రెడ్డి

**మునగాల, జూలై 16 (వుదయం):**



కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని మునగాల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లు సంజీవ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గంలోని శాంతి భద్రతల పరిస్థితులు, ప్రజా సమస్యలు, పోలీసు శాఖ చేపట్టాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లు సంజీవ రెడ్డి మాట్లాడుతూ, మునగాల మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, యువతలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసి ప్రజలకు భద్రత కల్పించేలా చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా పేద, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారితో మర్యాదగా, సానుభూతితో వ్యవహరించాలని ఆదేశించారు."ప్రజలకు పోలీసు అంటే భరోసా కలగాలి. చట్టాన్ని కాపాడుతూనే మానవతా దృక్పథంతో విధులు నిర్వర్తిస్తే ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుంది" అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు.

## ఎస్టీ జాబితాలో నాయక పోడ్ తెగకు ప్రత్యేక సీరియల్ నంబర్ కేటాయించాలి..

**టీఏజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలం. రాజేందర్**

**భూపాలపల్లి జూలై 16 వుదయం ప్రతినిధి**



ఎస్టీ జాబితాలో నాయక పోడ్ తెగకు ప్రత్యేక సీరియల్ నెంబర్ కేటాయిస్తూ అత్యంత వెనుకబడిన గిరిజన తెగల జాబితాలో చేర్చాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలలో నాయక పోడు తెగ విస్తరించి ఉన్నప్పటికీ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలలో అత్యంత వెనుకబడి ఉన్నారని అన్నారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచినప్పటికీ అభివృద్ధి పలాలు అందక అత్యంత దూరంలో ఉన్నారని, అభివృద్ధి అనేది వారి దరి చేరలేదని ఆవేదన వాపోయారు, నేటికీ వైద్యమందక, వైద్యం చేయించుకునే స్తోమత లేక అనేకమంది చిన్న వయసులోనే చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, నాయక పోడు జనాభా పెరగాల్సింది పోయి, జనాభా వేగంగా తగ్గుతుందని, అనేక గ్రామాలు ఖాళీ అవుతున్న పరిస్థితి ఉందని, అంతరించిపోయే దశకు చేరుకునే ప్రమాదం ఉందని దిగ్భ్రాంతినీ వ్యక్తం చేశారు, అందుకని ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి నాయక పోడులను అత్యంత వెనుకబడిన (పివిటీజీ)జాబితాలలో చేర్చి, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మేడిపల్లి ఉప సర్పంచ్ రెడ్డి అనిల్ గ్రామ పెద్దలు గుంటి రాములు గుంటి లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ:డీఎస్పీ ప్రసన్న కుమార్

**శాంతి భద్రతలపై సమీక్ష..**

**పెండింగ్ కేసులు లేకుండా పని చేయాలని ఆదేశం**

**సూర్యాపేట జులై 16; వుదయం ప్రతినిధి**



సూర్యాపేట డివిజన్ డీఎస్పీ వి. ప్రసన్న కుమార్ గురువారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా తొలుత పోలీస్ సిబ్బంది పరేడ్ ను పరిశీలించిన డీఎస్పీ, సిబ్బంది వద్ద ఉన్న పరికరాలను చెక్ చేశారు. సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డ్స్, కేసు ఫైల్స్, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, సీజ్ చేసిన వాహనాలు, పోలీస్ స్టేషన్ మ్యాప్, గ్రామాల హద్దులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్ ఫోర్స్‌మెంట్ అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు.డీఎస్పీ వి. ప్రసన్న కుమార్ కీలక ఆదేశాలు స్టేషన్ పరిధిలోని గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు.ఎలాంటి కేసులు పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదులకు తక్షణ ప్రాధాన్యం ఇవ్వాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.మహిళా సంబంధిత కేసుల్లో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని, అనుమానాస్పద కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలు, బాలకార్మిక వ్యవస్థ నివారణ, సి సి కెమెరాల ఏర్పాటు వంటి సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డీఎస్పీ వి. ప్రసన్న కుమార్ సూచించారు. ప్రతి విషయాన్ని రికార్డులో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీలో డీఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్, జూలై 16 :**

నందిపేట మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. పాఠశాల ఆవరణను, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, తరగతి గదులను పరిశీలించారు. బియ్యం బస్తాలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడ కూడా నీరు నిలవ ఉండకుండ దని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. చిన్నచిన్న లోపాలను గమనించిన కలెక్టర్, వాటిని సరి చేసుకోవాలని సూచించారు. బాలికలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. అనంతరం 7వ తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో భేటీ అయ్యారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పలు ప్రశ్నలు వేసి, విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. వ్యక్తిగత భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు, సంరక్షకులు తప్ప ఇతరులు ఎవరు వచ్చినా వారితో వెళ్లకూడదని జాగ్రత్తలు సూచించారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బహుమతులను విద్యార్థినులకు అందించారు. ఇష్టపడి చదువుకోవాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని ఉద్బోధించారు. వారిలో స్ఫూర్తిని పెంపొందింపజేశారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కాగా, పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవన సముదాయం పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శాంతికుమారి తదితరులు ఉన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుతో ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించాలి: కలెక్టర్

**రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి..**

**వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలి**



**పెద్దపల్లి, జూలై - 16**

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా సాగు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాఖ నిర్వహించిన అంచనాల ప్రకారం 207 గ్రామాలు మెట్ట ప్రాంత ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని, అయితే శీఘ్ర ప్రభావం లేదా స్వల్ప ప్రభావం ఉన్న గ్రామాలు ఏవీ లేవని కలెక్టర్ తెలిపారు. జూలై 15 నాటికి జిల్లాలో మొత్తం 91,136 ఎకరాల్లో పంటల సాగు అంచనా వేయగా, ఇందులో 10,510 ఎకరాలు వర్షాధార పంటలు, 80,626 ఎకరాలు సాగునీటి ఆధారిత పంటలు ఉన్నాయని తెలిపారు. ఇంకా 1,84,671 ఎకరాల్లో సాగు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జూలై 16 నుంచి 31 వరకు జిల్లాలో 89,892 ఎకరాల్లో వివిధ పంటల సాగుకు వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. ఇందులో 84,500 ఎకరాల్లో వరి, 1,814 ఎకరాల్లో కందులు, 1,182 ఎకరాల్లో పెసల్లు, 186 ఎకరాల్లో మినుములు, 136 ఎకరాల్లో అలసందలు, 16 ఎకరాల్లో ఉలవలు, 8 ఎకరాల్లో ఆముదం, 925 ఎకరాల్లో మొక్కజొన్న, 3 ఎకరాల్లో పశుగ్రాస జొన్న, 471 ఎకరాల్లో కూరగాయలు, 651 ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత సాగుకు అవసరమైన 17,259.03 క్వింటాళ్ల విత్తనాలకు గాను జిల్లాలో ఇప్పటికే 21,564.44 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు విత్తనాల కొరత తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, తక్కువ కాలంలో దిగుబడి వచ్చే ప్రత్యామ్నాయ పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటల సాగుపై సాంకేతిక సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలతో పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, సాగు విధానాలను పాటిస్తూ సకాలంలో విత్తనాలు వేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.

## ఆపదలో అండగా 'ఆపద మిత్ర'

**ఆదిలాబాద్ (వుదయం ప్రతినిధి):**



విపత్తుల సమయంలో ప్రాణ నష్టం తగ్గించి బాధితులను సురక్షితంగా రక్షించేందుకు యువతకు విపత్తు నిర్వహణపై శిక్షణ ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ) సంయుక్తంగా నిర్వహించిన మూడు రోజుల 'ఆపద మిత్ర' శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆదిలాబాద్‌లోని టీటీడీసీలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందిన విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 40 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విపత్తు నిర్వహణకు అవసరమైన నైపుణ్యాలను అభ్యసించారని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల వల్ల సంభవించే ప్రమాదాల సమయంలో వేగంగా స్పందించి రెస్క్యూ చర్యలు చేపట్టేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. విపత్తు నిర్వహణ కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, ఎన్డీఎంఏ, తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ శాఖల సహకారంతో జిల్లాలో అత్యాధునిక పరికరాలు, అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు విద్యార్థుల భవిష్యత్ ఉపాధి, కెరీర్ అవకాశాలకు కూడా ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి సురేష్ కుమార్, స్టేషన్ అగ్నిమాపక అధికారి జైత్రం, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది, అగ్నిమాపక శాఖ అధికారులు, సాంకేతిక సిబ్బంది, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలి

**ఆటలు, చదువు రెండింటినీ సమన్వయం చేసుకోవాలి: కలెక్టర్**




**వేములవాడ/రాజన్న సిరిసిల్ల, జూలై 16 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో గురువారం నిర్వహించిన యూనిఫాంల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు యూనిఫాంలను అందజేశారు. అనంతరం విద్యాలయంలోని స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ బియ్యం, కూరగాయలు, పండ్లు, నెయ్యి తదితర ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలను తనిఖీ చేశారు. మెనూ చార్ట్‌ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యాలయంలో చదివి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పూర్వ విద్యార్థుల వివరాలను కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ప్రవేశం పొందేందుకు అనేక మంది పోటీ పడుతుంటారని, అలాంటి అవకాశాన్ని పొందిన విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఆటలు ఆడుతూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే చదువుపై పూర్తి దృష్టి సారించాలని, మధ్యలో చదువును మానేయకుండా ఉన్నత విద్యను కొనసాగించాలని పిలుపునిచ్చారు.మహిళా సాధికారతకు విద్యే బలమైన పునాది అని పేర్కొన్న కలెక్టర్, విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యార్థుల యూనిఫాంలను మహిళా సంఘాలతో కుట్టించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి రెసిడెన్షియల్ విద్యాలయ పర్యవేక్షణ కోసం మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని వెల్లడించారు. అలాగే విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య, డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ అబూబాకర్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఈవో చైతన్య జైనీ



**కరీంనగర్, జూలై 16 (వుదయం ప్రతినిధి):**

కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా (డీఈవో) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య జైనీ గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ విద్యా కార్యక్రమాలుసమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి డీఈవోగా విధులు నిర్వహించిన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

**రైతులకు అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**



**ధర్మపురి,జూలై 16(వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే పనులను గ్రామ సభల ద్వారా మరింత వేగవంతం చేయా లని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు.గురు వారం ధర్మపురి,గొల్లపల్లి మండ లాల పరిధిలోని అబ్బాపూర్, నాగారం గ్రామాల్లో భూముల రీ-సర్వేపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామ సభలను నిర్వ హించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత హాజరయ్యారు. ఈ సంద ర్భంగా గ్రామ సభల ద్వారా రీ- సర్వే ప్రక్రియ, దాని ప్రాధాన్య తను ప్రజలకు వివరించారు. భూముల రీ-సర్వే అంతా చట్టబద్ధంగా, పార దర్శకంగా జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే అండ్ బౌండరీస్ యాక్ట్, 1923 చట్టం పరిధిలోని నిబంధనలను రైతులకు కూలంకషంగా వివరించారు. సర్వే నిర్వహించేటప్పుడు క్షేత్రస్థాయిలో అనుసరించే పద్ధతులు, సరిహద్దుల నిర్ధారణపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించారు. రీ-సర్వే పూర్తి కావడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామా ల్లో భూ యజమానులు, రైతులు అధికారులకు సహకరించి తమ భూముల వివరాలను సరిచూసు కోవాలని ఆమె కోరారు. అధికా రుల సమక్షంలో సభలుఈ అవగాహన కార్యక్రమాల్లో ధర్మపురి, గొల్లపల్లి మండలాల తహశీల్దార్లు శ్రీనివాస్, మాజీద్, ఎఎంసి చైర్మన్ చిలుముల. లావణ్య, సర్పంచ్ చిలుముల.లక్ష్మణ్ రెవెన్యూ, సర్వే శాఖలకు చెందిన సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల నిఘా భక్తుడికి దక్కిన బంగారు ఆభరణం

**మున్సిపాలిటీ, పోలీస్ శాఖల సమన్వయంతో ఆచూకీ లభ్యం**

**నిజాయితీ చాటుకున్న కాశీపేట గ్రామానికి చెందిన వ్యక్తి**



**ధర్మపురి, జూలై 16 (వుదయం ప్రతినిధి):**

టెక్నాలజీ సాయం,అధికారుల సత్వర స్పందనతో పోయిందను కున్న ఓ భక్తుడి బంగారు ఆభర ణం సురక్షితంగా తిరిగి లభించిం ది.ధర్మపురి మున్సిపాలిటీ,స్థానిక పోలీస్ శాఖ సంయుక్త సమన్వయంతో ఈ ఆభరణాన్ని బాధితుడికి అందజేశారు. వెల్గొండ గ్రామానికి చెందిన బత్తిని శ్రీనివాస్ గత శనివారం తన కుటుంబ సభ్యుల తో కలిసి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారి దర్శనానికి వచ్చారు. ఈ క్రమంలో మున్సిపల్ కార్యా లయం వద్ద కారు నిలిపి ఉంచి, ఆలయానికి వెళ్తుండగా ఆయన మెడలోని బంగారు నెక్లెస్ అనుకో కుండా జారి కిందపడిపోయింది. ఎంత వెతికినా ఆచూకీ లభించక పోవడంతో ఆందోళనకు గురైన శ్రీనివాస్ బుధవారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని అధికారులను ఆశ్రయించారు.భక్తుడి విజ్ఞప్తిపై మున్సిపల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మహేష్ తక్షణమే స్పందించారు.కార్యాలయ పరిసరాల్లోని సీసీ కెమెరా దృశ్యాలను ప్రాథమికంగా పరిశీలించారు. అనంతరం ధర్మపు రి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి, కానిస్టేబుల్ ఆరిఫ్ సహకారంతో ఇంటెలిజెంట్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ పరిధిలోని 22 నుంచి 27 వరకు గల సీసీ కెమె రాల ఫుటేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో నెక్లెస్ కింద పడటం, దాన్ని కాశిపేట గ్రామానికి చెందిన బలజపెల్లి. స్వామి అనే వ్యక్తి తీసుకోవడం కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యింది. స్వామి ఉపాధి నిమిత్తం ప్రతి రోజూ ధర్మ పురి వస్తుండటంతో అధికారులు ఆయనను గుర్తించి, సంప్రదించారు. కాగా, సదరు వ్యక్తి కూడా ఎంతో నిజాయితీగా స్పందించి, తన వద్ద ఉన్న బంగారు నెక్లెస్‌ను అధికారులకు సురక్షితంగా అప్ప గించారు.పోయిందనుకున్న విలు వైన ఆభరణం తిరిగి దక్కడంతో భక్తుడు శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి సహాయం అందించిన మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎన్విరా న్మెంటల్ ఇంజనీర్ మహేష్, సీఐ రాం నరసింహా రెడ్డి,ఎస్సై మహే ష్, కానిస్టేబుల్ ఆరిఫ్,మున్సిపల్, పోలీస్ సిబ్బందికి ఆయన హృద యపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ధర్మపురి పట్టణంలో ప్రజలు, భక్తుల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరా నిఘా వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతోందని, ఈ ఘటనే అందుకు నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

## పోడు వ్యవసాయం కేసులో ఇద్దరు రిమాండ్



**బెజ్జూర్/ ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

బెజ్జూరు మండలం రెబ్బెన గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై పోడు వ్యవసాయం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్చార్జి అటవీశాఖ అధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు.రెబ్బెన గ్రామానికి చెందిన మండిగ చిన్నయ్య, మండిగ లక్ష్మణ్ లు పోడు వ్యవసాయం చేస్తుండగా కుంటల మానేపల్లి ఫారెస్ట్ సెక్షన్ అధికారి జే .సంతోష్ కుమార్, ఫారెస్ట్ బీట్ అధికారిణి వి. శ్రీవాణి లు పట్టుకొని కేసు నమోదు చేశారు. అనంతరం కోర్టులో హాజరు పరచగా రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. అటవీ భూముల్లో అక్రమంగా పోడు వ్యవసాయం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డేంజర్ జోన్ సర్వేకు గ్రామస్తులు పూర్తిగా సహకరించాలి: సర్పంచ్ బండి స్వామి



**మల్హార్, జూలై 16: (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జెన్‌కో తాడిచెర్ల డేంజర్ జోన్ పరిధిలోని ఇండ్లు, భూములకు జూలై 17 నుంచి జిల్లా యంత్రాంగం ప్రత్యేక సర్వే చేపట్టనున్న నేపథ్యంలో గ్రామ ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని తాడిచెర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి విజ్ఞప్తి చేశారు.జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వే బృందాలు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేయనున్నందున డేంజర్ జోన్ పరిధిలోని ప్రతి కుటుంబం అందుబాటులో ఉండి సర్వేను విజయవంతం చేయాలని కోరారు. సర్వే సందర్భంగా సిబ్బంది కోరిన ఇంటి పన్ను రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, కరెంట్ మీటర్ రసీదు, భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రం లేదా పట్టాదారు పాస్‌బుక్ వంటి ధ్రువపత్రాలను తప్పనిసరిగా చూపించాలని సూచించారు.సర్వే బృందాలు అడిగే ప్రతి ప్రశ్నకు సరైన సమాచారం అందించాలని, ఎలాంటి అపోహలు, భేదాభిప్రాయాలు, అనవసర చర్చలు, గందరగోళానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సర్వే ప్రతి నిర్వాసిత కుటుంబ భవిష్యత్తుకు, హక్కుల పరిరక్షణకు ఎంతో కీలకమని పేర్కొన్నారు.

డేంజర్ జోన్ సమస్య పరిష్కారం కోసం గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఐక్యంగా పోరాటాలు చేసి, ధర్నాలు నిర్వహించి, అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తు చేసిన సర్పంచ్, ఇప్పుడు ప్రభుత్వం సర్వే నిర్వహించే దశకు చేరుకున్నందున ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో సహకరించాలని పిలుపునిచ్చారు.ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారానే భవిష్యత్తులో నష్టపరిహారం, పునరావాసం తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ సర్వే బృందాలకు సహకరించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తాడిచెర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి విజ్ఞప్తి చేశారు.

## సీసీటీఎన్ఎస్-2.0, ఆధునిక పోలీసింగ్ సాఫ్ట్‌వేర్‌లపై జిల్లా స్థాయి రైటర్లకు శిక్షణ కార్యక్రమం

**కేసుల విచారణలో నాణ్యతే లక్ష్యం**

**బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా కృషి చేయాలి**

**సీసీటీఎన్ఎస్-2.0ను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను వేగవంతంగా, పారదర్శకంగా అందించాలి**

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**




**కామారెడ్డి, జూలై 16 (వుదయం ప్రతినిధి):**

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల రైటర్లు, సీఐ కార్యాలయాలు, డీఎస్పీ కార్యాలయాల రైటర్లకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం సీసీటీఎన్ఎస్-2.0, ఇతర ఆధునిక పోలీసింగ్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పాల్గొని రైటర్లకు పలు కీలక సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలతో వచ్చే ప్రతి బాధితుడికి వేగవంతంగా, పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందన్నారు. బాధితుల సమస్యల పరిష్కారంలో రైటర్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కేసుల దర్యాప్తు, విచారణ, పరిశోధనలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన దశ నుంచి చార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు ప్రతి వివరాన్ని సమగ్రంగా, స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సాక్షులు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు కేసుల విజయవంతమైన విచారణలో కీలక పాత్ర పోషిస్తాయని, తప్పుడు లేదా అసంపూర్ణ సమాచారం కేసులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్‌ఆర్‌ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి ఆధునిక సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి అవగాహనతో పని చేసి, నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. "బాధితుడికి సమయానికి న్యాయం లభిస్తేనే చట్టంపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది.

ఆ విశ్వాసాన్ని నిలబెట్టడం ప్రతి పోలీసు అధికారికి ఉన్న అత్యంత ముఖ్యమైన బాధ్యత" అని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఇతర పోలీసు అధికారులు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ రైటర్లు, సీఐ, డీఎస్పీ కార్యాలయాల రైటర్లు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**కాగజ్ నగర్ (వుదయం ప్రతినిధి)**

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్నగర్ టౌన్ లోని కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృంద సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, బాల్యవివాహాల ముప్పులు, రోడ్డు ప్రమాదాలు నివారణ, చట్టం-శాంతి భద్రత, మహిళల భద్రత, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, హెల్ప్‌లైన్ నంబర్లు (1930, 100, 1098) వినియోగం వంటి ముఖ్యాంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవా భావన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ టౌన్ ఎస్.ఐ రాజు ,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రమాదేవి , కళబృందం సభ్యులు రోహిత్, రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కళాబృందం ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, యువతలో సమాజ హితం, చట్టం-శాంతి, భద్రత, జాగ్రత్తలు వంటి విషయాల్లో మరింత అవగాహన పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఎస్సై రాజు తెలిపారు.

## బీసీలకు పెద్దపీట వేసిన తెలంగాణ రక్షణ సేన

**పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమరయ్య నియామకం**




**పెద్దపల్లి, జూలై 16 (వుదయం ప్రతినిధి)**

దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నాయే తప్ప,వారికి తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో విఫలమయ్యాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు బొంగోని శంకర్ గౌడ్, ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ విమర్శించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తాజాగా ప్రకటించిన 23 నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల జాబితాలో 12 స్థానాలను బీసీలకు కేటాయించడం చారిత్రాత్మకమని వారు కొనియాడారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు బొంగోని శంకర్ గౌడ్,ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉద్యమకారుడు,బీసీ బిడ్డ సలేంద్ర కొమరయ్యను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.2001 నుండి తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన కొమరయ్యకు సరైన గుర్తింపు దక్కడం బీసీ సమాజమంతా గర్వించదగిన విషయమని,పార్టీ అధినేత్రి కవిత తీసుకున్న ఈ నిర్ణయం అణగారిన వర్గాలకు గొప్ప రాజకీయ భరోసానిచ్చిందని పేర్కొన్నారు.పార్టీ ఆవిర్భావం నుండి కవిత అనుసరిస్తున్న పాంచజన్యం ఎజెండాలో భాగంగా, కులమతాలకు అతీతంగా బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని వారు వివరించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు సంబంధించిన కీలక అంశాన్ని నాయకులు ప్రస్తావించారు. సింగరేణి ఏరియాలో గత మూడున్నరేళ్లుగా నిలిచిపోయిన డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం ఈ నెల 20న నిరాహార దీక్ష చేస్తానని కవిత ప్రకటించగానే,ప్రభుత్వం దిగివచ్చి జులై 17,18న మెడికల్ బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పార్టీ సాధించిన తొలి విజయమని వారు అభివర్ణించారు.రాబోయే రోజుల్లో పార్టీ అధినేత్రి కవిత మార్గదర్శకత్వంలో బీసీలందరినీ ఏకం చేసి,పెద్దపల్లి గడ్డపై తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేస్తామని వారు స్పష్టం చేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తామని,బీసీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కవితకు బీసీ బిడ్డలందరి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు కల్వల తిరుపతి,చిలుక ఆనంద్,మల్యాల కరుణాకర్,గుర్రం శ్రీనివాస్,ఓదెల మండల నాయకులు నల్లగొండ స్వామి గౌడ్,సుల్తానాబాద్ నాయకులు,పలువురు పార్టీ కార్యకర్తలు మరియు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు (వుదయం):
పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) గురువారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని తిరుమలలో భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఉదయం స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్ అనంతరం ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొనాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షం, అభివృద్ధి చేకూరాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు గూడెం సందీప్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, సోమ శేఖర్, సుధాకర్ గౌడ్, స్వామి వారిని దర్శించుకున్నారు.



## మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

- ఉర్కొండపేట సర్పంచ్ అబ్బుల్ రషీద్

ఊర్కొండ, జూలై 16, (వుదయం ప్రతినిధి):
మండలంలోని ఊర్కొండపేటలో నిర్మిస్తున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గురువారం ఈ భవనానికి సంబంధించిన స్లాబ్ పనులను పూర్తి చేసినట్లు సర్పంచ్ అబ్బుల్ రషీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ భవనం మహిళల ఆర్థికాభివృద్ధికి, గ్రామస్థాయిలో వివిధ సమావేశాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, నిర్దేశిత గడువులోగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, మహిళా సంఘం అధ్యక్షురాలు పార్వతమ్మ, ఐకే పీ మాధవి, అధ్యక్షులు లక్ష్మి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధరలకే డీఏపీ విక్రయించాలి

- అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి
- వంగ రాజేశ్వర్ రెడ్డి డిమాండ్

వుదయం, సిద్దిపేట ప్రతినిధి
సిద్దిపేట నియోజకవర్గంలో కొందరు ఎరువుల వ్యాపారులు కోరమాండల్ డీఏపీ (DAP) ఎరువుల బస్తాలను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువకు విక్రయిస్తున్నారన్న రైతుల ఫిర్యాదులపై వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోరమాండల్ డీఏపీ బస్తాను రూ.1, 350కే, ఎలాంటి అదనపు వస్తువులు (లింక్ లేదా అటాచ్మెంట్) కొనుగోలు చేయాలని ఒత్తిడి లేకుండా విక్రయించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అలాగే ప్రతి ఎరువుల దుకాణం వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక (ప్రైస్ డిస్ప్లే బోర్డు)ను తప్పనిసరిగా ప్రజలకు కనిపించేలా ఏర్పాటు



చేయాలని సూచించారు. రైతులను మోసం చేస్తూ అధిక ధరలు వసూలు చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే డీఏపీ ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అధిక ధరలకు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని వంగ రాజేశ్వర్ రెడ్డి కోరారు.రైతుల సమస్యలపై వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడిన వంగ రాజేశ్వర్ రెడ్డి చొరవను సిద్దిపేట నియోజకవర్గ రైతులు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



## విద్యార్థుల భద్రతే లక్ష్యం

- షీ టీమ్ ఆధ్వర్యంలో సమగ్ర అవగాహన కార్యక్రమం

గద్వాల ,జూలై 16 (వుదయం కరస్పాండెంట్):
జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం గురువారం అయిజ మండలంలోని పులికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా షీ టీమ్ సేవలు, మహిళా రక్షణకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, వ్యక్తిగత భద్రత వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.మహిళల హక్కులు, లింగ సమానత్వం, పరస్పర గౌరవం, సమ్మతి యొక్క చట్టపరమైన ప్రాముఖ్యతను సులభమైన ఉదాహరణలతో వివరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.
లైంగిక వేధింపులు, స్ట్రీట్ హరాస్మెంట్, స్టాకింగ్ వంటి ఘటనలు ఎదురైతే ఆలస్యం చేయకుండా షీ టీం హెల్ప్‌లైన్ 87126 70312 కు సమాచారం అందించాలని కోరారు. టీనేజ్ వయస్సులో ఎదురయ్యే భావోద్వేగ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, అవసరమైతే షీ టీమ్ సహాయం తీసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవల ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనతో పాటు భద్రతపై విశ్వాసాన్ని పెంపొందిస్తుందని పులికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై రాణి, సభ్యులు శేషన్న, దివ్యవాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట, జూలై 16 (వుదయం ప్రతినిధి):
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. బేటీ బచావో బేటీ పడావో పథకంలో భాగంగా జిల్లా కేంద్రంలోని సత్య సాయి కాలనీ లో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ కు వచ్చిన విద్యార్థినులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూనేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్యకు ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు. అందరూ సెల్ ఫోన్ లో చాట్ జీపీటీ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని, ఇప్పుడు ఆ చాట్ జీపీటీ ద్వారా ఏదైనా సమాచారం కోసం టైప్ చేసి రాయడానికి సమయం తీసుకునేలోపే, అడిగిన సమాచారాన్ని సిద్ధం చేసి అందిస్తుందన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ అంత ముందుకు వెళ్లిందని, ఈ బేసిక్ తో పాటు అడ్వాన్స్ డ్ టెక్నాలజీ నేర్చుకోవడం కూడా అంత కష్టమేమీ కాదన్నారు. శిక్షణలో ఇప్పుడే నేర్చుకోవాలని, తర్వాత క్లాస్ లో మీరు ఇవన్నీ చేయగలుగుతారా? లేదా చూస్తానని ఆమె చెప్పారు.



ప్రాక్టీస్ చేయడం ద్వారా కొత్త విషయాలు నేర్చుకోవడమే కాకుండా, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని కూడా ఉపయోగించగలిగే వారవుతారని ఆమె తెలిపారు. అందరూ తప్పనిసరిగా డిగ్రీ పూర్తి చేయాలని, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు కూడా చాలా వస్తున్నాయని, ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే కాకుండా, ప్రైవేట్ ఉద్యోగాలకు కూడా తప్పకుండా అప్లై చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, వార్డు కౌన్సిలర్ కంచెర్ల పల్లి సత్యమ్మ, డీ డబ్ల్యూ ఓ కార్యాలయ ఉద్యోగులు, కంప్యూటర్ శిక్షకులు పాల్గొన్నారు.

## ఆకాశానికి కన్నీటి దీక్ష: వానదేవుడి కరుణ కోసం 'చేనుగొనిపల్లి'లో కప్పల పూజలు

గద్వాల జూలై 16 (వుదయం బ్యూరో)
నల్లని మబ్బుల కోసం అన్నదాతల కళ్లు కాయలు కాస్తున్న తరుణాన... కరువు కోరల్లో చిక్కుకున్న భూమి తల్లిని కాపాడుకునేందుకు చేనుగొనిపల్లి కదిలింది. గొంతెండి పగిలిన కరువు సెగలు రేగుతున్నా, ప్రకృతిపై నమ్మకం కోల్పోని ఆ పల్లె జనం... వానదేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు తరతరాల నాటి జానపద ఆచారాన్ని నమ్ముకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి, పొలాలు పచ్చగా మారాలని ఆకాంక్షిస్తూ గ్రామ మహిళలు వారం రోజుల పాటు సాగే కఠిన పూజా సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో సుదీర్ఘంగా కొనసాగిస్తున్నారు.

**దోని నుంచి దిగే కప్ప... కరువును తరిమే నమ్మకం!**

విజ్ఞాన శాస్త్రం ఎంత ఎదిగినా, మట్టిని నమ్ముకున్న మనుషులకు ప్రకృతితో ఉన్న అనుబంధం విడదీయరానిది. వారం రోజుల విశిష్ట పూజల అనంతరం... ఇంటి కప్పుపై ఉండే దోనిలో కప్పను ఉంచి, సాంప్రదాయ మంగళవాయిద్యాల నడుమ కిందకు వదిలిపెడతారు. కప్ప బెకబెక శబ్దం ఆకాశాన్ని తాకితే, వానదేవుడి మనసు కరిగి మేఘాలు గర్జిస్తాయనేది ఇక్కడి ప్రజల అచంచల విశ్వాసం. తరాల నాటి ఈ ఆచారం మూఢనమ్మకం కాదు... కరువుపై పల్లె జనం జరుపుతున్న ఒక సామూహిక ప్రార్థన. భూమి నిప్పుల కొలిమిలా మారుతోంది, పొలాలు బీళ్లుగా మారుతున్నాయి. ఈ కష్టకాలంలో మా ముత్తాతల నాటి నమ్మకాన్నే నమ్ముకున్నాం. వానదేవుడు కరుణించి, మా పల్లెను చల్లగా చూస్తాడనే నమ్మకం మాకుంది."



**గ్రామ మహిళలు, చేనుగొనిపల్లి**

వ్యవసాయ సంస్కృతికి అద్దం పడుతున్న ఆచారం ఒకవైపు కరువు రక్కసి కోరలు చాస్తున్నా, నిరాశ చెందకుండా ఊరంతా ఏకమై ప్రకృతిని ఆరాధిస్తుండటం స్థానికంగా తీవ్ర భావోద్వేగాలను రేకెత్తిస్తోంది. మట్టి వాసనలతో, జీవరాశులపై ప్రేమతో ముడిపడిన ఈ జానపద పూజలు... మానవాళికి, ప్రకృతికి మధ్య ఉన్న అవినాభావ సంబంధానికి, పల్లె ప్రజల అచంచలమైన ఆత్మవిశ్వాసానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

## గజ్వేల్‌లో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

- కలెక్టర్ హైమావతి ప్రత్యేక చొరవతో ఎన్జీవోల సహకారం
- మందులతో పాటు బలమైన ఆహారం ముఖ్యం: ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేఖా రాణి
- 'నిక్షయ్ పోషణ్ యోజన' కింద పెండింగ్ నిధులు త్వరలోనే జమ: టీబీ సూపర్‌వైజర్ తిరుపతి రెడ్డి

గజ్వేల్, జూలై 16 (వుదయం ప్రతినిధి)
సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గజ్వేల్ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తులకు గురువారం ఉచితంగా న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, జిల్లా క్షయ నిర్మూలన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నిర్మల రెడ్డి, ఎన్.సి.డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేఖా రాణి న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ కిట్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. శరీరానికి అవసరమైన శక్తిని, ఫైబర్‌ను అందిస్తాయి. శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు (మాంసకృత్తులు) ఇస్తాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు అందించి బరువు పెరగడానికి తోడ్పడతాయి. ఐరన్ లోపాన్ని తగ్గించి, రక్తహీనతను నివారిస్తుంది. శరీరానికి అవసరమైన క్యాలరీలను ఇస్తుంది. రోగ నిరోధక శక్తిని వేగంగా పెంచుతుంది.ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య విద్యను బోధించి, వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఆర్.ఎం.ఓ డాక్టర్ రాము మాట్లాడుతూ.. టీబీ వ్యాధి పూర్తిగా నయం కావడానికి కేవలం మందులు మాత్రమే సరిపోవని, రోగ నిరోధక శక్తిని పెంచే బలమైన ఆహారం కూడా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే ఈ కిట్లను కుటుంబ సభ్యులు కాకుండా, కేవలం వ్యాధిగ్రస్తులు మాత్రమే ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు.టీబీ సూపర్‌వైజర్ డి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 'నిక్షయ్ పోషణ్ యోజన' పథకం ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కోసం నెలకు వెయ్యి రూపాయల చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు. గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న రూ. 6,000 నిధులు ఒకటి రెండు రోజుల్లో నేరుగా వ్యాధిగ్రస్తుల ఖాతాల్లో పడతాయన్నారు. గజ్వేల్ డివిజన్ పరిధిలోని 29 మంది క్షయ వ్యాధిగ్రస్తులందరికీ ఈ న్యూట్రిషన్ కిట్లను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ శ్రీధర్, పాలియేటివ్ కేర్ వైద్యాధికారి డాక్టర్ పల్లవి, క్లస్టర్ సి.హెచ్.ఓ. ఎస్. యాదగిరి రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్, టీబీ హెల్త్ విజిటర్ శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ వాసుదేవ్ దేవసాని, ఆశా కార్యకర్తలు గిరిజ, లావణ్య, సంతోష, మంజుల, రాణి, బాలమణి, స్వప్న, రాంబాయి, సుగుణ, సుమలత, జ్యోతి, మహేశ్వరి, పల్లవి, నాగజ్యోతి, మనీషా, కవిత, కనకవ్వలతో పాటు టీబీ వ్యాధిగ్రస్తులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ భారతి రీ-సర్వేలో ప్రతి గ్రామస్థుడు భాగస్వామి కావాలి

- డిప్యూటీ కలెక్టర్లు

గద్వాల జూలై 16 (వుదయం కరస్పాండెంట్)
భూ భారతి రీసర్వే కార్యక్రమంపై గ్రామీణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలంలోని గుర్రంగడ్డ గ్రామాన్ని డిప్యూటీ కలెక్టర్లు నన్నూరి మనోజ్ కుమార్ రెడ్డి, జి. రాజ్ కుమార్ గురువారం సందర్శించి గ్రామసభ నిర్వహించారు.అనంతరం నిర్మాణం పూర్తయి ప్రారంభానికి ఎదురుచూస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. భవనం నాణ్యత, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ సిబ్బంది లేక వినియోగంలోకి రాకపోవడం పట్ల గ్రామస్థులు వ్యక్తం చేసిన ఆందోళనలను తెలుసుకున్నారు. డిప్యూటీ కలెక్టర్లు అనంతరం గద్వాల ప్రాంత ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ జమ్ములమ్మ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానికులు మాట్లాడుతూ గుర్రంగడ్డే జమ్ములమ్మ అమ్మవారి జన్మస్థలమని పేర్కొంటూ, ఈ ప్రాంతానికి ఆధ్యాత్మికంగా విశేష ప్రాధాన్యత ఉందన్నారు. కృష్ణా నది ఒడ్డున ఉన్న ఆలయాన్ని ఘాట్ మెట్లు, స్నాన ఘట్టాలు, చేంజింగ్ రూములు, యాత్రికులకు విశ్రాంతి కేంద్రాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామ సందర్శన అనంతరం డిప్యూటీ కలెక్టర్లు స్థానికులతో కలిసి ప్రస్తుతం కృష్ణా నదిలో మిగిలిన నీటి భాగంలో పడవ ప్రయాణం చేసి అక్కడి భౌగోళిక పరిస్థితులను పరిశీలించారు. కృష్ణా నది సహజసిద్ధమైన అందాలు, ప్రశాంత వాతావరణం, పడవ విహారానికి ఉన్న అవకాశాలు, స్థానికంగా లభించే తాజా చేపల వంటకాలు, జమ్ములమ్మ ఆలయ ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిపి ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. గ్రామంలో ప్రభుత్వ భూములు గణనీయంగా ఉన్నాయని పేర్కొన్న గ్రామస్థులు, భూమిలేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు సాగుభూమి కేటాయించాలని అధికారులను కోరారు.
ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ నన్నూరి మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఅవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేస్తే గుర్రంగడ్డ భవిష్యత్తులో జమ్ములమ్మ ఆధ్యాత్మిక క్షేత్రంగా, జూరాల తరహా పర్యాటక కేంద్రంగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందే అవకాశం



ఉంది. డిప్యూటీ కలెక్టర్ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ "గుర్రంగడ్డ గ్రామం భౌగోళికంగా ప్రత్యేక పరిస్థితులు కలిగిన గ్రామం. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించాము. వంతెన నిర్మాణం పూర్తికావడం, తాత్కాలిక దారికి సంబంధించిన బిల్లుల చెల్లింపు, హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు, అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం వంటి అంశాలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. అదే సమయంలో భూ భారతి రీసర్వే కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి గ్రామస్థుడు పూర్తి సహకారం అందించి తమ భూ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరుతున్నాము." అని అన్నారు. గ్రామస్థులు కూడా భూ భారతి రీసర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని డిప్యూటీ కలెక్టర్లకు హామీ ఇచ్చారు. "ఆధ్యాత్మికత, ప్రకృతి, పర్యాటకం... ఈ మూడు



కలిసిన అరుదైన ప్రాంతం గుర్రంగడ్డ."
"జమ్ములమ్మ ఆశీర్వాదం, కృష్ణమ్మ అందం, ప్రజల ఆత్మీయత" ఈ మూడు గుర్రంగడ్డను అపూర్వంగా నిలబెడుతున్నాయి. జమ్ములమ్మ జన్మస్థలమైన గుర్రంగడ్డను ఆధ్యాత్మిక క్షేత్రంగా, జూరాల తరహా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అపార అవకాశం ఉంది." — డిప్యూటీ కలెక్టర్ నన్నూరి మనోజ్ కుమార్ రెడ్డి
"గుర్రంగూడలో వంతెన నిర్మాణం పూర్తికావడం, జములమ్మ జన్మస్థలంగా ఈ ప్రాంతానికి విస్తృత ప్రచారం కల్పించడం, అలాగే బోటింగ్ మరియు పర్యాటక చేపల వేట వంటి పర్యాటక కార్యకలాపాలను అభివృద్ధి చేయడం ద్వారా గుర్రంగూడ ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఎదిగే విశేష అవకాశాలు కలిగి ఉంది. ఈ పర్యాటక సామర్థ్యాన్ని తగిన పరిశీలన మరియు అభివృద్ధి చర్యల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తాము ." — డిప్యూటీ కలెక్టర్ జి. రాజ్ కుమార్

## ఎల్‌నినో ముప్పు.. అన్నదాతకు అండగా నిలవాలి!

- వర్షా లు లేకపోయినా.. ఆరుతడితో గట్టెక్కాలి!
- 'ప్రజాపాలన' అర్జీలను వెంటనే పరిష్కరించండి: అదనపు కలెక్టర్

గద్వాల, జూలై 16 (వుదయం బ్యూరో):
రుణపడి ఉన్న అన్నదాతను కరువు కోరల్లోకి వెళ్లకుండా కాపాడుకోవడమే ప్రస్తుత మన ప్రథమ కర్తవ్యమని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులకు స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ముఖం చాటేస్తున్న వేళ.. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించేం దుకు



వ్యవసాయ అధికారులు ఏసీ రూమ్‌ల నుంచి బయటకు వచ్చి పొలాల బాట పట్టాలని కరాఖండిగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన నేపథ్యంలో.. గద్వాల ఐడీఓసీలో అదనపు కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారు. వ్యాధులపై యుద్ధం: ఒకవైపు వర్షాభావం, మరోవైపు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వైద్య, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలి. ప్రజా సమస్యలపై సత్వర యాక్షన్: ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక కింద ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిష్కరించి బాధితులకు ఊరట కల్పించాలి.



## విద్యార్థులే దేశ భవిష్యత్తు

- చేవెళ్లలో ఉచిత బ్యాగులు, పుస్తకాల పంపిణీ

మెదక్, జూలై 16 (వుదయం) ప్రతినిధి:
మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం చేవెళ్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ ఎంపీపీ కాశీనాథ్ స్వామి మరియు సర్పంచ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బ్యాగులు బుక్స్ పంపిణీ చేశారు మాజీ ఎంపీపీ కాశీనాథ్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులే రేపటి భారత పౌరులు దేశ భవిష్యత్తు విద్యార్థుల పైనే ఆధారపడి ఉంది అన్నారు విద్యార్థుల చదువులకు సంబంధించి స్కూల్ కు ఎలాంటి అవసరం ఉన్న తీరుస్తామన్నారు అలాగే సర్పంచ్ మచ్చేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని నేను ఎల్లప్పుడూ గ్రామంలో నే అందుబాటులో ఉంటానన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం హెచ్ఎం మరియు మాజీ ఎంపీపీ కాశీనాథ్ సర్పంచ్ మచ్చేందర్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టైప్ రైటింగ్ పరీక్షలు

సంగారెడ్డి వుదయం
టి.జి.ఎస్.బి.ఐ.ఇ. తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. కృష్ణమూర్తి ఈ నెల 17, 18 తేదీల్లో టైప్ రైటింగ్ పరీక్షలు రెండు రోజుల పాటు సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇస్మాయిల్ ఖాన్‌పేట్ సమీపంలో ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. రోజుకు నాలుగు బ్యాచ్‌ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టైప్ రైటింగ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు తమకు కేటాయించిన సమయానికి ముందుగానే



పరీక్షా కేంద్రానికి చేరుకుని పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని బి. కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు

## నేడే "చలో కొండపోచమ్మ సాగర్ "

వుదయం న్యూస్, కొండపాక ప్రతినిధి జూలై 16:
ఎల్ నినో ప్రభావంవల్ల వర్షాలు కురవక తీవ్ర నష్టాల పాలవుతున్న రైతులను ఆదుకునేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు తీసుకువచ్చి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులను నింపి వర్షాభావ పరిస్థితుల నుండి రైతులకు మేలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు బీఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన "చలో కొండపోచమ్మ సాగర్ " కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రైతులు,బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఈరోజు ఉదయం 9:00 కల్లా తరలిరావాలని కోరారు నూనెకుమర్ యాదవ్. పాములపర్తి లో గల కొండపోచమ్మ సాగర్



వద్ద నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమానికి వచ్చి రైతు మేలు కోసం,రైతుల ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ పరంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక వైఖరికి గట్టిగా ఎదుర్కొని కరువు బారిన పడుతున్న రైతాంగానికి మేలు జరిగేవరకు పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ఇదే పిలుపుగా భావించి రావాలని కోరాడు నూనె కుమార్.




## ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల జూలై 16 (వుదయం కరస్పాండెంట్)
ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉండడంతో రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. గురువారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి విద్య, వైద్యం, తాగునీరు, వర్షపాతం, ప్రజా పాలన, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఏడాది కొత్తగా ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడంతో లక్ష్యం మేరకు విద్యార్థులు చేరేలా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాల వారీగా వర్షపాతం వివరాలను తెలియజేస్తూ వివిధ పంటల సాగు వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలు తెలియజేసిన వివిధ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు నిర్దేశిత అంశాలపై జిల్లా అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఐఈఓ హృదయ రాజ్, డిఈవో విజయలక్ష్మి, సిపిఓ వెంకటరమణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజ్ కుమార్, డిఎల్పిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు సకల వసతులు కల్పిస్తాం

- సర్పంచ్ రాజాగారి రేణుక

దౌల్తాబాద్, జూలై 16 (ఉదయం):
రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు గురువారం నూతన దుస్తులను గ్రామ సర్పంచ్ రాజాగారి రేణుక పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగి, నాణ్యమైన ప్రాథమిక విద్యను అభ్యసించేలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో అవసరమైన సకల వసతులు



కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడి కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, ఉపసర్పంచ్ స్వామి, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చింతనెక్కొండ విజ్ఞాన భారతి విద్యార్థుల ఎంపిక

పర్వతగిరి , జులై 16 ( వుదయం ప్రతినిధి ): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామంలోని విజ్ఞాన భారతి విద్యాలయానికి చెందిన విద్యార్థులు సిరబోయిన రామ్ చరణ్ , దొణికెన వర్షిత్ లు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 15న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న రామ్ చరణ్ అండర్ 18 విభాగంలో 800 మీ. పరుగు పందెంలో, వర్షిత్ అండర్ 16 విభాగంలో 2000 మీ. పరుగు పందెంలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ తెలిపారు. వీరు ఈ నెల 18న మెదక్ జిల్లా ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు.. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు రామ్ చరణ్ వర్షిత్ లతో పాటు శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ భూక్యా సురేష్ ను పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమ్జద్ పాషా, అశోక్, రజిత , సరిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధి పనుల, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం



ధర్మసాగర్ జులై 16 (వుదయం ప్రతినిధి )
ధర్మసాగర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 92లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవంతో పాటు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..... పేద ప్రజల స్వంత ఇంటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రెండేళ్లలోనే 35వేల కోట్లతో 7లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అంటూ ఎన్నో గొప్పలు చెప్పిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంత పెద్ద ధర్మసాగర్ మేజర్ గ్రామ పంచాయతీలో ఒక్క ఇల్లు అయినా ఇచ్చిందా అని ప్రజలను అడిగారు. కానీ నేను ఎమ్మెల్యే అయిన ఈ రెండున్నర ఏళ్లలో 2కోట్ల అభివృద్ధి పనులు చేశానని ఇవాళ ఒక్క రోజే 92లక్షల పనుల ప్రారంభోత్సవం చేసుకున్నామని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు మండల కార్యాలయాల సముదాయం, జూనియర్ కళాశాల, ధర్మసాగర్ రిజర్వాయర్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ధర్మసాగర్ గ్రామంలో చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని అన్నారు. రెండో విడతలో ధర్మసాగర్ గ్రామానికి 100ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో గుడిసెలు, పెంకుటిల్లు, కవర్లు కప్పుకొని, రేకుల ఇళ్లలో ఉంటున్న అర్హులైన పేద ప్రజలకు రాజకీయాలకు అతీతంగా చేరేలా చూడాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలీయా, తహసీల్దార్, ఎంపిడివో, హౌసింగ్ డిఈ, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21 మందికి పురుషుల కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు



వరంగల్ టౌన్, జూలై 16 (వుదయం ప్రతినిధి) :
ప్రపంచ జనాభా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా ఉర్సు సి.కె.ఎం. ఆసుపత్రిలో గురువారం ప్రత్యేక పురుషుల కుటుంబ నియంత్రణ శాశ్వత శస్త్రచికిత్స (ఎన్.ఎస్.వి.) శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 21 మంది అర్హులైన పురుషులకు డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ కృష్ణా రావు విజయవంతంగా శస్త్రచికిత్సలు చేసినట్లు ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ. ప్రకాష్ తెలిపారు.?ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ... ఎన్.ఎస్.వి. అనేది అత్యంత సురక్షితమైన, సులభమైన కుటుంబ నియంత్రణ పద్ధతి అని, ఆపరేషన్ తర్వాత బాధితులు త్వరగా సాధారణ జీవన విధానాన్ని కొనసాగించవచ్చని పేర్కొన్నారు. 'చిన్న కుటుంబం -- సంతోషకరమైన కుటుంబం' అనే లక్ష్యంతో ప్రజలంతా స్వచ్ఛందంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించాలని ఆయన పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాజిదా బేగం, వైద్య అధికారులు డాక్టర్ ఎం. శ్రవణ్ కుమార్, డాక్టర్ ప్రతీక్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఫ్యామిలీ వెల్ఫేర్ వర్కర్ మసూద్ అలీ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైటెక్ సిటీ యశోదలో 'ఇన్-హౌస్ ఎన్జీఎస్' సేవలు ప్రారంభం

- సమగ్ర జన్యు పరీక్షల ద్వారా క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పు
- వేగవంతమైన రిపోర్టులతో ఊపిరితిత్తులు, రొమ్ము, జీర్ణాశయ క్యాన్సర్ బాధితులకు మేలు
- విలేకరుల సమావేశంలో ప్రముఖ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శిఖర్ కుమార్




హనుమకొండ, జూలై 16 (వుదయం ప్రతినిధి):క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స రంగంలో సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెస్తూ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ తాజాగా 'ఇన్-హౌస్ నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్' (NGS) సదుపాయాన్ని ప్రారంభించింది. గురువారం రోజున హనుమకొండలోని యశోద క్లినిక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శిఖర్ కుమార్ ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం వైద్యరంగం సాంప్రదాయ విధానాల నుండి రోగి జన్యు నిర్మాణాన్ని విశ్లేషించి అందించే 'ప్రెసిషన్ ఆంకాలజీ' వైపు వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు.
ఈ క్రమంలో యశోద హాస్పిటల్స్ సొంతంగా (ఇన్-హౌస్) ఎన్జీఎస్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం క్యాన్సర్ రోగులకు ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. ఇన్-హౌస్ ఎన్జీఎస్ ప్రధాన ప్రయోజనాలివే.. వేగవంతమైన నివేదికలు: ఆసుపత్రి ప్రాంగణంలోనే పరీక్షలు జరగడం వల్ల రోగి యొక్క జన్యుపరమైన మార్పులను అత్యంత వేగంగా, ఖచ్చితంగా గుర్తించవచ్చు. వ్యక్తిగతీకరించిన చికిత్స: పరీక్షా ఫలితాల ఆధారంగా ప్రతి రోగి ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా టార్గెటెడ్ ఓరల్ థెరపీలు, ఇమ్యూన్ చెక్‌పాయింట్ ఇన్హిబిటర్స్ వంటి ఆధునిక చికిత్సలను డిజైన్ చేయడానికి వీలవుతుంది.
ప్రధాన క్యాన్సర్లకు మేలు: ముఖ్యంగా ఊపిరితిత్తుల (రాబఅస్త్ర), రొమ్ము జీర్ణాశయ సంబంధిత క్యాన్సర్లతో పాటు ఇతర కణితుల చికిత్స నిర్ణయాలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.
ఒకే గూటి కింద ప్రపంచ స్థాయి వైద్యం అత్యాధునిక సాంకేతికతను రోగులకు మరింత వేగంగా చేరవ చేయడమే తమ లక్ష్యమని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది.
హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్‌లో ఇప్పటికే అందుబాటులో ఉన్న మల్టీడిసిప్లినరీ క్యాన్సర్ నిపుణుల బృందం, రోబోటిక్ ఆంకోసర్జరీ, అత్యాధునిక రేడియేషన్ థెరపీ వ్యవస్థలతో పాటు ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన ఎన్జీఎస్ సదుపాయంతో క్యాన్సర్ రోగులకు ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సమగ్ర వైద్య సేవలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట్, విజయ్ కుమార్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్లకొండ బైపాస్ రోడ్డు కోరుతున్న పర్వతగిరి మండల ప్రజలు, వాహనదారులు.

-గతంలో కూడా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ దృష్టికి,
-ప్రస్తుత ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్, అధికారుల్ని కోరుతున్నా పర్వతగిరి మండల ప్రజలు.






పర్వతగిరి,జూలై16 ( వుదయం ప్రతినిధి ): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో ప్రస్తుతం బైపాస్ రోడ్డుగా పిలిచే పాత మట్టి రోడ్డును (డాంబరు) తారు రోడ్డు వేయాలని పర్వతగిరి మండల ప్రజలు కోరుతున్నారు. వరంగల్ నుంచి పర్వతగిరికి వచ్చే దారిలో వడ్లకొండ చేరే ముందు, మూల మలుపు, తిమ్మాపూర్ ( నల్లబెల్లి )క్రాస్ రోడ్డు మామిడి తోట వద్ద నుండి వయా వడ్లకొండ మాజీ సర్పంచ్ రాయపురం శ్రీనివాస్ ఇంటి ముందు నుండి వడ్లకొండ చివర మహిళా కమ్యూనిటీ హాలు వరకు దాదాపు 2 కి మీ కలిగిన మట్టి రోడ్డుపై కంకర, తారు రోడ్డు వేయాలని ప్రజలు ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం వడ్లకొండ మధ్య నుండి వెళ్లే రోడ్డు కంటే ముందు ప్రైవేటు బస్సు, ఎడ్ల బండ్లు బైపాస్ నుండి వెళ్లేవని తెలుపుతున్నారు. అత్యవసర పని మీద వెళ్లే వారు వడ్లకొండ ప్రధాన రహదారి నుండి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయంలో గతంలో కూడా వర్ధన్నపేట గత శాసనసభ్యులు ఆరూరి రమేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు, మండల కేంద్రంలోని మాజీ మంత్రి గృహంలో మండల కార్యకర్తల సమావేశంలో వడ్లకొండ బైపాస్ రోడ్డు నిర్మాణం గురించి కూడ గత శాసనసభ్యులు ప్రస్తావించినట్లు తెలిసింది. వడ్లకొండ గ్రామ మధ్య నుండి అర్జంటుగా వెళ్లే వాహనదారులు గాని, అంబులెన్స్ గాని చాలా ఇబ్బంది పడుతున్నారని, అన్నారం షరీఫ్ దేవస్థానానికి వెళ్లే భక్తుల వాహనాలకు ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని,మండల ప్రజల కోరిక మేరకు వడ్లకొండ బైపాస్ మట్టి రోడ్డు పై కంకర వేసి, తారు రోడ్డు నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తోపాటు, జిల్లా కలెక్టర్, సంబదించిన అధికారుల్ని ప్రజలు కోరుతున్నారు.
వల్లందాస్ కుమార్ ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ...వడ్లకొండ గ్రామంలో ( నల్ల మొల్ల మోరి) నుండి ప్రస్తుతం బైపాస్ రోడ్ పాత మట్టి రోడ్డును( డాంబర్) తారు రోడ్డు కోసం గతంలో నిధులు మంజూరైనప్పటికీ ఇంతవరకు బైపాస్ రోడ్డు పనులు ఎందుకు చేయడం లేదో అర్థం కావడం లేదు ఇప్పటికైనా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గారు స్పందించి బైపాస్ రోడ్డు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి వల్లందాస్ కుమార్ ఆర్ఎస్పి
వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ చేసారు.అంతేకాదు ప్రస్తుతం గ్రామములో ఉన్న రోడ్డు నుండి గ్రానైట్ లారీలు వాహనాలు వెళ్లడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు వెంటనే ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి వల్లందాస్ కుమార్ కోరారు.

# రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయే

- రైతుల అభిప్రాయం మేరకు పాకాల సరస్సు నీటిని విడుదల.
- అధికారులతో నాయకులతో రైతులతో సమీక్ష చేస్తున్న ఎమ్మెల్యే దొంతి.
- రామప్ప నుంచి పాకాల సరస్సులో నీరు నిలువ చేసిన తర్వాత నీటి విడుదల.
- బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్న కాంగ్రెస్ పార్టీ.
- నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.



ఖానాపురం, జులై 16 (వుదయం ప్రతినిధి):రైతు శ్రేయస్సు కోరేది రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు మండల ఆయకట్టు రైతులకు ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని ఏఎంసి వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సమావేశంను మండల పార్టీ అధ్యక్షుడు ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ రైతుల పంట పొలాలు ఎండిపోకుండా ఉండేందుకు పాకాల సరసులోకి రామప్ప నుండి లెఫ్ట్ ద్వారా పాకాల సరస్సులోకి పంటలకు సరిపడా గోదావరి జలాలను నింపిన తర్వాత రైతుల అధికారుల అభిప్రాయశీ మేరకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే అధికారులకు పార్టీ నాయకులకు తెలిపినట్లు తెలుపుతూ, గత రెండు రోజుల నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాకాల నీటిని అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇష్టం వచ్చిన విధంగా నియోజకవర్గ ఎమ్మెల్యేపై మాట్లాడంపై మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుపుతూ, ఇకనుంచి అయినా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడడం నేర్చుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు హితువు పలికారు. బుధవారం ఉదయం నుంచి పాకాల సరస్సులలొ రామప్ప నుంచి లిఫ్ట్ ద్వారా నీరు సరస్సులోకి వస్తుందని తెలుపుతూ గురువారం నుండి మరొక మోటార్ ను అధికారులు రన్ చేసినట్లు తెలుపుతూ ప్రస్తుతం పాకాల సరస్సులో 14 అడుగుల నీరు నిలువ ఉందని మరొక పది అడుగుల వరకు నీటిని నిలువ చేసి రైతుల పంట పొలాలకు విడుదల చేస్తే చివరి ఆయకట్టు వరకు నీరు సమృద్ధిగా వెళ్లి రైతుల పంట పొలాలు ఎండిపోకుండా పండుతాయని నియోజకవర్గ ఎమ్మెల్యే అధికారులతో నాయకులతో కలిసి పక్క ప్రణాళిక తయారు చేస్తుంటే ప్రతిపక్ష పార్టీ వారు రాద్ధాంతం చేయడం నియోజకవర్గ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈనెల 19న జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఇరిగేషన్ శాఖ అధికారుల, రైతుల, పార్టీ నాయకులతో సమావేశంను నియోజకవర్గ ఎమ్మెల్యే సమక్షంలో ఏర్పాటు చేసి ప్రస్తుతం సరస్సులో ఉన్న నీరు నిలువ రామప్ప సరస్సు నుంచి వచ్చే నీటి నిలువని అంచనా వేసి ఆయకట్టు రైతుల పంట పొలాలు చివరి ఆయకట్టు వరకు సమృద్ధిగా పారే విధంగా ప్రణాళిక తయారు చేసి లాంఛనంగా నీటిని విడుదల చేస్తారని పాకాల ఆయకట్టు రైతులకు ఏఎంసీ వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డివిజన్ అధ్యక్షుడు యడ్ల బిక్షంరెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జాడి అచ్యుతం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, సోషల్ మీడియా కన్వీనర్ నాంచారి కుమార్, సీనియర్ నాయకులు మండవ ప్రసాదరావు, రెడ్డి నాగార్జున్ రెడ్డి, మూడు పూల్ సింగ్, ఎస్కే లాల్ సాబ్, గుగులోతు రాజునాయక్, ఆంగోత్ వెంకన్న, సొసైటీ పర్సన్స్ దేవినేని వేణుగోపాల్ రావు, బొబ్బా విద్యాసాగర్ రావు, శివరాత్రి వెంకన్న, లింగిడి వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమాలుద్దీన్, కాంగ్రెస్ పార్టీ బాధ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలు కురవాలని గ్రామ బొడ్రాయిలకు ప్రత్యేక పూజలు

కొత్తగూడ, జూలై 16(వుదయం ప్రతినిధి): వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ మండలంలోని దుర్గారం గ్రామపంచాయతీ పరిధిలోని గుండ్రపల్లి (లక్ష్మీపురం) గ్రామంలో గ్రామ బొడ్రాయిలకు గురువారం గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు సంప్రదాయ పద్ధతిలో బొడ్రాయిలను అలంకరించి పూజలు చేశారు. పంటలు ఎండిపోకుండా, చెరువులు, కుంటలు నిండాలని, రైతులకు మంచి దిగుబడులు రావాలని గ్రామ దేవతలను ప్రార్థించారు. గ్రామంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి, సకాలంలో మంచి వర్షాలు కురవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ వ విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం

***2006 ఫోక్సొ యాక్ట్ 2012, మహిళల హక్కులపైఅవగాహన:***



పర్వతగిరి, జులై 16 ( వు దయం ప్రతినిధి ):
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి గ ఐసిడిఎస్ సూపర్వైజర్ కృపారాణి బేటి బచావో బేటి పడావో పై అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఉమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి, మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ఫోక్సొ యాక్ట్ 2012, మహిళలు మరియు విద్యార్థినిల హక్కులు, మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013, సైబర్ క్రైమ్ 1930, నేరాల నివారణ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు లింగ వివక్షతను రూపుమాపి బాలికలకు విద్య మరియు సమాన అవకాశాలు కల్పించడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, ఉపాధ్యాయినులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నీటిని అందించడమే నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి లక్ష్యం

**తుంగబంధం కాలువ పూడికతీత పనులు ప్రారంభం.**
**ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.**



ఖానాపురం, జూలై 16 (వుదయం ప్రతినిధి):
పాకాల సరస్సు ఆయకట్టు కాలువలను శుభ్రం చేసి చివరి ఆయకట్టు పంట పొలాల రైతులకు నీటిని సమృద్ధిగా అందించడమే నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్ష్యం అని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు మండల రైతులకు ప్రజలకు తెలిపారు. సరస్సు ప్రధాన కాలువైన తుంగబంధం కాలువ పూటికతీత పనులను ఏఎంసి వైస్ చైర్మన్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ పాకాల సరస్సు ప్రధాన కాలువలైన తుంగబంధం తోపాటు మరికొన్ని కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారం పూడిక మట్టిని గుర్రపుడెక్క, నాచును తొలగించి కాలువలను శుభ్రం చేసి రైతుల పంట పొలాలకు నీటిని సమృద్ధిగా అందించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి లక్షయమని రైతులకు ప్రజలకు ఏఎంసి వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, సీనియర్ నాయకుడు మండవ ప్రసాదరావు, సోషల్ మీడియా కన్వీనర్ నాంచారి కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్ ఐ ఆర్ డేటా సేకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నమోదు చేయాలి,



ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్

పర్వతగిరి, జులై 16 ( వుదయం ప్రతినిధి ) :పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న సార్ డేటా డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా డేటా సేకరణ వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా పని చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హరిత, జీపిఓ స్నేహలత, బూత్ లెవెల్ ఆఫీసర్ లు మెడిశెట్టి కరుణాకర్, నాదారపు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## పిల్లలకు ఆ వయస్సు నుంచే ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు అయ్యేలా నేర్పించాలి..



బాల్యంలో అలవాటు అయ్యే జీవనశైలి, వ్యక్తి భవిష్యత్ ఆరోగ్యాన్ని ఎంతో ప్రభావితం చేస్తుంది. చిన్నతనంలో నేర్చుకున్న ఆహారపు అలవాట్లు, నిద్ర విధానం, శారీరక చురుకుదనం, రోజువారీ క్రమశిక్షణ వంటి అంశాలు పెద్దయ్యాక కూడా కొనసాగుతాయి. పిల్లలు తల్లిదండ్రులు చెప్పే మాటల కంటే వారు చేసే పనుల నుంచే ఎక్కువగా నేర్చుకుంటారని నిపుణులు చెబుతున్నారు. అందుకే చిన్న వయసులోనే ఆరోగ్యకరమైన అలవాట్లను కుటుంబంలో భాగం చేయడం పిల్లల దీర్ఘకాల ఆరోగ్యానికి పెట్టుబడిగా భావించవచ్చు. పిల్లలకు చిన్న వయసులోనే ఈ–సిగరెట్లు (వేప్స్) వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని నేర్పించడం చాలా అవసరం. ప్రస్తుతం యువతలో వేపింగ్ వినియోగం పెరుగుతున్నప్పటికీ, అవి సురక్షితమైనవి అనే అభిప్రాయం తప్పుదారి పట్టించేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి ఊపిరితిత్తుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు కాస్త ఖాళీగా ఉన్నా వెంటనే మొబైల్, టాబ్లెట్ లేదా ఇతర స్క్రీన్‌లను ఆశ్రయించడం సాధారణమైంది. అయితే అప్పుడప్పుడు బోర్‌గా అనిపించడం కూడా అవసరమేనని నిపుణులు సూచిస్తున్నారు. ప్రశాంతంగా తమ ఆలోచనలతో కొంత సమయం గడపడం వల్ల సృజనాత్మకత పెరుగుతుందని, కొత్త ఆలోచనలు పుట్టుకొస్తాయని చెబుతున్నారు. నిరంతరం స్క్రీన్‌లతో గడపడం వల్ల నిశ్శబ్దాన్ని ఆస్వాదించే సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ఆహారపు అలవాట్లు పిల్లలకు ప్రత్యేకంగా బోధించాల్సిన అవసరం లేకుండానే ఇంట్లో చూసి నేర్చుకునే అంశాల్లో ఒకటి. కుటుంబ సభ్యులు ఏం తింటారు, ఎలా తింటారు, భోజన సమయంలో ఎలా వ్యవహరిస్తారు అనే విషయాలన్నీ పిల్లలపై ప్రభావం చూపుతాయి. అందుకే ఇంట్లోనే సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆహారాన్ని ఆస్వాదిస్తూ తినడం వంటి మంచి అలవాట్లను అందరూ పాటించడం అవసరమని సూచిస్తున్నారు.

**చురుగ్గా ఉండేలా వ్యాయామం లేదా ఆటలు..**

ప్రతి రోజూ శారీరకంగా చురుకుగా ఉండే అలవాటు పిల్లలకు తప్పనిసరిగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. నడక, ఆటలు, క్రీడలు లేదా స్వేచ్ఛగా ఆడుకోవడం వంటి ఏ రూపంలోనైనా ప్రతిరోజూ శరీరాన్ని కదిలించడం ముఖ్యమని పేర్కొంటున్నారు. ఏ వ్యాయామం చేశామన్నది కంటే, ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేయడం వల్లే ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయని వివరిస్తున్నారు. నాణ్యమైన నిద్ర కూడా పిల్లల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తుంది. నిద్ర సమయంలోనే మెదడు నేర్చుకున్న విషయాలను గుర్తుంచుకుంటుంది, భావోద్వేగాలను నియంత్రిస్తుంది, శరీర ఎదుగుదలకు అవసరమైన ప్రక్రియలు జరుగుతాయి. అలాగే జీవక్రియలు సక్రమంగా పనిచేయడానికి కూడా తగిన నిద్ర అవసరం. అందువల్ల చిన్నప్పటి నుంచే సమయానికి నిద్రపోయే అలవాటును పెంపొందించడం పిల్లల దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.


## అమ్మతనంపై పంటిదెబ్బ!

పక్కా ప్రణాళికతో పెళ్లి చేసుకోవడమే కాదు, పిల్లల విషయంలోనూ అంతే ప్రణాళికతో ఉంటున్నారు ఈతరం అమ్మాయిలు. ఒత్తిడి తగ్గించుకోవడం, పోషకాహారం తీసుకోవడం, విటమిన్ల లోపాల్ని భర్తీ చేసుకోవడం... ఇలా చాలానే చేస్తున్నారు. అయితే, చాలామంది తేలిగ్గా తీసుకునే విషయం ఇంకోటి ఉంది. అదే... నోటి ఆరోగ్యం. దానికీ దీనికీ సంబంధం ఏంటి అంటారా? ఉంది... నోటి ఆరోగ్యం స్త్రీల ప్రత్యుత్పత్తి వ్యవస్థ మీద కూడా ప్రభావం చూపుతుందట. ఒకవేళ మనలో చిగుళ్ల సమస్యలు(రక్తం కారడం, వాపు, దుర్వాసన)లాంటివి ఏమైనా ఉంటే అవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌కి దారితీస్తాయట. దాంతో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి, గర్భం దాల్చడం కష్టమవుతుంది. అంతేకాదు, నోటి ఆరోగ్యం సరిగా లేకుంటే... నెలలు నిండక ముందే ప్రసవించడం, బిడ్డ తక్కువ బరువుతో పుట్టడం, జెస్టేషనల్ డయాబీటీస్ .... వంటివి వచ్చే ప్రమాదం ఉందని అలబామా విశ్వవిద్యాలయం చేసిన పరిశోధనలూ చెబుతున్నాయి. అందుకే, గర్భందాల్చక ముందు నుంచీ, గర్భధారణ సమయంలోనూ నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. అందుకోసం రోజుకి ఒకటి, రెండుసార్లు బ్రష్ చేయడమే కాదు, పళ్లలో ఇరుక్కున్న ఆహారం పూర్తిగా బయటకు వెళ్లేందుకు సాయపడే ఫ్లాసింగ్(పుక్కిలింత)నీ చేయమంటున్నారు. దీనివల్ల పళ్లు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అయితే, ఈ ఫ్లాసింగ్ అమ్మాయిలకే కాదు, భాగస్వామికీ అవసరమేనట. పాటిస్తారా మరి!



## చిగుళ్ల సమస్య గుండెదాకా..

మనం కొన్ని సమస్యల్ని చిన్నవే కదా అనుకుంటాం. పెద్దగా పట్టించుకోం కూడా. అయితే చిగుళ్ల సమస్యకు కారణమయ్యే ఒక రకం బ్యాక్టీరియా గుండె కవాటాలను దెబ్బ తీస్తున్నదని ఓ పరిశోధన వెల్లడించింది. ఇటీవల అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ సదస్సులో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. కాల్సిఫిక్ ఆరోటిక్ వాల్వ్ స్టెనోసిస్ అనేది చాలా మందిలో కనిపించే గుండె జబ్బు. శ్వాస సరిగ్గా అందక పోవడం, గుండెల్లో దడ, ఛాతీనొప్పిలాంటి రకరకాల సమస్యలు ఉంటాయిందులో. బృహద్ధమని కవాటంలో క్యాల్షియం పేరుకుపోయి గోడలు మందంగా అయ్యి, దీని ద్వారా శరీరానికి రక్తాన్ని పంపు చేయడం కఠినతరం అవుతుంది. దీనివల్ల కళ్లు తి రిగి పడిపోవడం, కొన్నిసార్లు ప్రాణాలే పోవడం కూడా జరగొచ్చు. వాల్వ్ మార్పిడి ద్వారా సమస్యను తగ్గిస్తారు. అయితే దీర్ఘకాలిక చిగుళ్ల వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా 'పోర్ఫిరోమోనస్ గింగివాలిస్'కీ, ఈ గుండె కవాటాల్లో జరిగే మార్పులకీ సంబంధం ఉన్నదన్నది ఈ పరిశోధన. ఈ సూక్ష్మజీవి తొలుత చిగురు వాపు, కణజాలం క్షీణించడానికి కారణం అవుతుంది. అది మరింత ముదిరితే పీరిడోంటల్ డిసీజ్‌గా పిలుస్తారు. అంటే ఈ చిగురు వ్యాధి ముదిరి ఇన్‌పెక్షన్ అయ్యి దంతాల అడుగు భాగం వరకూ వెళ్లి అక్కడ ఎముకను కూడా దెబ్బ తీస్తుంది. చివరకు పళ్లు కదిలి ఊడిపోయే ప్రమాదం కూడా ఉంది. ఇది రక్తం ద్వారా ప్రవహించి బృహద్ధమనిని ప్రభావితం చేస్తున్నట్టు ఇటీవలిఅధ్యయనం తేట తెల్లం చేస్తున్నది. కాబట్టి చిగుళ్ల వ్యాధిని సాధ్యమైనంత త్వరగా నయం చేసుకోవాలనీ, అసలు బ్యాక్టీ రియా ప్రభావానికి గురికాకుండా ఉండేలా నోటిని శుభ్రంగా ఉంచుకోవాలనీ వైద్యులు సూచిస్తున్నారు. లేకపోతే అది ఏకంగా ప్రాణాలకే ముప్పుగా మారవచ్చనీ హెచ్చరిస్తున్నారు.



## హెచ్‌ఐవీ వైద్య పరీక్షల విషయంలో చాలా మందికి ఉండే అపోహలు ఇవే..

హెచ్‌ఐవీ (హ్యూమన్ ఇమ్యునోడెఫిషియెన్సీ వైరస్) గురించి ఇప్పటికీ సమాజంలో అనేక అపోహలు కొనసాగుతున్నాయి. ఈ అపోహల కారణంగా చాలామంది పరీక్షలు చేయించుకోవడానికి వెనుకాడుతున్నారు. దీంతో వ్యాధిని ఆలస్యంగా గుర్తించి చికిత్స ప్రారంభించే పరిస్థితి ఏర్పడుతోంది.



అయితే ఆధునిక వైద్యంతో హెచ్‌ఐవీని సమర్థంగా నియంత్రించవచ్చని, అందుకు ముందస్తు నిర్ధారణ ఎంతో కీలకమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. హెచ్‌ఐవీ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపే వైరస్. ఇది చికిత్స లేకుండా చాలా కాలం కొనసాగితే ఎయిడ్స్ (AIDS) దశకు చేరే ప్రమాదం ఉంటుంది. ప్రస్తుతం దీనికి పూర్తిస్థాయి నివారణ లేకపోయినా, సరైన మందులతో వైరస్‌ను నియంత్రిస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం సాధ్యమే. అయితే అందుకు ముందుగా పరీక్షలు చేయించుకుని వ్యాధిని నిర్ధారించుకోవడం అవసరం. చాలామంది హెచ్‌ఐవీ పరీక్షలు కేవలం అధిక ప్రమాదంలో ఉన్నవారికే అవసరమని భావిస్తుంటారు. కానీ ఇది వాస్తవం కాదని నిపుణులు చెబుతున్నారు. వయస్సు, లింగం, వివాహ స్థితి, విద్య, వృత్తితో సంబంధం లేకుండా ఎవరికైనా హెచ్‌ఐవీ సోకే అవకాశం ఉంటుంది. వివాహితులు, సంబంధాల్లో ఉన్నవారు లేదా తమకు ఈ ప్రమాదం లేదని భావించే వారు కూడా వైరస్ బారిన పడే అవకాశం ఉన్నందున అవసరమైన సందర్భాల్లో పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ముఖ్యంగా గర్భధారణ సమయంలో, వివాహానికి ముందు ఆరోగ్య పరీక్షల్లో లేదా వైరస్‌కు గురైన అనుమానం ఉన్నప్పుడు పరీక్షలు చేయించుకోవడం బాధ్యతాయుతమైన ఆరోగ్య సంరక్షణలో భాగమని పేర్కొంటున్నారు. హెచ్‌ఐవీ సోకిన వెంటనే లక్షణాలు కనిపిస్తాయని చాలామంది అనుకుంటారు. అయితే వైరస్ శరీరంలో ఉన్నప్పటికీ చాలామంది చాలా సంవత్సరాల పాటు పూర్తిగా ఆరోగ్యంగా కనిపిస్తారు. ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకపోవడం వల్ల చాలామంది పరీక్షలను వాయిదా వేస్తుంటారు. అయితే వ్యాధి పురోగమించిన తర్వాత తరచూ ఇన్‌ఫెక్షన్లు రావడం, అనుకోకుండా బరువు తగ్గడం, ఎక్కువ రోజులు జ్వరం ఉండటం, తీవ్ర అలసట వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంటుంది. అప్పటికే రోగనిరోధక శక్తి బలహీనపడే ప్రమాదం ఉంటుంది. అందుకే లక్షణాల కోసం ఎదురుచూడకుండా అవసరమైతే ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. హెచ్‌ఐవీ పరీక్షలు కచ్చితంగా ఉండవని మరో అపోహ కూడా సమాజంలో ఉంది. అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక పరీక్షా విధానాలు అత్యంత కచ్చితమైన ఫలితాలను అందిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నాలుగో తరం పరీక్షలు వైరస్‌ను ప్రారంభ దశలోనే గుర్తించే సామర్థ్యం కలిగి ఉంటాయి. అవసరమైనప్పుడు నిర్ధారణ కోసం అదనపు పరీక్షలు కూడా నిర్వహిస్తారు. కాబట్టి పరీక్షల కచ్చితత్వంపై అనుమానాలతో వాటిని వాయిదా వేయాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు. హెచ్‌ఐవీ పరీక్ష చేయించుకుంటే సమాజంలో అపోహలు, విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం కూడా చాలామందిని వెనక్కి నెడుతోంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహోద్యోగులు ఎలా స్పందిస్తారో అన్న ఆందోళనతో కొందరు పరీక్షలకు వెళ్లరు. అయితే హెచ్‌ఐవీపరీక్షలలో రోగుల గోప్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారని, వ్యక్తిగత సమాచారాన్ని పూర్తిగా రహస్యంగా ఉంచే విధానాలు అమల్లో ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. సమాజ భయంతో పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల కలిగే నష్టం, పరీక్ష చేయించుకోవడం వల్ల కలిగే అసౌకర్యం కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

## మొక్కల ఆహారంతోనే ఆరోగ్యం!

మొక్కల ఆధారిత ఆహారాలే మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి. పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, చిక్కుళ్లు లాంటివి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా, పిల్లల్లో సాధారణ ఎదుగుదల, అభ్యాసం, మానసిక స్థితి, దీర్ఘకాలిక ఆరోగ్యానికి తోడ్పడతాయి. అందుకు కావాల్సిన పోషకాలన్నీ వీటిలో పుష్కలంగా ఉంటాయి. అయితే, నేటితరం పిల్లలు.. ఈ ఆరోగ్యకరమైన ఆహారానికి దూరం అవుతున్నారని తాజా అధ్యయనం బయటపెట్టింది. అమెరికాలోని టఫట్స్ విశ్వవిద్యాలయం ఈ అధ్యయనం నిర్వహించింది. ఈ సందర్భంగా.. పిల్లల వయసు పెరుగుతున్న కొద్దీ ఆరోగ్యకరమైన మొక్కల ఆధారిత ఆహార వినియోగం తగ్గుతూ వస్తున్నట్లు గుర్తించింది. 'బీఎమ్‌జే గ్లోబల్ హెల్త్' జర్నల్‌లో ఈ అధ్యయనం ప్రచురితమైంది. ఇందులో భాగంగా.. 'గ్లోబల్ డైటరీ డేటాబేస్' నుంచి ఆహార సంబంధిత సమాచారాన్ని పరిశోధకులు విశ్లేషించారు. 185 దేశాల నుంచి 1,200 కంటే ఎక్కువ ఆహార సర్వేల డేటాను ఉపయోగించి రిపోర్టును తయారు చేశారు. 1990 – 2018 మధ్య కాలంలో ఐదు రకాల ఆరోగ్యకరమైన మొక్కల ఆధారిత ఆహారాల వినియోగాలను విశ్లేషించారు. ఆశ్చర్యకరంగా.. పిల్లలు, కౌమారదశలో ఉన్నవారు చాలా తక్కువ మొత్తంలో మొక్కల ఆధారిత ఆహారాన్ని తింటున్నారని పరిశోధకులు కనుగొన్నారు. ఇందుకు కారణాలను వివరిస్తూ.. పిల్లల్లో ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ సంస్కృతి పెరిగింది. చిప్స్, బర్గర్లు, పిజ్జాలతోపాటు ఇన్‌స్టంట్‌గా దొరికే జంక్ ఫుడ్‌కే పిల్లలు, యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. ఆధునిక జీవనశైలి, సమయాభావం వల్ల కూడా చాలామంది ఆకుకూరలు, కూరగాయలను తాజాగా వండుకుని తినలేక పోతున్నారు. అంతేకాకుండా.. టీవీలు, సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయమైన ప్యాక్డ్ ఫుడ్స్ ప్రకటనలకు పిల్లలు తీవ్రంగా ప్రభావితం అవుతున్నారు. ఫలితంగా.. లేనిపోని అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు.



## జిడ్డు చర్మం.. జాగ్రత్తలివిగో!

జిడ్డు చర్మతత్వం ఉన్నవారు తమ చర్మాన్ని పొడిగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలోనే జిడ్డును తగ్గించే క్రీములు వాడడం, పౌడర్ రాసుకోవడం.. వంటివి చేస్తుంటారు. కానీ, దీనివల్ల తమ సమస్యను వారు మరింత పెంచుకుంటున్నట్లే అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో జిడ్డు చర్మతత్వం కలిగిన వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. 'అసలే చర్మం జిడ్డుగా ఉంది... దీనికి తోడు సన్‌స్క్రీన్ రాసుకుంటే ఇంకా జిడ్డుగా తయారవుతుంద'ని కొంతమంది సన్‌స్క్రీన్ రాసుకోవడం మానేస్తారు. కానీ ఇది సరికాదు. సన్‌స్క్రీన్ వాడకపోతే సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాల ప్రభావం నేరుగా చర్మంపై పడుతుంది. తద్వారా చర్మం నల్లబడడం, ముడతలు పడడం వంటి సమస్యలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే సన్‌స్క్రీన్ తప్పనిసరిగా రాసుకోవాలి. ఇది అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా అడ్డుగోడగా నిలుస్తుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మం ఉన్న వారిలో చాలామంది అసలే చర్మం జిడ్డుగా ఉంటే బయటి నుంచి మాయిశ్చరైజర్ అందించాల్సిన అవసరమేముంది అనుకుంటారు. కానీ ఎలాంటి చర్మానికైనా మాయిశ్చరైజర్ రాయడం తప్పనిసరి. అయితే ఆయిలీ స్కిన్ ఉన్నవారు మాత్రం ఆయిల్ బేస్డ్ కాకుండా నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ని ఎంచుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు.. ఇది అప్లై చేయడానికి ముందుగా టోనర్‌తో చర్మాన్ని శుభ్రపర్చుకుని ఆ తర్వాత మాయిశ్చరైజర్‌ని రాసుకోవాలి. దీనివల్ల చర్మానికి తగిన పోషణ అందడమే కాదు.. జిడ్డుగా కనిపించకుండానూ ఉంటుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మతత్వం ఉన్న వారు పౌడర్ వాడినపుడు అది చర్మ రంధ్రాలను మూసేయడం వల్ల మొటిమల సమస్య వచ్చే అవకాశం ఉంటుందట. ఫలితంగా చర్మం మరింత జిడ్డుగా మారు తుందట. అందుకే పౌడర్‌ని ఉపయోగించడం కంటే సహజమైన ఉత్పత్తులను ఉపయోగించి జిడ్డుదనాన్ని కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.




## ఆషాఢం మాసంలో గోరింటాకు..

వేసవి తాపంతో అలసిపోయిన నేలమ్మ, తొలి వాన చినుకుల్ని ఆస్వాదిస్తూ పులకించిపోయే కాలం ఆషాఢం. ఈ మాసంలో కేవలం వాతావరణంలోనే కాదు, మన శరీరంలో కూడా ప్రకృతికి అనుగుణంగా ఎన్నో మార్పులు సంభవిస్తాయి. పెద్దలు ఆషాఢ మాసంలో కొన్ని ఆచారాలను తప్పనిసరిగా పాటించాలని చెప్పడం వెనక మతపరమైన కారణాల కంటే, ఆరోగ్యకరమైన జీవనశైలికి సంబంధించిన శాస్త్రీయ ఆషాఢం. ఈ మాసంలో దృక్పథమే ఎక్కువగా కనిపిస్తుంది. వాటిల్లో గోరింటాకు పెట్టుకోవడం ఒకటి. అందుకే, ఆషాఢం రాగానే ఆడవాళ్ల చేతులన్నీ ఎర్రటి రంగుతో కళకళలాడుతూ ఉంటాయి. వానలు మొదలవ్వడంతో వాతావరణంలో తేమ శాతం పెరుగుతుంది. దీనివల్ల శరీరంలో వాత దోషం ప్రకోపించి, కీళ్ల నొప్పులు రావడం, స్కిన్ ఇన్ఫెక్షన్లు, గోళ్లలో ఫంగల్ సమస్యలు ఉత్పన్నం కావడం సాధారణం. ఈ సమయంలో చేతులకూ, పాదాలకూ గోరింటాకు పెట్టుకోవడం వల్ల అవన్నీ అదుపులో ఉంటాయి. ముఖ్యంగా శరీరంలోని వేడి తగ్గుతుంది. వర్షాకాలంలో మనసు కూడా కాస్త స్తబ్ధంగా మారుతుంది. అలా అనిపించినపుడు చేతికి గోరింటాకు పెట్టుకుని చూడండి. గోరింటాకు వాతాన్ని తగ్గిస్తుంది. చేతులు, కాళ్లల్లో నరాల చివర్లు ఉంటాయి. మెహందీ ఆకుల్ని నూరుకుని పెట్టుకోవడం వల్ల నరాలకు సాంత్వన చేకూరుతుంది. మనసుకీ ఉల్లాసంగా ఉంటుంది. గోళ్లకు వచ్చే ఫంగల్ ఇన్ఫెక్షన్లను అడ్డుకుంటుంది. అలాగని నేడు మార్కెట్లో విరివిగా దొరుకుతున్న రసాయనాల కోన్‌లు పెట్టుకునేరు. ఇవి రంగుని మాత్రమే ఇస్తాయి తప్ప ఆయుర్వేద ప్రయోజనాలను అందించలేవు. ఇంట్లో రుబ్బిన తాజా గోరింటాకులోని 'లాసోన్' అనే రసాయన సమ్మేళనం చక్కటి ఔషధంగా పనిచేస్తుంది.



## స్విగ్గీలో వంటగ్యాస్ సిలిండర్ల సరఫరా సేవలు




వంటగ్యాస్ సిలిండర్ల సరఫరాకు హెచ్‌పీసీఎల్ తో ఒప్పందం చేసుకున్నట్లు స్విగ్గీకి చెందిన క్విక్‌కామర్స్ విభాగమైన ఇన్‌స్టామార్ట్ ప్రకటించింది. హెచ్‌పీసీఎల్ కొత్తగా విడుదల చేసిన 10 కిలోగ్రాముల ఎల్‌పీజీ సిలిండర్ల (హెచ్‌పీ నవ్య)తో ఈ సేవకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపింది. తొలుత బెంగళూరులోని వినియోగదారులు హెచ్‌పీ నవ్య సిలిండర్ల కోసం ఇన్‌స్టామార్ట్‌లో ఆర్డరు చేసుకోవ్చని, 5 కిలోగ్రాముల సిలిండర్లు కూడా అందిస్తామని ఇన్‌స్టామార్ట్ వెల్లడించింది. గృహ వినియోగ వంటగ్యాస్ కనెక్షన్ లేని వారు కూడా వీటికి ఆర్డరు చేయొచ్చని.. గదుల్లో అద్దెకు ఉండే విద్యార్థులు, ఉద్యోగులకు ఇవి ఉపకరిస్తాయని పేర్కొంది.




# కార్ల సరఫరాల్లో 26% వృద్ధి

కంపెనీల నుంచి డీలర్లకు ప్రయాణికుల వాహన (పీవీ - కార్లు, ఎస్‌యూవీలు, వ్యాన్ల) సరఫరాలు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో రికార్డు స్థాయిలో 12,73,811కు చేరాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో సరఫరా అయిన 10,11,884 వాహనాలతో పోలిస్తే ఇవి 25.9% అధికమని వాహన తయారీదార్ల సమాఖ్య సియామ్ వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సరఫరా అయిన 10.3 లక్షల పీవీలే ఇప్పటి వరకు అత్యధికం కాగా.. ఇప్పుడు అంతకు మించాయి. 'పశ్చిమాసియా ఉద్రిక్తతలతో అవాంతరాలు పెరిగినా, దేశీయంగా కార్లకు గిరాకీ బాగుంది. జీఎస్‌టీ రేట్లు తగ్గడం, రుణ వడ్డీరేట్లు అందుబాటులో ఉండటం, కొత్త మోడళ్ల పరిచయం వంటి కారణాలతో 2026-27 తొలి త్రైమాసికంలో బలమైన పని తీరు నమోదు చేసినట్లు' సియామ్ అధ్యక్షుడు శైలేష్ చంద్ర వెల్లడించారు. వర్షపాతం తక్కువగా నమోదు కావడం, ద్రవ్యోల్బణం పెరుగుతుండటం వంటి ప్రతికూల అంశాలు వాహన గిరాకీపై ప్రభావం చూపలేదని పేర్కొన్నారు. జులై-సెప్టెంబరులో పండగల సీజన్ మొదలు కానుండటంతో గిరాకీ స్థిరంగా ఉండొచ్చని అంచనా వేశారు.



# డీజిల్ ఎగుమతులపై విండ్‌ఫాల్ గెయిన్స్ ట్యాక్స్ పెంపు..



పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ.. కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతులపై విండ్‌ఫాల్ గెయిన్స్ ట్యాక్స్ ను పెంచింది. అయితే, పెట్రోల్‌పై సుంకాన్ని మాత్రం తగ్గించింది. జులై 16 నుంచి రెండు వారాల పాటు ఈ నిర్ణయాలు అమల్లో ఉంటాయని తెలిపింది. తాజా నిర్ణయంతో లీటర్ డీజిల్‌పై విండ్ ఫాల్ ట్యాక్స్ రూ.8.5 నుంచి రూ.15.5కు పెరిగింది. విమాన ఇంధనం లీటర్‌పై ఈ పన్నును రూ.7.5 నుంచి రూ.14.5కు పెంచింది. ఇక, లీటర్ పెట్రోల్‌పై ఎగుమతి సుంకాన్ని రూ.4 నుంచి రూ.2.5కి తగ్గించింది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు అకస్మాత్తుగా పెరిగినప్పుడు, చమురు కంపెనీలకు భారీ లాభాలు వస్తాయి. ఇలాంటి అదనపు లాభాలపై ప్రభుత్వం పన్ను రూపంలో కొంత మొత్తాన్ని వసూలు చేస్తోంది. ఈ నిధులను దేశీయ అవసరాలకు, సంక్షేమ పథకాలకు ఉపయోగిస్తోంది. ఇదిలా ఉండగా.. హర్మూజ్ అంతరాయాల నేపథ్యంలో వరుసగా నాలుగోరోజు ముడిచమురు ధరలు పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్ ధర 85డాలర్లు దాటగా.. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియెట్ క్రూడ్ ధర 80 డాలర్లు దాటింది.

# యూఎస్ ఫెడ్‌లో రఘురామ్ రాజన్‌కు కీలక బాధ్యతలు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌ను కీలక పదవి వరించింది. అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడరల్ రిజర్వ్‌లో మానిటరీ పాలసీలను సమీక్షించే బాధ్యతలను ఆయనకు అప్పగించారు. ఇందుకోసం ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్‌లో రఘురామ్ రాజన్‌తో పాటు భారత సంతతికి చెందిన ఆర్థిక వేత్త రాజ్ చెట్టి, మైక్రోసాఫ్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆశా శర్మ కూడా ఉన్నారు. ఫెడ్ కొత్త ఛైర్మన్ కెవిన్ వార్ష్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఫెడరల్ రిజర్వ్ బ్యాలెన్స్ షీట్ సమీక్ష బాధ్యతలను ఈ టాస్క్‌ఫోర్స్ నిర్వర్తించనుంది. విధాన రూపకల్పనల్లో ఎకనమిక్ డేటాను వినియోగించే అవకాశాలను ఈ బృందం పరిశీలిస్తుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అభివృద్ధి చెందుతున్న సాంకే




తికతలు.. ఉత్పాదకత, ఉపాధి కల్పనను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలనూ సమీక్షిస్తుంది. అమెరికాలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంతో పాటు, ఫెడ్ మానిటరీ పాలసీ కమిటీ విధానాలను ఆధునికీకరించే ఉద్దేశంతో ఈ టాస్క్‌ఫోర్స్ నియామకం చేపట్టారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ స్థానంలో కొత్తగా నియమితులైన కెవిన్ వార్ష్.. మొత్తం ఐదు టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో ఒక దానికి రఘురామ్ రాజన్ నేతృత్వం వహిస్తుండగా.. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ మాజీ గవర్నర్ మెర్విన్ కింగ్, వాల్‌మార్ట్ మాజీ సీఈవో డగ్ మెక్‌మిలన్, నోబెల్ అవార్డు గ్రహీత థామస్ సర్జెంట్, సిలికాన్ వ్యాలీ వెంచర్ క్యాపిటలిస్ట్ మార్క్ ఆండ్రీసెన్ నేతృత్వంలో మిగతా టాస్క్‌ఫోర్స్‌లు ఏర్పాటయ్యాయి. ఫెడ్ పనితీరును మరింత మెరుగుపరిచే విషయంలో కలిసి పనిచేసేందుకు మేధావులు అంగీకరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు వార్ష్ పేర్కొన్నారు. 2013 నుంచి 2016 వరకు రఘురామ్ రాజన్ ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేశారు. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం, రూపాయి విలువను స్థిరీకరించడం, బ్యాంకింగ్ రంగంలో కీలక సంస్కరణలకు ఆయన తన పదవీకాలంలో శ్రీకారం చుట్టారు. అంతకుముందు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలో ముఖ్య ఆర్థిక వేత్తగా పనిచేశారు. ప్రస్తుతం షికాగో విశ్వవిద్యాలయంలో ఫైనాన్స్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సెషన్‌లో ఊగిసలాడాయి. పశ్చిమాసియా ఉద్రిక్తత పరిస్థితులు, చమురు ధరలు పెరగడం మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికా-ఇరాన్ మధ్య మరోసారి ఘర్షణలు ప్రాంతీయ యుద్ధానికి దారితీయొచ్చనే భయాలు నెలకొన్నాయి. దీంతో ప్రపంచ మార్కెట్లపై ప్రభావం పడింది. ఈ క్రమంలోనే దేశీయ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. చివరికి సెన్సెక్స్ 1.44 పాయింట్ల లాభంతో 77,186.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 5.75 పాయింట్లు నష్టపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్‌టెక్, ఇండిగో, బజాజ్‌ఫైనాన్స్, మారుతీ,మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీసీ కంపెనీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీబ్యాంక్, ఎన్‌టీపీసీ, ట్రెంట్ షేర్లు నష్టాలను చవిచూశాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 96.34 వద్ద ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ చమురు ధర 84.76 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,033 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు ఆసియా మార్కెట్లలో దక్షిణకొరియా కోస్పి, జపాన్ నిక్కీ వంటి మార్కెట్లు కూడా నష్టాలను చవిచూశాయి.

# యూనికార్న్ జాబితాలోకి ఎమర్జెంట్




ఏఐ (కృత్రిమమేధ) సాఫ్ట్‌వేర్ క్రియేషన్ ప్లాట్‌ఫామ్ అయిన ఎమర్జెంట్ 130 మిలియన్ డాలర్ల (సుమారు రూ.1,240 కోట్ల) నిధులను తాజాగా సమీకరించింది. ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ క్రియేగిస్ నేతృత్వంలో జరిగిన తాజా ఫండింగ్ వల్ల.. ఏడాదిలోనే ఈ అంకుర సంస్థ విలువ 1.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.14,250 కోట్ల)కు చేరింది. ఫలితంగా యూనికార్న్ (కనీసం 100 కోట్ల డాలర్లు/రూ.9500 కోట్లు అంతకంటే అధిక విలువ కలిగిన సంస్థ)గా అవతరించింది. ఎమర్జెంట్ ప్రధాన కార్యాలయం శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా 200 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 95% మంది భారత్‌లోనే పని చేస్తున్నారు. తాజా నిధులతో కలిపి ఎమర్జెంట్ సమీకరించిన మొత్తం మూలధనం 230 మి.డాలర్ల (సుమారు రూ.2,200 కోట్ల)కు చేరింది. 'సి' విడతలో ఎంఎన్ఐ వెంచర్స్ -క్లేపాండ్ క్యాపిటల్, సెంటినల్ గ్లోబల్ సంస్థలు సహ ప్రధాన పెట్టుబడిదార్లుగా వ్యవహరించగా, ఖోస్లా వెంచర్స్, సాఫ్ట్‌బ్యాంక్ విజన్ ఫండ్ 2, లైట్‌స్పీడ్, వై కాంబినేటర్ వంటి సంస్థలు కూడా పాల్గొన్నాయి. ఈ నిధుల సేకరణతో కేవలం 4 నెలల్లోనే ఎమర్జెంట్ విలువ 5 రెట్లు పెరిగింది. జనవరిలో జరిగిన సిరీస్ 'బి' రౌండ్ నిధుల సమీకరణకు సంస్థ విలువను 300 మి.డాలర్లు (సుమారు రూ.2850 కోట్లు)గా పరిగణించారు. అప్పుడీ అంకురం 70 మి.డాలర్ల (సుమారు రూ.665 కోట్లు) ను సమీకరించింది.




## ద్విశతకం దిశగా రాయ్‌చందాని



భారత్, శ్రీలంక అండర్-19 జట్ల మధ్య తొలి యూత్ టెస్టు డ్రాగా ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మూడో రోజు ఓపెనర్ రాయ్‌చందాని (196 బ్యాటింగ్; 306 బంతుల్లో 21×4, 3×6) మారథాన్ ఇన్నింగ్స్ ఆడడంతో ఆట ముగిసేసరికి భారత్ 378/3తో నిలిచింది. ప్రత్యర్థి స్కోరుకు ఇండియా ఇంకా 46 పరుగులే వెనుకబడి ఉంది. చందనితో పాటు కుశ్ పటేల్ (3 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. సాగర్ విర్క్ (134; 312 బంతుల్లో 15×4, 1×6)తో తొలి వికెట్‌కు రాయ్‌చందాని 295 పరుగులు జోడించాడు. 186/0తో బుధవారం భారత్ తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించగా.. రాయ్‌చందాని (ఓవర్‌నైట్ స్కోరు 93), సాగర్ (87) నిలకడను కొనసాగిస్తూ శతకాలు అందుకున్నారు. గురువారం ఆఖరి రోజు కావడంతో ఈ యూత్ టెస్టు డ్రాగా ముగియడం లాంఛనమే. తొలి ఇన్నింగ్స్‌ను శ్రీలంక 424/9 వద్ద డిక్లేర్ చేసింది. సెనుజ (233) డబుల్ సెంచరీ చేశాడు.

# పాదరసంగా మారిన మెస్సి.. సెమీస్‌లో ఆల్‌టైమ్ రికార్డ్..!



ఫిఫా ప్రపంచకప్ సెమీస్‌లో ఫుట్‌బాల్ మాంత్రికుడు మెస్సి (Lionel Messi) రికార్డులు సృష్టించాడు. పాదరసాన్ని తలపించిన అతడు ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్‌కు అసిస్ట్ చేసి ఆల్‌టైమ్ గ్రేట్‌గా నిలిచాడు. మెగా టోర్నీల నాకౌట్ మ్యాచ్‌ల్లో మొత్తం 17 గోల్స్‌కు అసిస్ట్ చేశాడు. ఆరు ప్రపంచకప్ ఎడిషన్లలో 16 నాకౌట్ మ్యాచ్‌లను మెస్సి ఆడాడు. వీటిల్లో 7 గోల్స్ స్వయంగా చేయగా.. మరో 10కి అసిస్ట్ చేశాడు. ఈ ఏడాది టోర్నీలో లీగ్ మ్యాచ్‌లు కూడా కలిపి అతడు మొత్తం 8 గోల్స్ చేయగా.. నాలుగింటికి అసిస్ట్ చేశాడు. ఇక మెస్సి తర్వాత స్థానంలో ఫ్రాన్స్ ఆటగాడు ఎంబాపె ఉన్నాడు. అతడు 12 మ్యాచ్‌ల్లో 12 గోల్స్ చేసి.. మరో మూడింటికి అసిస్ట్ చేశాడు. మూడో స్థానంలో ఆల్‌టైమ్ గ్రేట్ పీలే కొనసాగుతున్నారు.

ఫుట్‌బాల్‌లో మెస్సిని మించిన తెలివైన ఆటగాడు ఉండకపోవచ్చు. తాజాగా అట్లాంటా వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలి గోల్ కొట్టి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మరోవైపు ప్రత్యర్థి ఆటగాళ్లు మెస్సిని అడ్డుకోవడంపైనే దృష్టి పెట్టారు. దీంతో మ్యాచ్ ద్వితీయార్ధం నుంచి అతడు తన స్థానాన్ని మైదానం మధ్య కాకుండా కుడివైపునకు మార్చుకొన్నాడు. అప్పుడు కూడా ఇంగ్లాండ్ ఆటగాళ్లు కూడా అతడినే లక్ష్యంగా చేసుకున్నారు. దీంతో తాను గోల్ చేయడం కంటే పాస్ చేయడానికే ప్రాధాన్యం ఇచ్చాడు. ఈ క్రమంలో ఫెర్నాండెజ్‌కు చేసిన పాస్‌తో అర్జెంటీనాకు తొలి గోల్ లభించి స్కోర్ సమమైంది. ఆ తర్వాత మ్యాచ్ అదనపు సమయంలో మరో అద్భుతమైన పాస్‌ను మార్టినెజ్‌కు ఇవ్వడంతో జట్టుకు మరో గోల్ లభించింది. దీంతో ఇంగ్లాండ్‌కు ఓటమి తప్పలేదు.


మ్యాచ్‌లో మెస్సి వయసు ఎక్కడా కనిపించలేదు. అలుపెరుగని యోధుడిలా ప్రత్యర్థి జట్టును ముప్పుతిప్పలు పెట్టాడు. మొత్తం 11 సార్లు ప్రయత్నించి.. బంతిని డ్రిబిల్ చేశాడు. 9 సార్లు ప్రత్యర్థి డిఫెండర్లను తప్పించి బంతిని పాస్ చేయడానికి అవసరమైన మార్గాలను సృష్టించాడు. మ్యాచ్‌లో మొత్తం 94 సార్లు బంతిని మెస్సి తాకాడంటే.. ఇంగ్లాండ్‌ను ఎంతగా నియంత్రించాడో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా గోల్స్ చేయడం కంటే.. తన వారితో గోల్స్ చేయించడంపైనే దృష్టి పెట్టి అర్జెంటీనా జట్టును ఫైనల్స్‌కు నడిపించాడు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్.. టాప్-10లోకి అక్షర్



ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన అక్షర్ పటేల్.. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మెరుగయ్యాడు. వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో 3 స్థానాలు మెరుగుపరుచుకుని 9వ ర్యాంకుకు చేరుకున్నాడు. తొలి వన్డేలో బౌలింగ్‌లో 4 వికెట్లు పడగొట్టిన అతడు.. ఛేదనలో చక్కటి ఇన్నింగ్స్ (52 బంతుల్లో 57)తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అక్షర్ బ్యాటింగ్ (18 స్థానాలు)లో 73వ, బౌలింగ్ (2)లో 42వ ర్యాంకుల్లో ఉన్నాడు. అజేయ అర్ధసెంచరీతో రాణించిన వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్) ఆల్‌రౌండర్ల జాబితాలో 16 స్థానాలు ఎగబాకి 55వ ర్యాంకుకు చేరుకున్నాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన శుభ్‌మన్ గిల్ (80) 12 పాయింట్లు మెరుగయ్యాడు. అతడు ప్రస్తుతం 803 పాయింట్లతో బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. న్యూజిలాండ్ ఆటగాడు డరైల్ మిచెల్ (814) అగ్రస్థానంలో ఉన్నాడు.

# జపాన్ ఓపెన్.. లక్ష్య, ఆయుష్, ఉన్నతి ఔట్



జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో రెండో రోజు భారత్‌కు నిరాశే. స్టార్ షట్లర్లు లక్ష్యసేన్, ఆయుష్ శెట్టి తొలి రౌండ్లోనే టోర్నీ నుంచి నిష్క్రమించారు. బుధవారం పురుషుల సింగిల్స్‌లో ఆయుష్ 19-21, 25-23, 15-21తో రెండో సీడ్ కున్లావత్ వితిద్‌సర్న్ (థాయ్‌లాండ్) చేతిలో పరాజయం పాలయ్యాడు. 82 నిమిషాల పాటు జరిగిన హోరాహోరీ పోరులో ఆయుష్ గట్టిపోటీ ఇచ్చినా.. ఆఖరికి ప్రత్యర్థిదే పైచేయి అయింది. మరో పురుషుల సింగిల్స్‌లో లక్ష్య 16-21, 14-21తో కొకా వతనబె (జపాన్)కు వరుస గేమ్‌ల్లో తలొంచాడు. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి కూడా టోర్నీ తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టింది. ఆమె 21-16, 16-21, 15-21తో హువాంగ్ యు సున్ (చైనీస్ తైపీ) చేతిలో ఓడిపోయింది. దీంతో మహిళల సింగిల్స్‌లో పి.వి.సింధు.. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో మాత్రమే భారత్ నుంచి పోటీలో ఉన్నారు.

# 'బ్యానర్' ఎఫెక్ట్.. అర్జెంటీనా జట్టు మొత్తంపై ఆంక్షల కత్తి..!

ఫిఫా ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనతో వరుసగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లిన అర్జెంటీనా.. మరో వివాదంలో చిక్కుకుంది. సెమీస్‌లో విజయం అనంతరం ఈ జట్టు మైదానంలో రాజకీయ బ్యానర్‌ను ప్రదర్శించడం చర్చనీయాంశమైంది. దీంతో అర్జెంటీనా ఆటగాళ్లపై ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ అసోసియేషన్ బోర్డు (IFAB) ఆంక్షలు విధించే అవకాశాలు కన్పిస్తున్నాయి. సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను 2-1తో ఓడించిన అర్జెంటీనా జట్టు ఫైనల్‌కు చేరింది. దీంతో మైదానంలో సంబరాలు చేసుకున్న ఆటగాళ్లు 'ఫాక్‌లాండ్స్ అర్జెంటీనాదే' అని రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించారు. డిఫెండర్లు మార్టినెజ్, గియోవాని ఈ




బ్యానర్‌ను అటూఇటూ ఊపారు. మిగతా ఆటగాళ్లు కూడా వీరితో చేరారు. అంతేకాదు.. మ్యాచ్ అనంతరం అర్జెంటీనా వైస్ ప్రెసిడెంట్ విక్టోరియా ఎక్స్‌లో చేసిన పోస్ట్ మరింత వివాదాస్పదమైంది. 'ఫాక్‌లాండ్ అర్జెంటీనాదే. ఈ నినాదాన్ని స్టేడియంకు తీసుకురాకుండా వారు నిషేధించగలరేమో..! కానీ అది మా రక్తం, గుండెల్లో నిండిపోయింది'' అని ఆమె రాసుకొచ్చారు. ఈ దీవుల విషయంలో ఈ రెండు దేశాల మధ్య కొన్ని దశాబ్దాలుగా శత్రుత్వం కొనసాగుతోన్న నేపథ్యంలో తాజా ఘటన చర్చనీయాంశమైంది. వాస్తవానికి మ్యాచ్‌ల మధ్యలో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు అంతర్జాతీయ ఫుట్‌బాల్ అసోసియేషన్ బోర్డు కఠినమైన మార్గదర్శకాలు రూపొందించింది. ''మైదానంలో ఉండే పరికరాలపై ఎలాంటి రాజకీయ, మతపరమైన, వ్యక్తిగత చిత్రాలు ఉండకూడదు. రాజకీయ, మతపరమైన సిద్ధాంతాలను వ్యక్తీకరించేలా ఆటగాళ్లు ఎలాంటి ప్రదర్శనలు చేయకూడదు. ఆటగాళ్ల లోదుస్తులపై తయారీ లోగో మినహా ఇతర చిత్రాలేవీ కన్పించకూడదు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన జట్టు/ఆటగాళ్లపై నిర్వాహకులు, జాతీయ ఫుట్‌బాల్ అసోసియేషన్లు, లేదా ఫిఫా ఆంక్షలు విధించే అధికారం ఉంది'' అని IFAB తమ రూల్‌బుక్‌లో స్పష్టం చేసింది.

అర్జెంటీనా తూర్పు తీరానికి 480 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఫాక్‌లాండ్ దీవులు బ్రిటన్ నియంత్రణలో ఉన్నాయి. అయితే.. చరిత్ర, సంప్రదాయాల ప్రకారం ఈ దీవులు తమకే చెందుతాయంటూ అర్జెంటీనా కొన్నేళ్లుగా ఆరోపిస్తోంది. ఈ భూభాగం కోసం 1982లో ఇరు దేశాల మధ్య భీకర యుద్ధం జరిగింది. దాదాపు 74రోజుల పాటు జరిగిన యుద్ధంలో చివరకు బ్రిటీష్‌ది పైచేయి కావడంతో అర్జెంటీనా సంధి కుదుర్చుకుంది. ఈ ఉద్రిక్తతల్లో ఇరు దేశాలకు చెందిన దాదాపు 900 మంది సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

# వుదయం సినిమా

MOVIE TIME!

## యూనివర్సల్ పిక్చర్స్ సమర్పిస్తుంది  ది ఒడిస్సీ

క్రిస్టోఫర్ నోలన్ రూపొందించిన 'ది ఒడిస్సీ' IMAX® ఫిల్మ్ టెక్నాలజీతో విడుదలకాబోతోంది.క్రిస్టోఫర్ నోలన్ యొక్క 'ది ఒడిస్సీ' సరికొత్త IMAX® ఫిల్మ్ టెక్నాలజీని ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా చిత్రీకరించబడిన ఒక పౌరాణిక యాక్షన్ ఇతిహాసం. ఇది హోమర్ యొక్క గ్రీకు ఇతిహాసం, ఒడిస్సీకి అనుసరణ. పూర్తిగా IMAX® ఫిల్మ్ కెమెరాలతో చిత్రీకరించబడిన మొట్టమొదటి ఫీచర్ చిత్రంగా ఇది ప్రపంచవ్యాప్తంగా తెరపైకి వస్తోంది. ఇది నోలన్ యొక్క 13వ ఫీచర్ చిత్రం, ఇది ఒక లీనమయ్యే మరియు విస్తృతమైన సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తుంది! యూనివర్సల్ పిక్చర్స్ ఈ సినిమాను జులై 17, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనుంది.




## 'కొరియన్ కనకరాజు' లో స్పెషల్ సాంగ్ చేసిన హీరోయిన్ దక్షా నాగర్కర్



**వుదయం సినిమా:** మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న హారర్ కామెడీ ఎంటర్టైనర్ 'కొరియన్ కనకరాజు' తో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయు క్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం పోస్ట్-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే భారీ అంచనాలను సృష్టించింది. టైటిల్ గ్లింప్స్ , ఫస్ట్ సింగిల్ 'కంసం నిద', టీజర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.ఇప్పుడు మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. 'రాసగుమ్మడి' ఫుల్ లిరికల్ సాంగ్‌ను జూలై 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. వరుణ్ తేజ్, హీరోయిన్ దక్షా నాగర్కర్ కలర్ ఫుల్ లుక్‌తో విడుదలైన సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్ మాస్-ఫెస్టివ్ సాంగ్ వైబ్ ని క్రియేట్ చేస్తోంది. కొరియన్ కనకరాజు లో దక్షా నాగర్కర్ స్పెషల్ సాంగ్ చేస్తోంది. వరుణ్ తేజ్, దక్షా నాగర్కర్‌పై చిత్రీకరించిన రాసగుమ్మడి సాంగ్ కలర్‌ఫుల్ రాయలసీమ జాతర నేపథ్యంలో తెరకె క్కిన మాస్ డ్యాన్స్ నంబర్‌గా ఉండబో తోంది.పోస్టర్‌లో ఇద్దరి ఎనర్జిటిక్ లుక్స్, ఫెస్టివ్ వైబ్స్ పాటపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. థమన్ సంగీ తం అందించిన ఈ పాట మరో చార్ట్ బస్టర్‌గా కానుంది.ఈ చిత్రంలో రితికా నాయక్ కథానాయిక గా నటిస్తుండగా, కమెడియన్ సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు.ఈ చిత్రంలో అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందించగా, మనోజ్ రెడ్డి కటసాని డీవోపీగా పని చేస్తున్నారు. సరికొత్త కాన్సెప్ట్, ఆకట్టుకునే విజువల్స్, కమర్షియల్ ట్రీట్‌తో ఈ చిత్రం ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్

**వుదయం సినిమా:** రెబెల్ స్టార్ ప్రభాస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ఫౌజీ'తో వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ భారీ పీరియడ్ యాక్షన్ చిత్రం 2026 డిసెంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానుందని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. హను రాఘవపుడి దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో, టి-సిరీస్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, భూషణ్ కుమార్ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే అద్భుతమైన టైటిల్ పోస్టర్‌తో అంచనాలు పెంచింది. రిలీజ్ డేట్ తో పాటు విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పోస్టర్‌లో 'ఫౌజీ' ప్రపంచాన్ని, సినిమా భారీ స్థాయిని అద్భుతంగా ఆవిష్కరించారు. ప్రభాస్ ఇప్పటివరకు ఎప్పుడూ కనిపించని రగ్డ్, ఎమోషనల్ అవతార్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. యుద్ధంలో తీవ్రంగా గాయపడిన ఓ యోధుడిలా, రక్తంతో తడిసిన దుస్తులు, శరీరమంతా గాయాలతో, చుట్టూ నేలకూలిన సైనికుల మధ్య తుపాకీని పట్టుకుని నిశ్శబ్దంగా కూర్చున్న ప్రభాస్ లుక్ అదిరిపోయింది. ఆయన లుక్ ఓ యోధుడి త్యాగం, బాధ, ధైర్యం, పట్టుదలను ప్రజెంట్ చేస్తోంది. పొడవాటి జుట్టు, గడ్డం, యుద్ధం వల్ల అలసిపోయిన శరీరం, రక్తపు మరకలతో ఉన్న తెల్లటి ధోతీలో ప్రభాస్ చేసిన మేకోవర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది.



## 'లెనిన్' బ్లాక్ బస్టర్ సెలెబ్రేషన్స్‌లో అఖిల్ అక్కినేని



**వుదయం సినిమా:**ఇక్కడి నుంచి మన (అభిమానులు) ప్రయాణం ప్రారంభం అవుతుంది. ఇకపై నేను ప్రశాంతంగా మీ కోసం యుద్ధం చేస్తాను – 'లెనిన్' బ్లాక్ బస్టర్ సెలెబ్రేషన్స్‌లో అఖిల్ అక్కినేనిఅఖిల్‌కి మరిన్ని విజయాలు దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను – 'లెనిన్' బ్లాక్ బస్టర్ సెలెబ్రేషన్స్‌లో సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేశ్అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్‌ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగ వంశీ నిర్మించిన చిత్రం 'లెనిన్'. ఈ సినిమాకి మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. ఈ మూవీ జూలై 10న గ్రాండ్‌గా విడుదలై విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ఈ క్రమంలో బుధవారం నాడు గుంటూరులో విజయోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ బ్లాక్ బస్టర్ సెలెబ్రేషన్స్ కి సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేశ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో..అఖిల్ అక్కినేని మాట్లాడుతూ .. "నందు వల్లే 'లెనిన్' ఈ స్థాయికి వచ్చింది. రెండేళ్ల క్రితం నందు నాకు ఈ కథ చెప్పారు. ఆయన నన్ను నమ్మారు కాబట్టే ఈ చిత్రం వచ్చింది. ఒక్క ఫోన్ కాల్‌తోనే మా కోసం వచ్చిన అన్నయ్య ఎన్టీఆర్ గారికి థాంక్స్. మా సినిమాకి వాయిస్ ఇచ్చిన తారక్ అన్నకి థాంక్స్. నా కెరీర్ ప్రారంభం నుంచీ నాని, వంశీ కాక, వీఎంఆర్ నాతోనే ఉన్నారు. అవినాష్‌గారు మాకు అద్భుతమైన సెట్స్ వేశారు. లియోన్ గారి కెమెరా వల్లే నేను అందంగా కనిపించాను. ఎడిటర్ నవీన్ ఎవ్వరి మాట వినడు. ఫైట్ మాస్టర్స్, డ్యాన్స్ మాస్టర్లకు థాంక్స్. మంచి సాహిత్యం ఇచ్చిన లిరిక్ రైటర్లకు థాంక్స్. తమన్ తన బీజీఎంతో సినిమాని నెక్ట్స్ లెవెల్‌కి తీసుకు వెళ్లారు. భారతి పాత్రకు ప్రాణం పోసిన భాగ్యశ్రీకి, అద్భుతంగా నటించిన ప్రమోద్‌కి థాంక్స్.

## యూకే తెలుగు పీజెంట్ ఈవెంట్ లో మెరిసిన "ఎపిక్" జంట



**వుదయం సినిమా:** "బేబి" సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ తో క్రేజీ జంటగా మారారు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య. ప్రస్తుతం వీరు కలిసి "ఎపిక్" అనే మూవీలో నటిస్తున్నారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో తమ సినిమాను లండన్ లో ప్రమోట్ చేసుకుంటున్నారు ఆనంద్, వైష్ణవి. లండన్ లో జరిగిన ప్రతిష్టాత్మక తెలుగు పీజెంట్ లో సెలబ్రిటీ గెస్ట్‌లుగా ఆనంద్, వైష్ణవి పాల్గొన్నారు. ఎపిక్ చిత్రంలోని పాటలకు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు వారితో కలిసి ఆనంద్, వైష్ణవి స్టెప్స్ వేశారు.లండన్ వాసి తెలుగు నటుడు నిర్మాత యష్ రంగినేని, యూకే పార్లమెంట్ లార్డ్ ఉదయ్ నాగరాజు ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరయ్యారు.

## 'అనకాపల్లి' నుంచి 'ఎలగే పిల్ల' రొమాంటిక్ లవ్ సాంగ్ రిలీజ్..

**వుదయం సినిమా:** భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మిస్తున్న రా అండ్ రస్టిక్ చిత్రం 'అనకాపల్లి'. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. కాండ్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ఠ జంటగా నటించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కి ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. ఆగస్ట్ 7న చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్‌ను, పాటల్ని రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు. తాజాగా ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ 'ఎలగే పిల్ల' అనే పాటను రిలీజ్ చేసి, చిత్రయూనిట్‌కు



అభినందనలు తెలియజేశారు. పాట క్యాచీగా ఉందని, లిరికల్ వీడియోలో విజువల్స్, హీరో వేసిన స్టెప్పులు బాగున్నాయని చిత్రయూనిట్‌ను ప్రశంసించారు. ఈ మూవీ మంచి విజయాన్ని సాధించాలని ఆయన కోరుకున్నారు.తాజాగా 'అనకాపల్లి' నుంచి ఓ రొమాంటిక్, ఫీల్ గుడ్ లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. 'ఎలగే పిల్ల' అంటూ సాగే ఈ పాటకు అనంత్ శ్రీరామ్ సాహిత్యాన్ని అందించారు. కపిల్ కపిలాన్, దేవజండ్ గాత్రం ఈ పాటకు స్పెషల్ అట్రాక్షన్ అని చెప్పుకోవచ్చు. కొరియోగ్రాఫీ కూడా చాలా అందంగా ఉంది. సింపుల్ స్టెప్పుల్ని హీరో విక్రమ్ సహిదేవ్ చాలా గ్రేస్‌తో వేసినట్టుగా లిరికల్ వీడియోని చూస్తే అర్థం అవుతోంది. ఇక రీల్స్‌లో ఈ హుక్ స్టెప్పులు ఎక్కువగా వైరల్ అయ్యేలా కనిపిస్తున్నాయి.ఇప్పటికే 'అమ్మోరు దిగినాది', 'లబ్బరు బొమ్మ' పాటలు యూట్యూబ్‌లో ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే. ఇక ఈ లవ్ సాంగ్ కూడా ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్ అయ్యేలా కనిపిస్తోంది. ఈ చిత్రానికి మాయా.వి కెమెరామెన్‌గా, శ్రీకృష్ణ అట్లూరి ఎడిటర్‌గా పని చేశారు. త్రినాథరావు నక్కిన కథ, స్క్రీన్ ప్లే అందించిన ఈ చిత్రానికి ఉదయ్ భాగవతుల డైలాగ్ రైటర్‌గా వర్క్ చేశారు.

## 'ఫీల్ మై లవ్' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

**వుదయం సినిమా:** శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ బ్యానర్ మీద ఏ.ఎన్. బాలాజీ నిర్మిస్తున్న ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎమోషనల్ ఎంటర్టైనర్ చిత్రం 'ఫీల్ మై లవ్' . ఈ సినిమాలో ఆదిత్య భాస్కర్, ఐరా, అమ్ము అభిరామి,మధుసుదన్ రావు, రాజయ్యప్ప, నోబెల్ జేమ్స్, ప్రియాంక ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ మూవీకి హరి ప్రకాష్ ఎం రచన, దర్శకత్వం వహించారు. రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్, యూత్‌కి నచ్చే కంటెంట్‌తో ఈ మూవీ రాబోతోంది. ఇప్పటికే



రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది..ఇక తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి రిలీజ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా విజయ్ సేతుపతి 'ఫీల్ మై లవ్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. అందమైన ప్రేమ కథతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే కథనంతో ఈ చిత్రం రాబోతోంది. చెన్నై, పుదుచ్చేరిలోని అద్భుతమైన లొకేషన్లలో సినిమాని చిత్రీకరించారు. మూనార్, కొడైకెనాల్‌లో 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ప్రస్తుతం చివరి దశ పనులను పూర్తి చేసుకుంటోంది. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో గ్రాండ్ రిలీజ్‌కు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.ఎం.ఎస్. సతీష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. రాజరవివర్మ ఎస్, బాలసుబ్రహ్మణ్యన్ జి ద్వయం ఈ చిత్రానికి సంగీత దర్శకులుగా పని చేస్తున్నారు. అజయ్ మనోజ్ ఈ చిత్రానికి ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రం తమిళ, తెలుగు, కన్నడ, మలయాళం, మరియు హిందీ భాషలలో పాన్ ఇండియా వైడ్‌గా రిలీజ్ కానుంది. త్వరలోనే ఇతర అప్డేట్‌లతో ఆడియెన్స్ ముందుకు రానున్నారు.

## 'మహాకాళి' 125 రోజుల షూటింగ్ పూర్తి

**వుదయం సినిమా:** ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పీవీసీయూ)లో ఎంతో ప్రతిష్టాత్మకం గా రూపొందుతున్న చిత్రం 'మహాకాళి' చివరి దశ చిత్రీకరణలోకి అడుగు పెట్టింది. ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై ఆర్కే దుగ్గల్, రివాజ్ రమేష్ దుగ్గల్ నిర్మిస్తున్న ఈ మైథాలజికల్ ఎపిక్ కు ప్రశాంత్ వర్మ క్రియేటర్‌గా వ్యవహరిస్తుండగా, పూజా కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నా రు. ఇప్పటికే ఈచిత్రం విజయవంతంగా 125 రోజుల షూటింగ్పూర్తి చేసుకుంది. భారీస్థాయి లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఐమ్యాక్స్ ఫార్మాట్‌ను దృష్టిలో పెట్టుకుని చిత్రీకరిస్తున్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ అనుభూతిని అందించడమే లక్ష్యంగా మేకర్స్ ఈ సినిమా ను రూపొందిస్తున్నారు.ఇక షూటింగ్‌లో మరో కీలక మైలురాయిని కూడా ఈచిత్రం చేరుకుం ది. ఇందులో ముఖ్య పాత్ర పోషిస్తున్న రోహిత్ సరాఫ్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్ ను పూర్తి చేశారు. అలాగే శుక్రాచార్య పాత్రలో నటిస్తున్న అక్షయ్ ఖన్నా ఇప్పటికే తన భాగం చిత్రీకరణను పూర్తి చేశారు.ఈ చిత్రంలో మహాకాళి పాత్రలో భూమి శెట్టి నటిస్తున్నారు. ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మహాకాళి రూపంలో కనిపించిన తీరు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే శుక్రాచార్యగా అక్షయ్ ఖన్నా ఫస్ట్ లుక్ కూడా భారీ స్థాయిలో స్పందన తెచ్చు కుని సినిమాపై అంచనాలను మరింత పెంచింది.పలు సినీ పరిశ్రమలకు చెందిన ప్రముఖ నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు



పోషిస్తున్నారు. ఆధ్యాత్మిక వైభవాన్ని అత్యాధునిక సినీ సాంకేతికతతో భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన మైథాలజికల్ చిత్రాల్లో ఒకటిగా 'మహాకాళి' రూపుదిద్దుకుంటోంది.ఈ చిత్రానికి స్మరణ్ సాయి సంగీతం అందిస్తుండగా, సురేష్ రగుతు సినిమాటోగ్రఫీ, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్.

## జూలై 24న ప్రపంచవ్యాప్తంగా 'అమెన్' విడుదల

**వుదయం సినిమా:** తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్రతో ముందుకు సాగుతున్న దర్శకుడు, నిర్మాత ఎస్కే బషీద్ నుండి మరో విభిన్నమైన చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎస్‌బీకే ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై, రేగుల నీరజరాణి సమర్పణలో, ఆర్‌ఎన్‌ఆర్ డిస్ట్రిబ్యూషన్ అండ్ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో





రూపొందిన అత్యంత ప్రతిష్టాత్మక హారర్ సస్పెన్స్ థ్రిల్లర్ 'అమెన్' (AMEN) జూలై 24న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.అభిరుచిగల దర్శకుడు, నిర్మాతగా పేరు తెచ్చుకున్న ఎస్కే బషీద్ పలు భాషల్లో విజయవంతమైన చిత్రాలను అందించి తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. అంచనాలకు అందని అనూహ్యమైన సబ్జెక్టులతో ప్రయోగాలు చేసే బషీద్.. ఇప్పుడు 'అమెన్' మూవీతో మరోసారి ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారారు."గుండె జబ్బులు ఉన్నవాళ్లు రావద్దు!" – బషీద్ వార్నింగ్ఈ సినిమా గురించి ఎస్కే బషీద్ మాట్లాడుతూ, "ఇప్పటివరకు వచ్చిన హారర్ సినిమాల ట్రెండ్‌ను పూర్తిగా మార్చేలా 'అమెన్' రూపొందించాం. సరికొత్త సస్పెన్స్, భయానక ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేయబోతున్నాం. కొత్త నటీనటులతో టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో సినిమా తెరకెక్కింది. ఈ సినిమా ఎంత భయపెడుతుందో చెప్పలేం... గుండె జబ్బులు ఉన్నవాళ్లు థియేటర్‌కు రావద్దు. ఒంటరిగా కూర్చుని చూసే ధైర్యం ఎవరికీ ఉండదు. ఇది కుటుంబ సమేతంగా థియేటర్లలో ఆస్వాదించాల్సిన ఒక భయానక అనుభవం ఔట్‌పుట్‌పై మాకు పూర్తి నమ్మకం ఉంది.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.